
సహజీవన భావనల పావురాయి

# గీటురాయి

వారపత్రిక 8-12-2023 15/-




## కనిపించని కట్టుతాడు నేటి సాంకేతిక పరిజ్ఞానం

## నైతిక పరివర్తన ద్వారానే మానవ హక్కుల పరిరక్షణ



## నమాజ్ ఔన్నత్యం ఔచిత్యం



గీటురాయి
సహజీవన భావాల పొత్తురాయి
వారపత్రిక

**GEETURAI WEEKLY**

Sandesha Bhavanam, Lakkadkot,
Chatta Bazar, Hyderabad-500 002.
Ph: 040-24564583; 24576237
Email : geeturaiweekly@gmail.com
Website: www.tiptrust.in; geeturai.in

సంపుటి 45 సంచిక: 49 హైదరాబాద్
శుక్రవారం 8 డిసెంబర్ 2023 రూ.15-00
23 జమాదిఉల్ ఊలా 1445 హిజ్రీ

**తొలిగీటు**

కోపం షైతాన్ ప్రభావం వల్ల వస్తుంది. షైతాన్ అగ్ని నుంచి సృజించబడ్డాడు. నిప్పు నీటితోనే చల్లారుతుంది. అందుచేత మీరు కోపం వచ్చినప్పుడు వెంటనే వుజూ చేయాలి.

– మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)

**సంపాదకులు**
**ఎస్.ఎమ్. మలిక్**

**అసోసియేట్ ఎడిటర్**
**అబ్దుల్ వాహెద్**


**ఎడిటోరియల్ ఇన్‌ఛార్జి**
**ముహమ్మద్ ముజాహిద్**

**సబ్ ఎడిటర్**
**యాఖూబ్ షర్ఫీ**

**గ్రాఫిక్స్**
**ఎల్. లక్ష్మీనారాయణ**
**ముహమ్మద్ రఫీఖ్**

**సర్క్యులేషన్ మేనేజర్**
**అబ్దుల్ జలీల్, 9704317015**

Edited, Printed & Published by S.M. Mallick on behalf of Telugu Islamic Publications, Typeset at "Geeturai Graphics", Printed at Cosmic Printers, Lakkadkot, Hyderabad-2, RNI R.No.37796/81, Postal Regn. No.HSE/422/2023-2025 Phone: 24564583. e-mail: geeturaiweekly@gmail.com



## ఒక విశ్వాసి ప్రాముఖ్యతలు

28

## లోపల...

చునావీ జుమ్లా ...... 04
కనిపించని కట్టుతాడు నేటి సాంకేతిక పరిజ్ఞానం ...... 05
నైతిక పరివర్తన ద్వారానే మానవ హక్కుల పరిరక్షణ ...... 09
నిర్ధారణాగ్రేసరుడు మహనీయ అబూ బక్ర్ (రజి)-8 ...... 12
ఆత్మశుద్ధి ...... 14
మనిషి శరీరం ఒక సజీవ యంత్రం ...... 16
వెలుగుబాట (తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్ అనువాదం) ...... 18
అడుగుజాడలు ...... 19
మదీనా వీధుల్లో మద్యం ఏరులై పారిన వేళ.... ...... 20
చరితార్థులు-2 : జనాబ్ సయ్యద్ గాలిబ్ అలీ తాతారి ...... 23
నమాజ్ ఔన్నత్యం-ఔచిత్యం ...... 24
మంచి పనిని చేసేవారే సాఫల్యం పొందుతారు ...... 27
పర్యావరణ ప్రేమికుడు ...... 30

### హక్కులు




దశాబ్దాలు గడిచినా
హక్కులకై పోరాటం
స్వాతంత్రం మేడి పండు
తప్పదోయి ఆరాటం!
ఎట్లున్నదో చూసినరా
ప్రజాస్వామ్య వ్యవస్థ
మార్పు వచ్చే వరకు
తప్పదోయి అవస్థ!!

– యం.డి. ఉస్మాన్ ఖాన్

# ఆలోచన

# చునావీ జుమ్లా

**హోంమంత్రి అమిత్ షా** గతంలో ఒక సభలో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లో ఇప్పుడు మహిళలు సురక్షితంగా ఉన్నారని, అర్థరాత్రయినా స్కూటరుపై, నగలు ధరించి కూడా క్షేమంగా ప్రయాణించే పరిస్థితులున్నాయని చెప్పారు. ఇంత గొప్ప పరిపాలన అందిస్తున్న బీజేపీ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్‌ను తప్పక ప్రశంసించాల్సిందే. కాని విచిత్రంగా ఒకవైపు దేశ హోం మంత్రి ఈ మాటలు చెబితే, మరోవైపు ఇప్పుడు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నవంబర్ 22వ తేదీన ఒక ఉత్తర్వు జారీ చేస్తూ, ఉత్తరప్రదేశ్‌లో ప్రయివేటు కోచింగ్ సంస్థలు రాత్రి పూట క్లాసులు నడపరాదని, అమ్మాయిలు ఇంటికి సురక్షితంగా చేరుకునే బాధ్యత కోచింగ్ సంస్థలే తీసుకోవాలని చెప్పింది. ఇప్పుడు ఎవరి మాటలు నమ్మాలి.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అమ్మాయిలు రాత్రిపూట కోచింగ్ క్లాసులకు హాజరు కావడం కుదరదు. ఎందుకంటే వారి భద్రత సమస్య ఉంది. ఇలాంటి భద్రత సమస్య ఉన్నప్పుడు మరోవైపు అమిత్ షా ఎందుకు ఉత్తరప్రదేశ్‌లో అమ్మాయిలు మహిళలు ఎంత రాత్రయినా సురక్షితంగా తిరగ్గలరని చెప్పినట్లు? జాతీయ నేరగణాంకాల సంస్థ ప్రకారం గత సంవత్సరం ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 49,385 నేరాలు మహిళలపై జరిగాయి.

ఉత్తరప్రదేశ్ ఎన్నికలు జరిగినప్పుడు అమిత్ షా ఆ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కూడా ఉత్తరప్రదేశ్‌లో అమ్మాయి ఒంటరిగా, నగలు ధరించి స్కూటీపై క్షేమంగా అర్థరాత్రి వెళ్ళే సురక్షిత వాతావరణం ఉందని చెప్పారు. ఎన్నికలు ముగిశాయి, ప్రజలు బీజేపీకే జై కొట్టారు. యోగీ ఆదిత్యనాథ్ మళ్ళీ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కాని ఇప్పుడు పరిస్థితి ఏమిటంటే, లేట్ ఈవెనింగ్, అంటే కాస్త పొద్దుగుంకిన తర్వాత కోచింగ్ క్లాసులకు అమ్మాయిలు వెళ్ళరాదని ఉత్తర్వులు జారీ చేసే పరిస్థితి ఉంది.

మహిళల సురక్షకు సంబంధించి కాని, మహిళల మర్యాదకు సంబంధించి కాని బీజేపీ నేతల రికార్డు ఏమంత గొప్పగా లేదు. బ్రిజ్ భూషణ్ ఉదంతం మనందరికీ తెలిసిందే. మొన్నీ మధ్య మధ్యప్రదేశ్ సత్నాలో ఒక బీజేపీ నాయకుడు ఒక కాలేజీ అమ్మాయికి లిఫ్టు ఇస్తానని చెప్పి అసభ్యంగా వ్యవహరించిన కేసులో అరెస్టయ్యాడు. బ్రిజ్ భూషణ్ సింగ్ బీజేపీ ప్రముఖ నాయకుడు. ఇతనిపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసింది ఎవరో కాలేజీ అమ్మాయిలు కాదు. దేశానికి మెడల్స్ సాధించిన క్రీడాకారిణులు ఈ ఆరోపణలు చేశారు. రోడ్లపైకి వచ్చి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఢిల్లీ పోలీసులు చివరకు కేసు నమోదు చేసి చార్జి షీటు దాఖలు చేయకతప్పలేదు. చార్జిషీటులో సాక్ష్యాలున్నాయి. కాని ఇప్పటి వరకు ఈ బ్రిజ్ భూషణ్‌పై ఎలాంటి చర్యలు ఎవరు తీసుకోలేదు. ప్రధానమంత్రి నోరు విప్పలేదు. పెద్ద పెద్ద నాయకులే ఇలా వ్యవహరిస్తున్నప్పుడు సత్నాలాంటి ప్రాంతంలో చిన్న చితక నాయకుడు కూడా రెచ్చిపోయి ఇలా వ్యవహరించడంలో ఆశ్చర్యమేముంది?

అత్యాచారం కేసు రుజువై నేరానికి శిక్ష అనుభవిస్తున్న రామ్ రహీమ్ బాబాను పెరోల్ పై విడుదల చేశారు. ఈయన శిక్షాకాలంలో అనేక సార్లు పెరోల్‌పై వస్తూ పోతున్నాడు. ఇప్పు డెందుకు విడుదల చేశారంటే రాజస్థాన్ లోని గంగానగర్ లో పోలింగ్ జరుగుతుంది కదా. రామ్ రహీమ్ ఈ గంగానగర్ కు చెందినవాడే. ఈయన వల్ల ఓట్లు పడవచ్చు. చాలా మందికి ఇప్పుడు గుర్తుందో లేదో, కాని జమ్ములోని కథువాలో ఏడేళ్ళ పసిబాలికపై అత్యంత అమానుషంగా జరిగిన హత్యాచారం కేసులో నిందితుల పక్షాన ర్యాలీ తీసింది కూడా బీజేపీ నేతలే. ఈ ర్యాలీలో చిన్నా చితక బీజేపీ నేతలు కాదు, ఇద్దరు మంత్రులు కూడా అప్పుడు పాల్గొన్నారు.

వాస్తవాలు ఇలా ఉంటే బీజేపీ పరిపాలనలో అమ్మాయిలు నగలు ధరించి కూడా అర్థరాత్రి స్కూటీపై సురక్షితంగా తిరగ్గలరని హోం మంత్రి చెప్పిన మాటలు వింటే ఏమనిపిస్తుంది. ఇప్పుడు అదే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అమ్మాయిలు పొద్దుపోయిన తర్వాత కోచింగ్ క్లాసులకు వెళ్ళరాదని ఉత్తర్వులు జారీ చేయడం చూస్తే ఏమనిపిస్తుంది? ఇదేదో ఉత్తరప్రదేశ్‌లోని మారుమూల గ్రామంలో కాదు, నోయిడాలో అంటే ఢిల్లీకి దగ్గరగా, ఐటి హబ్‌గా పేరుపొందిన ప్రదేశంలో ఈ ఉత్తర్వులు జారీ చేసే పరిస్థితి. ఈ పరిస్థితి చూస్తే ఏమనిపిస్తోంది. మహిళల భద్రత గురించి బీజేపీ నేతలు చెప్పే మాటలు కూడా చునావీ జుమ్లా అనిపించడం లేదా?

అబ్దుల్ వాహెద్




# కనిపించని కట్టుతాడు నేటి సాంకేతిక పరిజ్ఞానం

**గూగుల్ ఇటీవల ఒక నిర్ణయం తీసుకుంది.** పాస్ వర్డు స్థానంలో పాస్ కీ ఉపయోగించాలని చెబుతోంది. ఈ నిర్ణయానికి కారణ మేమిటంటే, పాస్ వర్డు చాలా మంది మరిచిపోతుంటారు, చాలా మంది పాస్ వర్డు పోగొట్టుకుంటారు, ఎక్కడ రాసిపెట్టింది గుర్తుండదు, అందువల్ల పాస్ కీ తీసుకొచ్చామంటున్నారు. నిజానికి ఈ టెక్ కంపెనీలు పాస్‌వర్డు పెట్టడానికి అనేక ఆంక్షలు పెడుతుంటాయి. ఎనిమిది, పదక్షరాలుండాలి, నెంబర్లుండాలి, పాత పాస్ వర్డు వాడరాదు, సింబల్స్ ఉండాలి ఇలా అనేక ఆంక్షలతో పాస్‌వర్డు తయారు చేసుకోవడమే కష్టం. తర్వాత దాన్ని గుర్తుంచుకోవడం ఇంకా కష్టం. ఒక్క గూగుల్ మాత్రమే కాదు, అనేక పాస్‌వర్డులు, ఫేస్‌బుక్ పాస్‌వర్డు, ఆన్ లైన్ బ్యాంకింగ్ పాస్‌వర్డు, ట్విటరు పాస్‌వర్డు, మనిషి జీవితం పాస్‌వర్డులను నిర్వహించుకోవడమెలా అన్నది తేల్చుకోలేని పరిస్థితికి వచ్చింది. ఇప్పుడు పాస్‌వర్డు సమస్య మీకెందుకు, మీరు పాస్ కీ తీసుకోండి అంటున్నాయి. పాస్ కీ అంటే మీ బయోమెట్రిక్ గుర్తింపు. మీ వేలిముద్రలు, మీ కనుపాపల ఇమేజ్ వగైరా. ఇప్పుడు పాస్ వర్డు బదులు ఫింగర్ ప్రింటుతో లాగిన్ కావచ్చు. మన మొబైల్ కూడా ఇప్పుడు ఫింగర్ ప్రింటుతో ఓపెన్ అవుతుంది కదా. పాస్‌వర్డు కాలం పోయింది. ఇప్పుడు లాగిన్ అవ్వడానికి పాస్‌వర్డు అక్కర్లేదు. కేవలం ఫేసియల్ రికగ్నిషన్ లేదా ఫింగర్ ప్రింటుతో లాగిన్ అయిపోవచ్చు. పాస్‌వర్డులు గుర్తుంచుకునే సమస్యే లేదు. లైఫ్ ఈజ్ ఈజీ అయిపోయిందా?

పాస్ కీ వద్దు పాస్‌వర్డు బాగానే ఉందనుకుంటే పాస్ వర్డుతోనే పని చేసుకోండి. కాని కంపెనీలు తమ విధానాలను మార్చు కుంటూనే ఉంటాయి. పాస్‌వర్డు ప్రతి మూడు నెలలకు ఒకసారి మార్చాలంటాయి, కొత్త పాస్‌వర్డు తయారు చేయడం ఒక ప్రహసనం. నెంబర్లు, కేపిటల్ లెటర్స్, సింబల్స్ ఎనిమిదక్షరాలు, పాత పాస్‌వర్డు పని చేయదు వగైరా ఆంక్షలతో ప్రతి మూడు నెలలకు ఒకసారి పాస్ వర్డు మార్చడం కంటే పాస్ కీ తీసుకుంటే పోదా అనే స్థితికి మనం వచ్చేస్తాం. చివరకు జరిగేదేమిటంటే, మన ఫింగర్ ప్రింట్స్, మన కనుపాపల ఇమేజ్ వగైరా బయో మెట్రిక్స్ ఈ కంపెనీలకు ఇవ్వక తప్పని స్థితికి వచ్చేస్తున్నాం.

ఈ వివరాలన్నీ అప్పనంగా ఈ కంపెనీలకు ఇచ్చేసిన తర్వాత మనిషి పూర్తిగా ఈ కంపెనీల నియంత్రణలోకి వెళ్ళిపోయినట్లే. ఎక్కడికి వెళ్ళినా గూగుల్ మ్యాప్ మిమ్మల్ని వెంటాడుతుంది. మీరు వెళ్ళి వచ్చిన రెస్టారెంట్ మీకు తరచు మళ్ళీ రండని గుర్తు చేసే సందేశాలు పంపిస్తూ ఉంటుంది. అలాగే కంప్యూటర్ విజన్ ఎక్కడున్నా మిమ్మల్ని చూస్తూనే ఉంటుంది. మీపై నిరంతర నిఘా కొనసాగించడం చాలా సులభం అవుతుంది. గూగుల్ తర్వాత ఎక్స గతంలో ట్విటర్ కూడా బయోమెట్రిక్ డాటా సేకరించే పని మొదలు పెట్టేసింది. ఇప్పుడు పరిస్థితి ఏమిటంటే, మన సెర్చ్ హిస్టరీ, కేలండర్ ఈవెంట్స్, ఎక్కడెక్కడికి వెళ్ళారు,

కాంటాక్ట్స్, మైక్ ద్వారా స్వరం రికార్డింగ్, మ్యూజిక్ ఫైల్స్, ఆడియో ఫైల్స్ ఒకటేమిటి చివరకు ఫైనాన్షియల్ డాటా అన్నీ ఈ కంపెనీలు సేకరిస్తున్నాయి.

ఈ డాటా సేకరించడానికి చాలా యూరపు దేశాలు ఒప్పుకోలేదు. అందువల్ల అక్కడ ఈ పనులు జరగడం లేదు. ఈ కంపెనీలు అక్కడ కూడా ఈ పని చేయడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. మనదేశంలో కూడా ఐ.టి చట్టం ఉంది. ప్రయివసీ నియమాలున్నాయి. జర్మనీ, స్పెయిన్, ఇటలీ, ఫ్రాన్స్, ఐర్లాండ్, బెల్జియం ఈ దేశాల్లో మెటా థ్రెడ్స్ అడుగుపెట్టలేదు. ఈ దేశాలు ఒప్పుకోలేదు. ఎందుకంటే ప్రయివసీ, డాటా సమస్యల కారణంగా ఈ దేశాలు ఒప్పుకోలేదు. కాని మన దేశంలో సులభంగానే అడుగుపెట్టేసింది. డాటా ప్రయివసీకి సంబంధించి చూస్తే ఇన్‌స్టాగ్రాంకు 68.5 మిలియన్ డాలర్ల జరిమానా విధించడం జరిగింది. డాటా లీక్ చేసినందుకు ఈ జరిమానా విధించారు. ఇది ఔట్ ఆఫ్ కోర్ట్ సెటిల్మెంట్ అమెరికాలో జరిగింది.

ఈ డాటాను ఎలా వాడుకుంటారన్నది గమనించడం కూడా అవసరం. హాంకాంగ్‌లో నిరసనకారులను అదుపు చేయడానికి చైనా ప్రభుత్వం ఫేసియల్ రికగ్నిషన్ ఉపయోగించింది. ప్రదర్శనలో పాల్గొన్న వ్యక్తులు తర్వాత ఏ వీధిలో ఉన్నా గుర్తుపట్టి నిర్బంధంలోకి తీసుకుంది. ఫేస్ రికగ్నిషన్ ఉపయోగించి రైల్వే స్టేషన్లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఉన్న వేలాది ప్రజల్లో వాంటెడ్ ఎవరున్నారో వెంటనే గుర్తుపట్టడం సాధ్యపడుతుంది. ఇంటర్నెట్ మన ప్రతి కదలికను ట్రాక్ చేస్తుందన్నది గుర్తించాలి. పాలస్తీనా ప్రజల సమస్య ఇదే. ఇస్రాయీల్ ఫేస్ రికగ్నిషన్ ద్వారా వారి ప్రతి కదలికపై నిఘా ఉంచింది. పట్టుకుని నిర్బంధించింది.

డాటా లీకేజ్ ఎలాంటి సమస్యలు సృష్టిస్తుందంటే, ఒక వ్యక్తి ఒక కారు కొన్నాడు. కారు కొంటున్నప్పుడు తన డాటా ఇచ్చాడు. ఆ డాటా ఇచ్చిన తర్వాత లీక్ అయ్యింది. ఆ తర్వాత ఆ వ్యక్తికి ఒక ఫోను వచ్చింది. మీరు కారు కొన్నారు. మీకు లక్కీ డ్రాలో ప్రైజు వచ్చింది అని చెబుతారు. ఆ తర్వాత ఆ వ్యక్తిని మోసగించే ప్రక్రియ ప్రారంభమవుతుంది. డాటా లీకేజ్ వల్ల తలెత్తే అనేక ప్రమాదాల్లో ఇదొకటి. ఈ కంపెనీలు ఫింగర్ ప్రింట్స్‌తో సహా అన్ని వివరాలు సేకరిస్తున్నాయి. ఫింగర్ ప్రింట్స్ వాడుకుని బ్యాంకు ఖాతా ఖాళీ చేయవచ్చు. ఇటీవల అలాంటి ఒక వార్త కూడా మన ముందుకు వచ్చింది. హర్యానాలో ఒక వ్యక్తికి సంబంధించిన వార్త ఇది. ఆ వ్యక్తి తల్లికి సంబంధించిన ఆధార్ కార్డు నెంబరు, బయోమెట్రిక్ డాటాను ఉపయోగించి ఆమె బ్యాంకు ఖాతా మొత్తం ఖాళీ చేసేశారు. ఆమె ఖాతాలో భూమి అమ్మిన తాలుకు డబ్బు ఉంది. రిజిస్ట్రేషన్ కోసం ఉపయోగించిన డాక్యుమెంట్ల నుంచి కూడా ఫింగర్ ప్రింట్స్ దొంగిలించడం సాధ్యమే అంటున్నారు. ఆధార్ నెంబరును కూడా ఇలాగే సంపాదిస్తారు. ఆ తర్వాత బ్యాంకు ఖాతా ఖాళీ చేయడం వాళ్ళకు కష్టం కాదు. ఇది వ్యక్తిగతంగా జరిగే నష్టం.

బయోమెట్రిక్ డాటా లీకేజ్ వల్ల వ్యక్తిగతంగా జరిగే నష్టం మాత్రమే కాదు. సామాజికంగా కూడా చాలా నష్టం ఉంది. ఇప్పుడు పాలస్తీనాలో జరుగుతున్నది అదే. ఇస్రాయీల్ చాలా తేలిగ్గా పాలస్తీనీయులను గుర్తించి వారిని వేధిస్తోంది. కంపెనీలు సేకరించే డాటా కంపెనీలు లీక్ చేయవచ్చు. లేదా అక్కడ లీక్ జరగవచ్చు. కేంబ్రిడ్జ్ ఎనలిటికా లీకేజ్ గురించి అందరికీ తెలిసిందే. ఈ డాటా లీక్ అయితే ఎన్నికల్లో పార్టీలు ఈ డాటా ఆధారంగా వివిధ గ్రూపులను తయారు చేసి కస్టమైజ్ మెస్సేజిలు పంపవచ్చు. ఫలానా వర్గం వల్ల మీకు ప్రమాదం ఉందని రెచ్చగొట్టే వాట్సప్ సందేశాలు చక్కర్లు కొట్టవచ్చు. మిమ్మల్ని కాపాడేది ఫలానా పార్టీ మాత్రమే మాకే ఓటేయండి అని ప్రచారం చేయవచ్చు. మతవిద్వేషాలు రెచ్చగొట్టవచ్చు. సోషల్ ఇంజనీరింగ్ ప్రయత్నాలు ప్రారంభం కావచ్చు. ప్రొఫైలింగ్ ద్వారా టార్గెటెడ్ సందేశాలు పంపించవచ్చు.

డాటా లీకేజ్ వల్ల తలెత్తే ఈ సమస్యలే కాదు ఇప్పుడు మరో పెద్ద సమస్య మన ముందుకు వస్తోంది. అది డీప్ ఫేక్ సమస్య.

బయోమెట్రిక్ డేటా అనేది గుర్తింపు కోసం ఒక వ్యక్తి ప్రత్యేకమైన శారీరక చిహ్నాలకు సంబంధించింది. ఇందులో వేలిముద్రలు, కనుపాప నమూనాలు, ముఖ లక్షణాలు, స్వరం వగైరా ఉంటాయి. ఒక వ్యక్తి గుర్తింపును ధృవీకరించడానికి వీటిని ఉపయోగిస్తారు. ఈ బయోమెట్రిక్ డాటాను కంపెనీలు సేకరిస్తున్నాయి.

మరోవైపు, డీప్ ఫేక్ అనేది నిజమైనవిగా భ్రమింపజేసే నకిలీ వీడియోలు లేదా ఆడియో. ఇలాంటి మోసపూరిత కంటెంట్ను సృష్టించడానికి బయోమెట్రిక్ సమాచారాన్ని దుర్వినియోగం చేయవచ్చు. ఇప్పటికే ఫేక్ వార్తల వరదల్లో బతుకుతున్నాం. ఏది సత్యం? ఏదసత్యం?? అనే అయోమయం అనుక్షణం మనల్ని వెంటాడే వాతావరణంలో బతుకుతున్నాం. ఈ అయోమయాన్ని సృష్టించింది మరెవరో కాదు, ఐటి సెల్ లేదా సోషల్ మీడియా ప్రచారం. సోషల్ మీడియా ద్వారా మన వద్దకు వచ్చే ఫోటో లేదా వీడియో అసలైనదో నకిలీయో మనకు తెలియదు. ప్రతిరోజు చాలా ప్రచారం వచ్చి పడుతుంటుంది. ప్రతి సమాచారాన్ని నిర్ధారించుకోవడం సగటు మనిషికి సాధ్యం

కాదు. మధ్యప్రదేశ్‌లో పోలింగ్ జరుగుతున్నప్పుడు చాలా ఫేక్ వీడియోలు వచ్చాయనే వార్త తెలిసిందే. గత కొన్ని సంవత్సరాలుగా ఫేక్ వార్తల ప్రచారం అనేది పెద్ద ఎత్తున కొనసాగుతోంది. వాట్సప్ సందేశాల్లో వందలాది అబద్ధాలు చక్కర్లు కొడుతున్నాయి. క్లుప్తంగా చెప్పాలంటే ఒక అబద్ధాల మాయాజాలం మన చుట్టు అల్లుకుపోతోంది.

మహాభారతంలోని ఒక సంఘటన ఇక్కడ గుర్తుకువస్తోంది. ద్రోణాచార్యుడిని యుద్ధంలో ఎలా నిలువరించాలో అర్థం కాని స్థితిలో అశ్వత్థామ హతః కుంజరః అని పలికిన మాటలు గుర్తొస్తున్నాయి. అశ్వత్థామ మరణించాడనుకున్న ద్రోణాచార్యుడి మనోబలం కుప్పకూలింది. అశ్వత్థామ ద్రోణాచార్యుడి కుమారుడు. కాని అశ్వత్థామ అనే పేరున్న ఒక ఏనుగు కూడా ఉంది. మరణించింది ఏనుగు. కుంజరము అంటే ఏనుగు. కాని ఈ మాటలు వినిపించీ వినిపించకుండా చెప్పారు. అశ్వత్థామ అనే పదాన్ని గట్టిగా చెప్పారు. నిజానికి అబద్ధం చెప్పలేదు. కాని నిజం కూడా వినిపించకుండా చేశారు. ద్రోణాచార్యుడు తన కుమారుడు మరణించాడని క్రుంగిపోయాడు. యుద్ధాల్లో అబద్దాల ప్రచారం మామూలే. ఇప్పుడు భారత రాజకీయాల్లో ఇది మరింత ఎక్కువయ్యింది.

ఇప్పుడు అబద్దాలు విశ్వరూపం ప్రదర్శిస్తున్నాయి. ఇప్పటి వరకు అబద్దాలను, ఫేక్ వార్తలను ఖండించడానికి కొన్ని మీడియా సంస్థలు ఫాక్ట్ చెక్ చేసి వాస్తవాలు వెల్లడిస్తూ వచ్చాయి. కాని అసంఖ్యాకంగా వస్తున్న ఫేక్ వార్తల సముద్రాన్ని వడపోయడం సాధ్యమా? ఇప్పుడు అబద్దాలు ఎలాంటి విశ్వరూపం ధరిస్తున్నాయంటే, నిజనిర్ధారణ కూడా సాధ్యమయ్యే పరిస్థితి లేదు. ఇటీవల వచ్చిన డీప్ ఫేక్ అసలేదో ఫేక్ ఏదో చెప్పలేని స్థితిని సృష్టించింది.

ఇటీవల ఒక సినిమా హీరోయిన్ రష్మికా మంథానా వీడియో వచ్చింది. ఆ వీడియో అర్ధనగ్నంగా ఉంది. అది ఆమె వీడియో కాదు. అది డీప్ ఫేక్ వీడియో అని తెలిసింది. ఈ వీడియోలో ఉన్నది రష్మికా కాదు, బ్రిటన్‌కు చెందిన భారత సంతతి నివాసి జరా పటేల్ వీడియో అది. ఆ తర్వాత ఆలియా భట్‌కు సంబంధించిన డీప్ ఫేక్ వీడియో వచ్చింది. చాలా మంది డీప్ ఫేక్ పై ఆందోళన వ్యక్తం చేశారు. ఎందుకంటే డీప్ ఫేక్ వీడియోను గుర్తుపట్టడం చాలా కష్టం. అసలు అవునో కాదో చెప్పడం కష్టం. సుశాంత్ సింగ్ రాజ్ పుత్, కత్రినా కైఫ్ వీడియోలు కూడా వచ్చాయి. ఇప్పుడు డీప్ ఫేక్ టెక్నాలజీతో ఏమైనా చేయవచ్చు. షారుక్ ఖాన్ తో కూర్చుని సినిమా చూస్తున్నట్లు వీడియో తయారు చేసుకోవచ్చు. డీప్ ఫేక్ వీడియోలు చాలా వచ్చాయి.

## నమ్మినా నమ్మకపోయినా? 12

### సమ భావన

గాలులు, మబ్బులు మానవులు ఏర్పరచుకున్న భౌగోళిక హద్దులను, ఎల్లలను చెరిపివేస్తాయి.

అలాగే మానవతా భావ పరిమళాలు మనుషుల సంకుచితత్వం, దురభిమానాలను చెరిపివేస్తాయి. కుటుంబాలు, తెగలు, జాతులు, నాగరికతలు, మతాలు, ప్రాంతాలు, భాషలు, దేశాలు ఇలాంటి అన్ని భౌగోళిక హద్దులకు అతీతంగా మానవత తన వంతు పాత్రను పోషిస్తూ మానవులంతా ఒక్కటే అని చాటుతుంది. మానవులందరినీ సృష్టించింది ఒకే ఒక్క సృష్టికర్త అనే భావన దీనివలన తేటతెల్లమవడమే గాక, మానవులందరూ ఒకే జంట ద్వారా వ్యాపించారని విదితమవుతుంది.

**- డా. ముహమ్మద్ ముఅజ్జమ్ అలీ**

ఇప్పుడు రాజకీయాలను కాస్త పరిశీలిద్దాం. యుపియే ఓడిపోవడానికి ముఖ్యమైన కారణం సోషల్ మీడియాను ఉపయోగించుకోలేకపోవడం. అప్పట్లో అంటే 2014లో సోషల్ మీడియాను అత్యంత బలంగా వాడుకున్న బీజేపీ అధికారానికి రాగలిగింది. బీజేపీ ఐటి సెల్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఫేక్ వార్తల ప్రచారం కూడా ఆ తర్వాత ఎక్కువయ్యింది. ఇప్పుడు టెక్నాలజీ మరింత పెరిగింది. ఫేక్ మాత్రమే కాదు ఇప్పుడు డీప్ ఫేక్ వచ్చింది. ఇప్పుడు కేవలం బీజేపీ మాత్రమే కాదు, అన్ని పార్టీలు టెక్నాలజీని, సోషల్ మీడియాను బలంగా వాడుకోవడం కూడా ఎక్కువయ్యింది. ఈ పరిస్థితి బీజేపికి కాస్త ఇబ్బందిగా మారే అవకాశాలున్నాయి. ఇటీవల ప్రధాని మోడీ డీప్ ఫేక్ పై తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. తన వీడియో కూడా డీప్ ఫేక్‌తో సృష్టించారని చెప్పుకున్నారు. ఆ వీడియోలో ప్రధాని గర్బా కార్యక్రమంలో డాన్సు చేస్తు కనిపిస్తున్నారు. కాని నిజానికి అది డీప్ ఫేక్ వీడియో కాదు. అది డీప్ ఫేక్ వీడియో అని మోడీ చెప్పిన మాట నిజం కాదు. ఆ వీడియో ఒరిజినల్ వీడియో. కాని అందులో ఉన్నది ప్రధాని మోడీ కాదు, ఆయనలా కనిపించే ఒక వ్యక్తి ఒక గర్బా కార్యక్రమంలో పాల్గొని డాన్సు చేసిన వీడియో. ఆ వ్యక్తి మోడీలా కనిపిస్తున్నందువల్ల, ఆయనలా దుస్తులు ధరించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. చాలా మంది ఆయన్ను వివిధ కార్యక్రమాలకు పిలుస్తుంటారు. అలా అతను ఒక గర్బా కార్యక్రమంలో పాల్గొన్న వీడియో అది. ఆ

వ్యక్తి స్వయంగా ముందుకు వచ్చి ఆ వీడియో తనదేనని, అది డీప్ ఫేక్ కాదని స్పష్టం చేశాడు.

డీప్ ఫేక్ వీడియో సాధారణంగా చేసే మార్ఫింగ్ కాదు డీప్ ఫేక్. కనుపాపల కదలికలు, లైటింగ్ ఇలా అనేక అంశాలతో జరిగే ఈ మార్ఫింగ్ ను కనిపెట్టడం అంత తేలిక కాదు. రివర్స్ సెర్చ్ ద్వారా కనిపెట్టడానికి ప్రయత్నించడంలో ప్రయివసీ సమస్యలు ఎదురవుతాయి. డీప్ ఫేక్ ఎలాంటిదంటే ఒక ఉదాహరణ చూద్దాం. ఒక నకిలీ రిపోర్టరును డీప్ ఫేక్ తో సృష్టించడం జరిగింది. మెస్సి కన్లే అని పేరు కూడా పెట్టారు. లింక్డిన్ ప్రొఫైల్ కూడా తయారు చేసేశారు. ఆమె ఎక్కడ పనిచేస్తుందో అది కూడా చెప్పారు. అంటే ప్రపంచంలో అస్సలు లేని వ్యక్తిని సృష్టించేశారు. డోనాల్డ్ ట్రంప్‌ను పోలీసులు అరెస్టు చేసి జైల్లో పెట్టినట్లు, ఆయన ఖైదీల దుస్తుల్లో ఉన్నట్లు చూపించారు. అది కూడా డీప్ ఫేక్.

ఇప్పటి వరకు వచ్చిన డీప్ ఫేక్ వీడియోలు చాలా వరకు పెద్ద సమస్యాత్మకమైనవి కావు. సినిమా తారలను డీప్ ఫేక్ చేయడం వంటివి వ్యక్తిగతంగా ఆ తారలకు చాలా మనోవ్యధను కలిగిస్తాయి, కాని సమాజంపై ఈ వీడియోల ప్రభావం పెద్దగా ఉండదు. సామాజిక సమస్యను ఇవి సృష్టించలేదు. ఇంతవరకు జరిగినవి నిజానికి అల్లరిచిల్లరి పనులు మాత్రమే. కాని డీప్ ఫేక్ ను ఉపయోగించి ఒక నకిలీ సంఘటనను సృష్టిస్తే, ఒక నకిలీ భవన సముదాయాన్ని సృష్టిస్తే, ప్రముఖ రాజకీయ నాయకులు, మంత్రులు, ప్రధాని వీడియోలు డీప్ ఫేక్ ముందుకు వస్తే, ముఖ్యంగా ఎన్నికల సమయాల్లో ఇలాంటివి ముందుకు వస్తే, నిజనిర్ధారణ అంత తేలిక కాదు. దేశంలో ఫేక్ వార్తలు ఏ స్థాయిలో ప్రచారంలోకి వస్తున్నాయో తెలియంది కాదు. కరోనా సమయంలో తబ్లీగీ జమాఅత్ గురించి ఎలాంటి ఫేక్ వార్తలు వచ్చాయో అందరికీ తెలిసిందే. ఫేక్ వార్తలతో ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు ఎంతగా జరుగుతున్నాయో అందరికీ తెలిసిందే. ఫేక్ వార్తలతో రాజకీయ ప్రయోజనాలు సాధించుకునే ప్రయత్నాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో అందరికీ తెలిసిందే, ఇలాంటి నేపథ్యంలో డీప్ ఫేక్ వంటి సాంకేతికతను ఉపయోగించి డీప్ ఫేక్ సంఘటనలను, డీప్ ఫేక్ వీడియోలను సృష్టించి ప్రచారం చేస్తే ఎలాంటి వాతావరణం ఏర్పడుతుందో ఊహించవచ్చు.

ఫేక్ వార్తలను ఎవరు ఎలా ప్రచారం చేస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఉదాహరణకు రాహుల్ గాంధీ బంగాళా దుంపలతో బంగారం తయారు చేయవచ్చని చెప్పినట్లు ఒక ప్రచారం జరిగింది. స్వయంగా ప్రధాని మోడీ ఇటీవల కూడా ఈ మాట రాహుల్‌ను ఉద్దేశించి చెప్పారు. నిజానికి రాహుల్ గాంధీ అలా చెప్పలేదు. ఆయన ప్రసంగాన్ని ఎడిట్ చేసి తమకు కావలసిన భాగాన్ని తీసుకొచ్చి చేసిన అబద్ధపు ప్రచారం అది. అదే ప్రచారాన్ని స్వయంగా ప్రధాని కూడా కొనసాగిస్తున్నారు. ఇలా అనేక సందర్భాల్లో ఎడిట్ చేసిన వీడియోలతో ఫేక్ వార్తలను ప్రచారం చేయడం జరుగుతున్న కాలంలో డీప్ ఫేక్ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎలాంటి అబద్ధాలు ప్రచారంలోకి వస్తాయో ఊహిస్తేనే వణుకు పుడుతుంది. ఇప్పటి వరకు ఫేక్ వార్తలు నిజమో కాదో నిర్ధారించుకునే అవకాశాలు ఉన్నాయి. కాని డీప్ ఫేక్ అలాంటి అవకాశం కూడా లేకుండా చేస్తుంది.

ఇప్పుడు బీజేపీ ఐటి సెల్ ఎంత బలంగా ఉందో ఇతర పార్టీల ఐటి సెల్స్ కూడా అంతే బలంగా ఉన్నాయి. ఇది 2014 కాదు, 2023. బీజేపీకి ఈ భయం పట్టుకుంది. ఇటీవల మధ్యప్రదేశ్ లో ఏబిపి పోల్ వీడియోను పూర్తిగా ఫేక్ చేసి, కాంగ్రెసు ఘన విజయం సాధిస్తున్నట్లు తయారు చేసి ప్రచారంలో పెట్టారు. బీజేపీ ఖంగుతింది. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫేక్ వార్తలను అడ్డుకోడానికి పెద్దగా ప్రయత్నం చేయలేదు. ఎలాంటి చట్టాలు తీసుకురాలేదు. ఎందుకంటే, ఫేక్ వార్తల వల్ల బీజేపీకి ఇంతవరకు ప్రయోజనాలు లభిస్తూ వచ్చాయి. ఐటి చట్టం ఒకటి ఉంది. ఈ చట్టం డీప్ ఫేక్‌ను అడ్డుకోగలుగుతుందా? డీప్ ఫేక్ ఇప్పుడు కేవలం సినిమా తారలకు మాత్రమే పరిమితమయ్యింది. కాని భవిష్యత్తులో ఇది కేవలం సెలబ్రిటీలకే కాదు సాధారణ ప్రజలు కూడా దీని వల్ల సమస్యలు ఎదుర్కోవచ్చు. సాధారణ ప్రజలు కూడా బ్లాక్ మెయిల్‌కు గురికావచ్చు.

ఒక వ్యక్తి ముఖం లేదా వాయిస్ ఉపయోగించి నకిలీ వీడియోలు డీప్ ఫేక్ ద్వారా తయారు చేయవచ్చు. వీటిని బయోమెట్రిక్ గుర్తింపు ద్వారా నిర్ధారించడం కూడా సాధ్యం కాని విధంగా బయోమెట్రిక్ డాటాను ఉపయోగించుకోవచ్చు. కంప్యూటర్ విజన్‌ను కూడా మోసగించేలా తయారు చేయవచ్చు. వ్యక్తుల గుర్తింపును దొంగిలించి, నకిలీ వేలిముద్రలు లేదా కనుపాపల నమూనాలతో సింథటిక్ బయోమెట్రిక్ డేటాను రూపొందించడానికి డీప్ ఫేక్ ఉపయోగించవచ్చు. బయోమెట్రిక్ భద్రతా వ్యవస్థలను మోసం చేయడానికి దీనిని ఉపయోగించవచ్చు. విస్తృత సోషల్ ఇంజనీరింగ్ దాడిలో డీప్ ఫేక్‌ను వాడుకోవచ్చు. దాడి చేసేవారు డీప్ ఫేక్ ఉపయోగించి స్నేహితుడు లేదా కుటుంబ సభ్యుడు వంటి విశ్వసనీయ వ్యక్తి వలె నటించి మోసగించవచ్చు. వీటిని అరికట్టాలంటే కఠినమైన చట్టపరమైన నిర్ణయాలు తీసుకోవడమే కాదు, వాటిని అమలు చేసే నిజాయితీ కూడా అవసరం. ✤

## డిసెంబర్ 10 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

# నైతిక పరివర్తన ద్వారానే మానవ హక్కుల పరిరక్షణ



యండి. ఉస్మాన్ ఖాన్

**దేశానికి** స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు గడిచి పొయ్యాయి. అయినా నేటికీ ప్రజలు న్యాయం కోసం, హక్కుల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. కోట్లాది మంది ప్రజలు ఇంకా దారిద్ర్య రేఖకు దిగువనే జీవనం గడుపుతున్నారు. వీరికి హక్కులు, న్యాయం అందించాల్సిన బాధ్యత ఎవరిది.? ప్రపంచంలో బలవంతులు, బలహీనులు అని రెండు రకాల వారున్నారు. గతంలోనూఉన్నారు. వర్తమానంలోనూ ఉన్నారు. భవిష్యత్తులోనూ ఉంటారు. సహజంగా మానవ నైజం కోరేదేమిటంటే, బలవంతుడైనవాడు తన శక్తిసామర్థ్యాలను దుర్వినియోగం చేయకూడదు. బలహీనుల పట్ల ప్రేమ, దయ, జాలి, సానుభూతి, సహకార వైఖరిని అవలంబించాలి. బలవంతుడి శక్తి, బలహీనుడి అశక్తతను దూరంచేసి, అతడి బలోపేతానికి, ఎదుగుదలకు దోహద పడాలి. కాని ఎక్కువ సందర్భాల్లో ఇలా జరగడంలేదు. బలవంతుల చేతిలోనే అనేక హక్కులు, అధికారాలు ఉండిపోతున్నాయి. బలహీనుడికి వాటిలో కొంత కూడా ప్రాప్తం కావడంలేదు. అడుగడుగునా అన్యాయం, అభద్రత, హక్కుల ఉల్లంఘనే అతనికి ఎదురవుతున్నాయి. తద్వారా హక్కులు అనుభవిస్తున్నవారు, హక్కుల నిరాకరణకు గురైనవారు వేర్వేరు వర్గాలుగా ఏర్పడ్డారు. ఒకవైపు సమస్త వనరులపై అధికారం కలిగిన బలవంతుల వర్గం, మరోవైపు దేనిపైనా ఏ అధికారమూ లేని బలహీనుల వర్గం. ప్రపంచ చరిత్రలో ఇలాంటి అసమానతా దృశ్యాలు అనేకం గోచరిస్తాయి. నిజానికి భూప్రపంచంపై నివసించే

ప్రతి మానవుడికీ సహజంగానే కొన్ని హక్కులున్నాయి. మనిషి మనిషిగా జీవించడానికి ఇవి అత్యంత అవసరం. ఇందులో జాతి, కులం, మతం, భాష, ప్రాంతీయతలకు అతీతంగా మనిషిగా జీవించే హక్కు కలిగి ఉండడమే ప్రధాన ఉద్దేశ్యం. అలాంటి మానవ హక్కుల దినాన్ని 1948 డిసెంబర్10న ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా డిసెంబరు 10వ తేదీని అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఏ విధమైనటువంటి వివక్షత లేని మానవ సమాజ నిర్మాణమే ఈ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ లక్ష్యం. అంటే 1948 కంటే ముందు మానవహక్కుల భావన లేదని అర్ధంకాదు. అది ఐక్యరాజ్యసమితి అధికారిక ప్రకటన మాత్రమే.

మానవహక్కుల్లో అన్నిటికన్నా అత్యంత ప్రాధాన్యత కలిగిన మౌలిక హక్కు జీవించేహక్కు. దీన్ని కాదనే హక్కూ అధికారం ఎవ్వరికీలేదు. దీనిపైన్నే ఇతర హక్కులన్నీ ఆధారపడి ఉంటాయి. ఒకవేళ ఈ హక్కునే గనక భంగపరిచినట్లయితే, ఇక మరే హక్కులూ మిగలవు. భూప్రపంచంలోని సమస్త ప్రజాస్వామిక చట్టాలు దీన్ని ఒక సహజ సిద్ధమైన, ప్రకృతి సిద్ధమైన ప్రాథమిక హక్కుగా గుర్తించాయి. న్యాయశాస్త్రం, చట్టాల ప్రకారం ఏ ఒక్కరినీ ఈ హక్కుకు దూరంచేయడం సాధ్యంకాదు. మానవుడు తాను నివసించే సమాజంలో చలన రహితంగా జీవితం గడపాలని అనుకోడు. క్రియాశీలంగా, ప్రభావ వంతంగా తన పాత్రను పోషించాలని కోరుకుంటాడు. ఇది అతని సహజమైన హక్కు. సమాజం ప్రగతి పథంలో పయనించాలంటే ఇది అవసరం. ప్రతివ్యక్తి తన శక్తి సామర్థ్యాలకనుగుణంగా కృషి చేసే స్వేఛ్ఛాయుత అవకాశాలున్నప్పుడే ఇది సాధ్యం. నేటి ప్రజాస్వామ్య యుగంలో భావ ప్రకటనా స్వేచ్ఛను మానవుడి ప్రాథమిక హక్కుల్లో ఒకటిగా గుర్తించడం జరిగింది. ప్రతి వ్యక్తికీ తనభావాలను, అభిప్రాయాలను స్వేఛ్ఛగా వ్యక్తం చేసేహక్కూ, అధికారం ఉంటుంది. అభిప్రాయాలను ప్రకటించడానికి ఎంత స్వేఛ్ఛా, అధికారాలున్నాయో, తిరస్కరించడానికి కూడా అంతే హక్కు కూడా ఉంటుంది. అయితే ఈ భావ ప్రకటనా స్వేచ్ఛను హద్దులు మీరి వినియోగిస్తే సమాజానికి హానికరం. మానవుడు తన వైయక్తిక జీవితంలో స్వేఛ్ఛ, హక్కు కలిగి ఉండాలన్నది అంగీకృత విషయమే. అందులో బయటి వ్యక్తుల జోక్యం ఏవిధంగానూ ఉండకూడదన్నదీ సర్వసమ్మతమే. ఇది అతని హక్కు. ఇందులో జోక్యం చేసుకునే అధికారం ఎవరికీ ఉండదు. ఈ విధంగా సమాజంలో మానవుడికి అనేక హక్కులు ప్రాప్తమైఉన్నాయి. సాధారణంగా ప్రపంచంలో మానవ హక్కుల భావన మాగ్నా కార్టాతో ప్రారంభమైందని చెబుతారు. కాని వేయిన్నర సంవత్సరాల నాడే నాటి ఆటవిక సమాజంలో మానవ హక్కుల్ని నిర్వచించి, మానవులందరికీ హక్కులు ప్రసాదించారు ముహమ్మద్ ప్రవక్త (స). జాతి, వర్ణం, లింగం, కులం, మతం, భాష, ప్రాంతం, రాజకీయం.. లేదా ఇతర కారణాలతో ఏ విధమైన వివక్షకు గురికాకుండా ఉండే హక్కు, భావ ప్రకటనా స్వేచ్ఛహక్కు, తనకిష్టమైన మతధర్మాన్ని ఆచరించే, అనుసరించే, ప్రచారం చేసుకునే హక్కు, చిత్రహింసలు, క్రూరత్వం నుండి రక్షణ పొందే హక్కు, వెట్టిచాకిరీ, బానిసత్వం లాంటి దుర్మార్గాల నుండి రక్షణ పొందే హక్కు, సరైన కారణం, రుజువులు, సాక్ష్యాలు లేకుండా నిర్బంధించబడకుండా ఉండే హక్కు, నేరస్తులని అనుమానమున్నప్పటికీ, నిందితులని తేలే వరకు వారు నిరపరాధులే, కేవలం అనుమానం కారణంగా దోషులుగా, నేరస్తులుగా నిర్ధారించే అధికారం ఎవ్వరికీలేదు. ఇదివారిహక్కు. ఒక అభియోగం ఆపాదించబడినప్పుడు, పక్షపాత రహితంగా విచారణ పొందే హక్కు, స్వేచ్ఛగా స్వదేశంలో గాని, విదేశాల్లో గాని పర్యటించే హక్కు, సురక్షిత ప్రాంతంలో ఏకాంతంగా జీవించే హక్కు, ఇవికాక, జీవించే హక్కు, సామాజిక భద్రతా హక్కు, భావ స్వాతంత్ర్యహక్కు, విద్యాహక్కు, పిల్లలు ఆడుకొనే హక్కు, బంధుత్వహక్కు, ప్రజాస్వామ్య హక్కు, కాపీరైటు హక్కు, జాతీయతా హక్కు, ఏ మత ధర్మాన్నయినా స్వీకరించే , ఆచరించే, ప్రచారం చేసుకునే హక్కు. ఇలాంటి అనేక రకాల హక్కులు మానవులకు ఉన్నాయి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు యావద్దేశ ప్రజలూ స్వతంత్ర భారతావనిలో తమ భవిష్యత్తు మహోజ్వలంగా ఉండగలదనీ, సకల జనులకూ ఈ సమస్త హక్కులు లభ్యం కాగలవనీ ఆశించారు. భారత రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులు కూడా ప్రజలు కలలు గన్నఈ సుందర స్వప్నాన్ని సాకారం చెయ్యడానికి భారత రాజ్యాంగానికి రూపకల్పన చేశారు. భారత దేశాన్ని ఒక సంక్షేమ రాజ్యంగా


సహజీవన భావనల పావురాయి గీటురాయి వారపత్రిక

## ముఖ్య ఆశయాలు

- సమాజంలో ప్రజాస్వామ్య విలువలు సర్వసామాన్యం కావడానికి, మానవుల మధ్య సోదరభావం పెంపొందడానికి, అంటరానితనం, నిమ్నోన్నతలూ, భేదభావాలు సమసిపోవడానికి, సాంఘిక న్యాయం నెలకొనడానికి ప్రజాచైతన్యాన్ని మేల్కొల్పడం.
- ముస్లిములు ముస్లిమేతరుల మధ్య సదవగాహన, సామరస్యం ఏర్పరచే వారధిని సృష్టించడం.
- ఇస్లాం, ముస్లింలు, ఇస్లామీయ ఉద్యమం గురించి ఏర్పడి ఉన్న అపార్థాలను, అపోహలను తొలగించటం.
- ఇస్లాం యొక్క నిజమైన బోధనల్ని ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా ప్రజలందరికీ తెలియజేయడం.

తీర్చిదిద్దాలని రాజ్యాంగ ప్రదాతలు దీక్షబూనారు. ఈ బృహత్ సంకల్పంతోనే వారు భారత రాజ్యాంగ్యాన్ని ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా మలిచారు. రాజ్యాంగం ఇంత పెద్ద ఉద్గ్రంథం కావడానికి ముఖ్యకారణం, ఇందులో దేశం, దేశ ప్రజల సంక్షేమానికి సంబంధించిన ఒక్కొక్క అంగాన్ని, శాఖను గురించి విపులంగా చర్చించడమే. ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా అతి ముఖ్యమైన, ప్రధానాంగాలు మూడుంటాయి. అవి: శాసన వ్యవస్థ, పాలనా వ్యవస్థ, న్యాయ వ్యవస్థ. ఈ మూడు అంగాలూ సమన్వయంతో పని చేస్తేనే ఏ దేశమైనా సంక్షేమ రాజ్యంగా ఆవిర్భవిస్తుంది. ఈ మూడు వ్యవస్థలు తమ హక్కులు, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రజల హక్కులు పరిరక్షించబడతాయి. కాని దురదృష్టం ఏమిటంటే, మన దేశంలో ఈ మూడు వ్యవస్థలే ప్రజలకు ఏమాత్రం జవాబుదారీగా వ్యవహరించడంలేదు. అందుకే మానవ సమాజంలో వివక్ష, అణచివేత, అసమానత, హక్కుల ఉల్లంఘన కనబడుతున్నాయి, కొనసాగుతున్నాయి. కంచే చేను మేసిన చందంగా వ్యవస్థే పక్కదారి పడితే ఇక రక్షణ ఎక్కడ ఉంటుది? నరజాతి చరిత్ర సమస్తం పర పీడన పరాయణత్వం' అన్నట్లు, చాలా దేశాల్లో మానవ హక్కులకు పూర్తి భరోసా లేని పరిస్థితులు నేటికీ కనిపిస్తున్నాయి. రాచరిక, నియంతృత్వ పాలనలు అంతరించి, ప్రజాస్వామ్యాన్ని పూ మాలగా స్వీకరించిన భారత్ లాంటి దేశాల్లో సైతం మానవ హక్కుల హననం నిరంతరాయంగా కొనసాగుతోంది. యుద్ధాలతో విలవిల్లాడుతున్న దేశాల్లో, రాచరిక పాలన కొనసాగుతున్న దేశాల్లో మానవ హక్కులకు భద్రత లేదంటే ఒక అర్థముంది. కాని, ప్రజాస్వామిక దేశాల్లో కూడా మానవ హక్కుల హననం కొనసాగడం కంటే దారుణం ఇంకేముంటుంది.? అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని గొప్పలు చెప్పుకొంటున్న భారత్‌లో కొనసాగుతున్న మానవ హక్కుల హననంపై ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు అక్షింతలు వేసినా మన పాలకుల్లో చలనం రాకపోవడం విడ్డూరం, విషాదం. కనుక భారత ప్రజలు తమకు అన్యాయం జరుగుతోందని, తమ హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని భావించినప్పుడు, వాటికి సంబంధించిన ప్రత్యేక కోర్టులను, కమిషన్‌లను ఆశ్రయించవచ్చు. కాని ఇదిఅన్ని వేళలా, అందరికీ సాధ్యమయ్యే విషయం కాదు. ఏది ఏమైనా మానవుల్లో నైతిక స్పృహ జాగృతమైననాడు హక్కుల ఉల్లంఘన గురించి భయపడాల్సిన అవసరం ఉండదు. కోర్టులు, చట్టాలు తాత్కాలిక ఉపశమనమే తప్ప శాశ్వత పరిష్కారాలు కావు. మానవులు నైతికంగా పరివర్తన చెందితేనే హక్కులు పరిరక్షించబడతాయి. ✤

# గాయాల గాజా

డాక్టర్ మహమ్మద్ హసన్

నువ్వు కడుపులో పడ్డప్పుడు
ఉన్న ప్రశాంత వాతావరణం
ఇప్పుడు లేదు...!
లోపల నువ్వు పెరుగుతున్న కొద్దీ
బయట సమస్యల ఊబి
తన వైశాల్యాన్ని పెంచుకుంటోంది..!
ప్రశాంతంగా ఉన్న "గాజా"
ఇప్పుడు అత్యాచారం చేయబడ్డ స్త్రీలా
మౌనంగా రోదిస్తోంది
ఎటు చూసినా శవాల దిబ్బలు
కూలిన భవనాలు
తల్లిదండ్రులను కోల్పోయి
అనాధలైన పిల్లలు కొందరు
పిల్లల్ని కోల్పోయి దీనంగా
రోదిస్తున్న తల్లిదండ్రులు ఇంకొందరు
చిన్నపిల్లల్ని కూడా యుద్ధంలో హత్య చేస్తున్నారు
చనిపోయిన పిల్లలంతా ఊహించని మృత్యువుకి ఆహారమైతే
పిల్లల్ని చంపిన వాడిని ఏమనాలి.?
"గాజా ఇప్పుడు గాయాల భూమి"
ప్రశాంతంగా కడుపులోనే ఉండిపో
నేను బ్రతికితే నీకు ఊపిరి పోస్తాను
ఒకవేళ నేను చస్తే అదే రోజు నీకు ఆఖరి రోజవుతుంది..!
ప్రశాంతంగా కడుపులోనే పడుకో కన్నా...
నువ్వు ఇప్పుడు బయటకు వస్తే
నీకు ఇప్పుడు నేను ఏం ఇవ్వగలను..?
కూలిన ఇల్లును, చనిపోయిన మీ నాన్నను,
తాతయ్యను, నానమ్మను ఎలా చూయించగలను..?
నేనే తెగిన గాలిపటంలా శరణార్థి శిబిరంలో
బిక్కుబిక్కుమంటూ దొరికినప్పుడే తింటూ
నీ కోసం ఆలోచిస్తూ క్షణమొక యుగంలా గడుపుతున్న..
నా కాళ్ళ క్రింద భూమి కంపించి పోతోంది
ఎప్పుడు ఏం జరుగుతుందో అని..
"గాజాలో" ఇప్పుడు విధ్వంసం జరుగుతోంది
నా మనసులో ఇప్పుడు "అలజడి" రేగుతోంది..
కడుపులోనే ప్రశాంతంగా పడుకో..
బయటకు వస్తానని ఇప్పుడే "సడి" చేయకు...

అధ్యాయం -3

8

# నిర్ధారణాగ్రేసరుడు

# మహనీయ అబూ బక్ర్ (రజి)

ఎస్.ఎమ్. మలిక్

## క్రమశిక్షణ, బాధ్యతల పాటింపు

మహనీయ ఉసామా సేనలో ఉమర్ (ర) కూడా ఉన్నారు. అబూ బక్ర్‌కు పరిపాలనా వ్యవహారాలలో ఉమర్ సహాయం ఎంతయినా అవసరం, అందువల్ల అబూ బక్ర్, ఉసామాని అభ్యర్థించారు, "మీరు భావ్యమని తలిస్తే ఉమర్‌ని నా సహాయార్థం మదీనాలో వదలి వెళ్ళండి" అని. మహనీయ ఉసామా, మహనీయ ఉమర్‌ని పిలువనంపి, "ఉమర్! మీరు మదీనాలో ఉండండి" అని ఆదేశించారు.

ఖలీఫా పాలకునిగా మహనీయ ఉమర్‌ని ఆపుకున్నట్లయితే అది సేనాని అధికారాల్లో జోక్యం అయ్యేది, సేనలో ఎవరికయినా సెలవు ఇవ్వడమయినా ఇవ్వకపోవడమయినా సేనాని అధికారం. ఇది మహనీయ అబూ బక్ర్ తన సముదాయానికి గరపిన సుశిక్షణ. ఆయన(ర) మదీనా వెలుపలి వరకు ఇలాగే అతి సాధారణ విషయాలు మాటలాడుకుంటూ, ఉసామాకు ప్రయోజనకరమయిన విషయాలు చెబుతూ జుర్ఫ్ అనే చోటి వరకు తోడుగా వెళ్ళారు. అక్కడ ఆగి సేనను సాగనంప దలిచి కొన్ని విషయాలు ఉద్బోధించారు,

"జనులారా! కాస్త ఆగండి, నేను మీకు పది విషయాలు బోధించ దలిచాను. వాటిని శ్రద్ధగా ఆలకించండి, పూర్తిగా పాటించండి. ఎన్నడూ మాటలో సొమ్ములో విద్రోహానికి పాల్పడకండి, సొమ్మును దాచకండి, విశ్వాస ఘాతుకానికీ ఒడిగట్టకండి, మృతుల అవయవాలనూ నిష్కారణంగా నరికి వేయకండి ('ముస్‌లా' చేయకండి). వృద్ధులను బాలలను, మహిళలను చంపకండి. ఖర్జూరం తదితర పళ్ళ చెట్లను నరికి వేయకండి. భోజనానికి తప్ప ఏ పశువునూ జిబ్హా చేయకండి. ప్రపంచాన్ని వీడి ఆశ్రమాలలో ఆరాధన చేసుకునే వారినీ ముట్టుకోకండి, వారిని వారి మానాన వదలివేయండి. మీ కొరకు పాత్రల్లో భోజన సామగ్రి తీసుకువచ్చే వారూ మీకు తటస్థిస్తారు, ఇటువంటి భోజనాలలో మీరు సదా బిస్మిల్లాహ్ పఠించి మరీ చెయ్యి పెట్టండి. తలలలో షైతాన్‌ని దాచి పెట్టుకున్న జనమూ మీకు అగుపడతారు, వారిని ముక్కలు ముక్కలుగా చేసి వేయండి. సరే, ఇక దైవం మీద భరోసాతో ఆయన పేరు పలుకుతూ బయలుదేరండి, ఆయన మిమ్మల్ని శత్రువుల కరవాలాల నుండి, విల్లంబుల నుండి, బల్లేల నుండి రక్షించు గాక! దైవమే మీ రక్ష, వస్సలాము అలైకుమ్".

### చరిత్ర రచించిన సేన!

ఇస్లామీయ చరిత్రలో ఈ సేన అత్యంత ఘనమయిన పెద్ద సేన. దీని సిపాయిల సంఖ్య యాభైవేలు. హిజ్రీ 11, రబీఉల్ అవ్వల్ మొదటి తేదీన మదీనా నుండి బయల్దేరింది, సిరియా, సరిహద్దు ప్రాంతాల్లో, బల్గేరియా, కుదాఅ ప్రాంతాల్లో ఎన్నో విజయవంతమయిన పోరాటాలు సలిపి, సిరియన్, రోమన్ గస్సానీ సేనల్ని చిత్తు చిత్తుగా ఓడించి విజయ పతాకను ఎగురవేస్తూ తిరుగుముఖం పట్టింది. మహనీయ ఉసామా కేవలం నలభై రోజుల్లో ఎంత యుద్ధ ప్రాప్తి, యుద్ధ సామగ్రి, ఆయుధాలు, ఖైదీలు తీసుకు వచ్చారంటే దాన్ని లెక్క పెట్టడం కష్టమయిపోయింది.

ఈ ఉద్యమం తరువాత ముస్లిముల శక్తి, ధైర్య శౌర్యాలు,

క్రైస్తవులు, ఇస్లామ్ విరోధుల పైన పటిష్టంగా శాశ్వతంగా ముద్ర వేసుకున్నాయి.

## 3. తిరుగుబాటు బెడద

యమన్, నజ్ద్ ప్రాంతాల జనులు ఇంకా కొన్ని ఇతర పల్లె ప్రాంతాల తెగలు ముస్లిముల బలాధిక్యత చూసి ఇస్లామ్ స్వీకరించారు. ఇటువంటి వారిని ప్రస్తావించి దివ్య ఖుర్ఆన్ ఇలా వక్కాణిస్తుంది, **"ఈ పల్లెవాసులంటారు, 'మేము విశ్వసించా'మని, వీరికి చెప్పు, 'మీరు విశ్వసించలేదు, దానికి బదులుగా,' మేము విధేయులమయ్యా' మని చెప్పండి. విశ్వాసమయితే ఇంకా మీ అంతర్యాలలోకి ప్రవేశించనే లేదు."** *(అల్ హుజురాత్ 49 : 14)*

## దైవాదేశాల పాలన!

అంతిమ ప్రవక్త దివంగతులయిన తరువాత వారు, ఆయన ఇచ్చిన ఆదేశాలు ఆయన తోటే అంతమయి పోయాయని తల పోశారు. ఇక మేము వాటిని పాటించ నవసరం లేదు అని, వారికి అతి భారమయిన జకాత్(ధనవంతుల సంపాదనలో అగత్య పరుల హక్కు)ను చెల్లించడం మానుకున్నారు. మిగతా ఆదేశాల విషయంలో రాజీ పడినా జకాత్‌ను ఇవ్వటం మాత్రం వీల్లేదన్నారు.

ఈ ధర్మభ్రష్టుల మహమ్మారీ క్రమేణ దేశమంతటా ప్రాకి పోయింది. ఇది సామాజిక వ్యవస్థలో అతలాకుతలం సృష్టించిన పిశాచం. మహనీయ అబూ బక్ర్ దైవ విశ్వాసం, అప్పుడు కూడా తీవ్ర పరీక్షకు గురయింది. ఆయన సలహా మండలిని సమావేశ పరిచారు. సీనియర్ సహచర మాన్యుల అభిప్రాయాలను కోరారు. అందరూ రాజ్యాదేశాల పట్ల విధేయత చూపే జనుల పట్ల ప్రస్తుతానికి చూసోపు వహించమని కోరారు. ఆ తరుణంలో మహనీయ ఉమర్ ఫారూక్ మౌనం పాటించారు.

అప్పుడు ఆయన భుజం తట్టి అబూ బక్ర్ అడిగారు, "ఉమర్! నీ అభిప్రాయం ఏమిటీ?" అని. మహనీయ ఉమర్ సమాధానంగా, "అందరూ ఇచ్చిన సలహాయే నేనూ యిస్తా" నని అన్నారు.

దానికి అబూ బక్ర్, "ఉమర్! నీ సలహా ఇలా ఉంటుందని నేనాశించలేదు. మునుపయితే నీవు ఎంతో ధైర్యశాలివి, సాహసివి, ఇస్లామ్ స్వీకరించి ఢీలా పడిపోయావా? ఇప్పుడు ధర్మం పరిపూర్ణమయింది, నేను బ్రతికి ఉండగా అందులో కొరత చేయడం సాధ్యమా? దైవం మీద ఒట్టు! నమాజ్, జకాత్ మధ్య తారతమ్యం పాటించడం నేను సహించ లేను. జకాత్‌లో ఇచ్చే ఒక్క పశువు నయినా, దాన్ని కట్టి వేసే ఒక త్రాటినయినా ఏ తెగ అయినా ఆపి వేసినట్లయితే, నేను దానితో పోరాడతాను" అని అన్నారు.

## దైవ మార్గంలో పోరు!

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మహనీయ ఉమర్ (ర) ఇలా అనేవారు, 'ఆయన సంకల్పం చూసి నేను అనుకునే వాణ్ణి, అబూ బక్ర్‌ని పరమ ప్రభువు ఇస్లామ్ శత్రువుల్ని ఎదుర్కొనేందుకు సమాయత్త పరిచాడు. ఇక ఈయన్ని ఎవ్వరూ ఆపలేరు' అని. అప్పుడు దేశం నలుమూలల నుండి జకాత్ మాఫీ కొరకు దరఖాస్తులు వస్తున్నాయి, అవన్నీ నిష్ఫలమయి తిరిగి పోతున్నాయి. అదే తరుణంలో అబూ బక్ర్ (ర), ఉసామా సైన్యం రాక కోసం ఎదురు చూస్తున్నారు.

హిజ్రీ 11వ సంవత్సరం, జుమాది ఉస్సానీ 11వ తేదీన ఉసామా(ర), తన సైన్యంతో పాటు ఎంతో హుందాగా విజయ ఢంకా మోగిస్తూ తిరిగి వచ్చారు. ఆయన్ని, తొలి ఖలీఫా, మదీనాలో తన స్థానంలో ఇన్‌ఛార్జ్‌గా నియమించి, ఆయన సేనను ఆయన వద్దనే వదలి, తాను, తన నాయకత్వంలో కొందరు ఇస్లామ్ యోధుల్ని తీసుకుని ఇస్లామ్ చట్టాలను ధిక్కరిస్తున్న వారిని ఎదుర్కొనేందుకు బయల్దేరారు.

## దృఢ సంకల్పం

అబూ బక్ర్ మదీనాలో లేకపోతే పాలనాధికారి రాజధానిలో లేని కారణంగా ఏదయినా విపత్తు మూడ వచ్చు అన్న భావంతో కొందరు సహచర మాన్యులు మహనీయ అలీని కలుసుకుని ఖలీఫాని ఆపమని అర్థించారు. ఆయన వెళ్లి ఖలీఫా గుర్రం ముకుతాడును పట్టుకుని,

"ఖలీఫా మహాశయా, మీరు ఎటు వెడుతున్నారు? నేను మీకు, ఉహుద్ రోజున ప్రవక్త శ్రీకి చెప్పిన మాటనే చెబుతున్నాను. దైవం కొరకు మీరు మీ కరవాలాన్ని ఒరలో పెట్టండి, ఖిలాఫత్ కేంద్రంలో కూర్చొని ఎవరినయినా సేనానిగా నియమించి పంపండి. ఎందుకంటే మీరు కేంద్రంలో లేనందువల్ల, దైవం మన్నించు గాక, ఏదయినా ఘోరం జరిగితే ఇస్లామ్ నిలబెట్టిన ఈ సువ్యవస్థ అంతా చిందువందు కాగలదు" అని చెప్పారు.

అప్పుడు మహనీయ అబూ బక్ర్, "నేను నీ సలహాను తప్పయినదని కొట్టి పారేయలేను. కాని ఇప్పుడు దైవంతో బంధం ఏర్పరచుకున్నాను, ఆయన పైనే నమ్మకం ఉంచాను,ఆయుధాలూ ధరించాను, ఆశావహంగా ఉన్నాను. ఇక నువ్వే చెప్పు, ఏమీ చేయకుండానే ఆయుధాలు తీసివేయమంటావా? చెప్పు, ఆశను వదలుకోవాలా? సమాధాన మివ్వు, దైవం పైన భరోసా వదులుకోమంటావా?" ఈ ప్రశ్నలకు వెంటనే సమాధానం రాకపోయే సరికి ఆయన గుర్రాన్ని చరచి ముందుకు పరుగెత్తించారు.

ఆయన మొదటి క్యాంపు అబ్రక్ అనే చోట వేశారు. అక్కడ రెండు తెగలు ఏకమయి ఎదుర్కొన్నాయి. ఆయన చేసిన దాడి ధాటికి తట్టుకోలేకపోయారు, మృతుల కళేబరాలను, ఎంతో సామగ్రిని వదలి పారిపోయారు శత్రుగణం. ఆ తరువాత ఆయన దక్షిణ, పశ్చిమ దిశలో ముందుకు సాగి అక్కడా కొన్ని తెగల్ని వశపరచుకుని అక్కడి పశువుల్ని మేపుకునే మైదానాలను ముస్లిమ్ యోధుల కొరకు కేటాయించారు. అక్కడి నుండి ఆయన మదీనాకు తిరిగి వచ్చేశారు. ❑

# ఆత్మ శుద్ధి

**మూలం : రజీయుల్ ఇస్లాం నద్వీ**
**అనువాదం : ముమ్తాజ్ బేగం**

ఏదైనా మిషన్‌లో ముఖ్య భాగానికి అసాధారణ ప్రాముఖ్యం ఉంటుందనే విషయం మన అనుభవంలోకి వస్తుంది. మనం గమనిస్తుంటాం కూడా. దానికున్న ప్రాముఖ్యం ఇతర భాగాల కుండదు. అయితే వేటి ప్రాముఖ్యం వాటికే ఉంటుంది. ప్రతి దాన్ని ఫంక్షన్ చేస్తేనే ఆ మిషన్ సక్రమంగా పనిచేస్తుంది. కాని సందర్భాన్ని బట్టి దాని నిర్మాణం సర్వీసు దృష్ట్యా అన్ని భాగాలకు సమాన ప్రాధాన్యముండదు. ఒక దానికెక్కువ మరొక దానికి తక్కువ, అయితే మిషన్‌ను నడిపించే యంత్ర భాగానికి ఎక్కువ ప్రాధాన్యముంటుంది. అది పని చేయకపోతే, దాని వేగం తగ్గిపోతే ఆ మిషనే వ్యర్థమైపోతుంది. దాని మిగతా భాగాలు సక్రమంగా పనిచేసినా సరే.

ఒక గడియారాన్ని తీసుకోండి, దాని భాగాలన్నీ వాటి వాటి స్థానంలో కలిగి ఉన్నప్పటికి ఎక్కువ ప్రాధాన్యం సెల్‌కి వుంటుంది. సెల్ బలహీనమైతే అది పని చేయదు. దాని వేగం తగ్గిపోతే గడియారం కూడా నెమ్మదిగా నడుస్తుంది. దాని వల్ల టైమ్ సరిగ్గా తెలియదు. ఆటోమొబైల్ రంగంలో స్కూటర్, కార్, ట్రక్‌లనే తీసుకుంటే వాటిలో ఇంజన్‌కి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. దానిలో సమస్య కలిగితే అది ఆగిపోతుంది. అది పవర్‌ఫుల్‌గా లేకపోతే దాని వేగం తగ్గిపోతుంది. బండి సరిగ్గా నడవాలంటే ఇంజన్‌ని సరిచూసుకోవాలి.

ఇదే పరిస్థితి మానవ శరీరంలో హృదయానిది. హృదయం సరిగా పనిచేస్తే, అది ఎడతెగకుండా స్పందిస్తే శరీరంలో అన్ని అవయవాలు సరిగ్గా స్పందిస్తాయి. దాని స్పందన ప్రభావం పూర్తి శరీరంపై పడుతుంది. కాని హృదయ స్పందన ఏదైనా రుగ్మతకు గురైనప్పుడు దాని ప్రభావం పూర్తి శరీరంపై పడి నిస్సత్తువ ఆవరిస్తుంది. నీరసించి పోతుంది. 'సిహాసిత్తా'లో ఒక సుదీర్ఘమైన హదీసులో హరాం, హలాల్‌ల తేడాని తెలియజేస్తూ అనుమానాస్పద విషయాల నుండి దూరంగా ఉండాలని చెప్పారు. ధర్మం, విశ్వాసం పదిలపరచుకోవటాన్ని ఆదేశిస్తూ చివరగా ప్రవక్త ఇలా సెలవిచ్చారు.

"వినండి శరీరంలో ఒక మాంసపు ముద్ద ఉన్నది. అది సక్రమంగా ఉంటే పూర్తి శరీరం సక్రమంగా ఉంటుంది. ఒకవేళ దానిలో ఏదైనా తేడా వుంటే పూర్తి శరీరంలో పెనుమార్పు వస్తుంది. వినండి అది హృదయం" (ముస్లిం)

హృదయం ఒక తీరుతో ఉండదు. దాని స్వభావం మారుతూ ఉంటుంది. దానివల్ల మంచి జరగవచ్చు, చెడూ కూడా. అందుకని అల్లాహ్‌ను వేడుకుంటూ ఉండాలి. అది సవ్యంగా ఉండటానికి మంచి మార్గాలు అవలంబించాలి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ బిన్ బైనుల్ ఆస్ ద్వారా ఉల్లేఖించబడిన హదీసులో మహాప్రవక్త(స) ఇలా సెలవిచ్చారు : ఆదం సంతానం అందరి హృదయం లాగే ఒకే హృదయంలాగా రెహమాన్ యొక్క రెండు వేళ్ళ మధ్య ఉన్నది. దాన్ని ఆయన ఎలా అంటే అలా త్రిప్పుతుంటాడు. ఇదే మాటని ఒక హదీసులో ఒక పోలిక ద్వారా పోల్చారు. హజ్రత్ అబూ మూసా అష్‌అరీ మహాప్రవక్త(స) సెలవిచ్చారని వివరిస్తున్నారు.

హృదయం తీరు ఎడారిలో రాలిన ఈక లాగా పెనుగాలి దాన్ని అటూ ఇటూ క్రిందా మీదా చేస్తుంటుంది. ఇదే మాటను దివ్య ఖుర్‌ఆన్ ఇలా పోల్చింది. "విశ్వసించిన ప్రజలారా! అల్లాహ్ పిలుపునకూ, ఆయన ప్రవక్త పిలుపునకూ జవాబు పలకండి, ప్రవక్త మీకు జీవితాన్ని ప్రసాదించే దానివైపునకు మిమ్మల్ని పిలిచినప్పుడు. తెలుసుకోండి, అల్లాహ్ మనిషికీ అతని హృదయానికీ మధ్య ఉన్నాడనీ, ఆయన వైపునకే మీరు పోగు చేయబడతారనీ". (అన్‌ఫాల్ : 24)

దీని అర్థం ఏమిటంటే హృదయంలో జరిగే మార్పులకు మనిషి ఆచరణకు ఏమాత్రం సంబంధం లేదు. యదార్థం ఏమిటంటే మనిషి ఆలోచనా సరళి అతని వ్యవహారాలు అతని హృదయంపై ప్రభావం చూపుతాయి. అతని సరళిని మార్చివేస్తాయి. ఇది అల్లాహ్ సంప్రదాయం ప్రకారం అవుతుంది. అందువల్లనే దాని సంబంధం అల్లాహ్ వైపు మరల్చబడింది.

హదీసు ప్రకారం మనిషి చెడును ఆచరిస్తే అతని హృదయంపై ఒక నల్లటి చార ఏర్పడుతుంది. చెడుల ఆధిక్యం అతని హృదయపు చారను పెంచుతూ పోతుంటుంది. చివరికి

హృదయం అంతా నల్లగా రూపొందుతుంది. దానిలో వక్రతనం మొదలైపోతుంది. అతను తన కోరికలకు దాసుడైపోతాడు. ఏ సత్కార్యం వైపునకూ మరలడు, అసలు చెడును చెడుగా భావించడు.

మరొక వ్యక్తి చెడుల నుండి తన అంతర్యాన్ని పదిలపరచు కుంటాడు. చెడుల వర్షం కురుస్తున్నప్పుడు ఎడతెగకుండా అతనిపై దాడులు జరుగుతుంటే వాటి నుండి తన హృదయాన్ని రక్షించుకుంటాడు. ఇటువంటి వ్యక్తి చెడుల నుండి రక్షించు కోవటానికి అతని ప్రయత్నాలు అతని హృదయంపై ఒక తెల్లటి చారను ఏర్పరుస్తాయి. ఈ చార క్రమం ప్రకారం పెరుగుతూ పూర్తి హృదయం ధవళంగా మారిపోతుంది. ఇక ఏ ఆక్రమణ అతని హృదయానికి గురిచేయదు. ఏ చెడూ అతని హృదయ ధవళత్వాన్ని మసక బార్చదు, మచ్చ పడనీయదు. (ముస్లిం 144)

## హృదయంలోని రకాలు

ఒక హదీసులో హృదయం యొక్క నాలుగు రకాల గురించి వివరించారు

**1) ఖల్బె అజ్రద్** : అంటే నిర్మల హృదయం. ఇది మోమిన్ హృదయం. దానివల్ల దీపంలాగా కాంతి ప్రస్ఫుటమవుతుంది.

**2) ఖల్బె అగ్‌లజ్** : అంటే కప్పబడిన హృదయం. ఇది తిరస్కారి హృదయం.

**3) ఖల్బె మన్‌కుస్** : అంటే తిరగబడిన హృదయం. ఇది సత్యాన్ని గ్రహించి కూడా ముఖం త్రిప్పుకుంటుంది.

**4) ఖల్బె ముస్‌ఫహ్** : అంటే మిశ్రమ హృదయం. విశ్వాసం, కాపట్యం రెండూ కలిసి ఉంటాయి. ఇందులో విశ్వాసం మంచి నీటితో పెంచబడిన మొక్క లాంటిది. కాలుష్యం లేని మొక్క లాంటిది. కాపట్యం పోలిక రక్తం, చీము లాంటి మాలిన్యంతో పెంచబడిన కలుషిత మొక్క లాంటిది. (అహ్మద్ : 11129)

ప్రభువు సన్నిధిలో 'ఖల్బె సలీం' అంటే అన్ని రకాల రుగ్మతల నుండి, మాలిన్యాల నుండి పరిశుభ్రమై తిరస్కార వైఖరి షిర్క్, కాపట్యం, చెడులతో ప్రసక్తి లేని హృదయం. ప్రళయం నాడు ఇలాంటి హృదయానికి విలువ ఉంటుంది. భార్యాభర్తలు ధన సంపదలు లాభాన్ని చేకూర్చలేని ఆ రోజు కేవలం 'ఖల్బె సలీం'ని తీసుకుని హాజరైన వారికి గౌరవం లభిస్తుంది.

దివ్య ఖుర్‌ఆన్‌లో 'ఆ రోజు ధనం, సంతానం ఏమీ లాభం చేకూర్చదు. ఖల్బె సలీం తీసుకుని అల్లాహ్ సన్నిధికి హాజరైన వారికి ఈ భాగ్యం లభిస్తుంది. మనలోని ప్రతి ఒక్కరూ ఏదో ఒకసారి ఇంటిని శుభ్రం చేసుకుని వుంటారు. రెండు మూడేళ్ళ తరువాత సామాను శుభ్రం చేసుకుంటారు. అప్పుడు చెత్త చెదారం, పాత చెప్పులు, పాత కాగితాలు, తాళ్ళు, ప్లాస్టిక్, గాజు వస్తువులు అన్నీ తీసి వేస్తే ఇల్లు పరిశుభ్రంగా అయిపోతుంది. చూస్తే హాయి, ఆనందం, ప్రశాంతత కలుగుతుంది.


**ప్రక్షాళన అవసరం** : దైవం, దైవప్రవక్త(స) హృదయ ప్రక్షాళనని ఇలాంటి పరిశుభ్రతతోనే పోల్చారు. ఒక సమావేశంలో, ఒక వ్యక్తి ఆయన్ని 'అందరి కంటే మంచి వ్యక్తి ఎవరు?' అని ప్రశ్నించారు. దానికి ఆయన 'కుల్ మఖ్ మూముల్ ఖల్బ్ సుదుఖుల్ ఇన్‌సాన్'' అంటే 'అన్ని రకాల చెత్తచెదారం నుండి అంతర్యాన్ని ప్రక్షాళనం చేసుకున్న వ్యక్తి అని అన్నారు. అంటే, ఎప్పుడూ సత్యం పలికేవాడు, నిష్ఠ గలవాడు, హృదయంలో ఎటువంటి పాపం, కృతఘ్నత, కాపట్యం, మాలిన్యం, ఈర్ష్య, అసూయలు లేని వ్యక్తి అని అర్థం. 'పాప వైఖరి, కృతఘ్నతా వైఖరి, ఈర్ష్య ద్వేషం స్థానం ఎలాంటి దంటే చెత్త చెదారం, దుమ్ము ధూళి, పాత కాగితాలు, భూమిని దూషితం చేసినట్లే ఈ దుర్గుణాలు మనిషిని, అతని హృదయాన్ని మలినపరుస్తాయి. తన హృదయాన్ని ఈ దుర్గుణాల నుండి రక్షించుకున్న వ్యక్తి అల్లాహ్ దృష్టిలో శ్రేష్ఠుడు. మనసులో రకరకాల రుగ్మతలు, బలహీనతలు కలిగితే తమ హృదయాన్ని ఇలాంటి రుగ్మతల నుండి కాపాడుకొని పవిత్రతను, పరిశుభ్రతను పెంపొందించుకోవాలి.

## హృదయ రుగ్మతలు

ఒక రుగ్మత కాపట్యం దాని గురించి దివ్య ఖుర్‌ఆన్‌లో పలు సందర్భాలలో చెప్పటం జరిగింది. సూరయె బఖరాలో 10వ వాక్యంలో 'వారి హృదయాలలో ఒక రోగం ఉంది. అల్లాహ్ దానిని వృద్ధి చేశాడు. వారు చెప్పే అబద్ధాలకు వారి కోసం వ్యధా భరితమైన శిక్ష వుంది అని చెప్పబడింది. ఇంక సూరె తౌబా 125వ వాక్యంలో ఎవరి హృదయాలకు కాపట్య రోగం అంటుకుందో వారికి వారి పాత రోగాలపై ఒక కొత్త రోగం వచ్చి చేరింది. వారు జీవింతాంతం తిరస్కారంలోనే పడి వుంటారు అని సెలవీయబడింది.

సూరె అహ్‌జాబ్ 32వ వాక్యంలో మీరు అల్లాహ్‌కు భయపడేవారే అయితే సుతిమెత్తగా మాట్లాడకండి. హృదయ కాపట్య రోగానికి గురైన వ్యక్తి దురాశకు లోను కావచ్చు.

**(మిగతా వచ్చేవారం)**



సల్మాన్ హైదర్

# మనిషి శరీరం – ఒక సజీవ యంత్రం

**మానవ శరీరం** ఒక సజీవ "యంత్రం"లాగా ఉంటుంది. ఆ యంత్రం లోపల, బయట అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కంటే చాలా ఉన్నతమైన సాంకేతికతతో కూడిన పరికరాలు ఉన్నాయి.

## మెదడు/ కంప్యూటర్

ప్రతి నాడీ కణం డేటాను ప్రసారం చేయడానికి ప్రత్యేక యూనిట్లను కలిగి ఉంటుంది. ఒక మంచి కంప్యూటర్‌లో మైక్రో ప్రాసెసర్ ద్వారా డేటాను ప్రసారం చేయడానికి అనుమతించే 4.5 మిలియన్ ట్రాన్సిస్టర్‌ల పనిని మెదడు స్వయంగా చేయ గలదు. మెదడులోని సమాచారం విద్యుత్ మార్పిడిలో నిమగ్న మైన 10 బిలియన్ నాడీ కణాలతో పోలిస్తే ఈ సంఖ్య చాలా తక్కువ. అదనంగా, మెదడు రుచి మరియు వాసన సంకేతాలను గ్రహించగలిగదు.

## కండరాలు, ఎముక / సెంట్రల్ హీటింగ్-ఎయిర్ కండిషనింగ్

కండరాల కదలిక చల్లని వాతావరణంలో శరీరాన్ని వేడి చేస్తుంది. కండరాలు 90% శరీర వేడిని అందించగలవు. మరోవైపు చెమట శీతలీకరణ విధానంగా పనిచేస్తుంది. ఈ రెండు పరిపూరకరమైన వ్యవస్థలు అన్ని పరిస్థితులలో శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచ డానికి పని చేస్తాయి. ఈ వ్యవస్థ ఏదైనా సెంట్రల్ హీటింగ్ లేదా ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్ కంటే చాలా వేగంగా, మెరుగైన ఫలితాలతో పనిచేస్తుంది.

## హార్మోన్లు/ మెయిల్ సిస్టమ్

శరీరంలోని ప్రతిదీ కమ్యూనికేషన్ స్థితిలోఉంది. పెద్ద అణువులతో తయారైన హార్మోను అనేక సందేశాలు కలిగి ఉంటాయి. రక్త ప్రసరణ వ్యవస్థ, న్యూరాన్ల ద్వారా స్వేచ్ఛగా ప్రయాణించే హార్మోన్లు వాటి గమ్యాన్ని చేరుకుంటాయి.

## కిడ్నీలు/ శుద్ధీకరణ సౌకర్యాలు

నెఫ్రాన్స్ అని పిలువబడే ఒక మిలియన్ మినీ-ఫిల్టర్‌ల ద్వారా మానవ మూత్రపిండాలు రోజుకు 140 లీటర్ల రక్తాన్ని ఫిల్టర్ చేస్తుంది. 80 సంవత్సరాల కాలం వరకు నిమిషానికి 1 డెసిలీటర్ (లీటర్‌లో పదో వంతు) రక్తాన్ని ఫిల్టర్ చేస్తుంది. నిరంతరం ఈ వడపోత ప్రక్రియ జరుగుతుంది. ఫిల్టర్ చేయబడిన పదార్థాల నిర్మాణం రక్తం కంటే చాలా సరళంగా ఉంటుంది. కిడ్నీ చాలా క్లిష్టమైన, సమర్థవంతమైన వ్యవస్థను కలిగి ఉంది.

## గుండె / పంపింగ్ సిస్టమ్స్

తల్లి కడుపులో ఉన్నప్పుడే గుండె కొట్టుకోవడం ప్రారంభిస్తుంది. జీవితాంతం నిమిషానికి 70-200 బీట్ల చొప్పున నాన్‌స్టాప్‌గా పని చేస్తుంది. బీట్‌ల మధ్య కనీసం అర సెకను పాటు విశ్రాంతి

తీసుకుంటుంది. ఇది రోజుకు సుమారు 10,000 సార్లు కొట్టుకుంటుంది. విశ్రాంతి సమయంలో, 60 కిలోల బరువున్న వారి గుండె సగటున 6.5 లీటర్ల రక్తాన్ని పంప్ చేస్తుంది. ఒకరి జీవిత కాలంలో 300m3 వాల్యూమ్‌తో 500 స్విమ్మింగ్ పూల్‌లను నింపడానికి గుండె తగినంత రక్తాన్ని పంపుతుంది.

### ఆర్మ్ / మెకానికల్ లివర్

చేయి మీటలా పనిచేస్తుంది. ఇది మోచేయిని ఫుల్‌క్రమ్ fulcrumగా ఉపయోగిస్తుంది. కండరాలను సాగదీయడం, కుదించడం ద్వారా కదలికను చేస్తుంది. లివర్లు అదే సూత్రంపై పనిచేస్తాయి. లివర్స్ ఎలాంటి బరువును కలిగి ఉన్నా అదే ప్రయత్నాన్ని చూపించవలసి ఉంటుంది, అయితే చేతి కండరాలు వాటి సంకోచాన్ని తదనుగుణంగా సర్దుబాటు చేయగలవు.

### కన్ను / కెమెరా

కంటిలోని రెటీనా పొర అత్యంత కాంతి-సెన్సిటివ్. దృష్టి క్షేత్రం ఉత్తమ చిత్రాన్ని అందించడానికి వివిధ రకాల కాంతి-గ్రహణ కణాలు అమర్చబడి ఉంటాయి. స్వయంచాలకంగా ఫోకస్ చేస్తుంది. బయటి కాంతి తీవ్రతకు అనుగుణంగా దాని సున్నితత్వాన్ని సర్దుబాటు చేస్తుంది. ఇటువంటి లక్షణాలు ప్రపంచంలోని ఏ కెమెరా లేదా ఫోటోగ్రాఫిక్ పరికరాల కంటే కంటిని చాలా ఉన్నతంగా చేస్తాయి.

### చెవి / HI-FI

మనిషి లోపలి చెవిలోని వెంట్రుకల కణాలు గాలిలోని కంపనాలను మైక్రోఫోన్ లాగా విద్యుత్ సంకేతాలుగా మారుస్తాయి. చెవి 20-20,000 Hz ఫ్రీక్వెన్సీల మధ్య శబ్దాలను మాత్రమే గ్రహిస్తుంది. ఈ శ్రేణి మానవులకు ప్రత్యేకంగా ఎంపిక చేయబడినది. మానవ వినికిడి పరిధి మరింత విస్తృతంగా ఉంటే, భూమిపై నడిచే చీమ అడుగుజాడలను లేదా వాతావరణంలోని అధిక-ఫ్రీక్వెన్సీ ధ్వని తరంగాలను మనం గుర్తించగలుగుతాము. అటువంటి స్థిరమైన శబ్దంలో జీవించడం అంటే మానవులు ఎప్పటికీ శాంతిని లేదా సౌకర్యాన్ని పొందలేరు.

### రోగ నిరోధక వ్యవస్థ / సైన్యం

దాదాపు 200 బిలియన్ లింఫోసైట్లు (తెల్ల రక్త కణాలు) ద్వారా రక్షణ పొందుతున్నాం. ఇవి సైనికుల మాదిరిగానే నిఘా వ్యవస్థలు, మారణాయుధాలు, ప్రత్యేక యుద్ధ వ్యూహాలను కలిగి ఉంటాయి. అయినప్పటికీ, ప్రపంచంలోని ఏ సైన్యం కూడా రోగనిరోధక వ్యవస్థ వలె ఖచ్చితమైనది, దోషరహితమైనది, విజయవంతమైనది కాదు.

### సెల్ / ఇంజిన్

ఇంధనం పరంగా, సెల్ చాలా ఆర్థికపరమైన ఇంజిన్. ఇది ATP అనే చిన్న అణువులను ఇంధనంగా మండిస్తుంది. ఈ అణువులను ఉపయోగించడంలో సెల్ సామర్థ్యం చాలా ఎక్కువగా ఉంటుంది. సాంకేతిక పరికరాలు చేయలేని వివిధ, అత్యంత సంక్లిష్టమైన విధులను కూడా సెల్ నిర్వహిస్తుంది.

క్లుప్తంగా చెప్పాలంటే మనిషి శరీరం ప్రపంచంలోని అన్ని యంత్రాల కన్నా అత్యున్నతమైనది. ఇలాంటి శరీరాన్ని ప్రసాదించిన దైవానికి ఎన్నిసార్లు కృతజ్ఞతలు చెప్పుకున్నా తక్కువే.


**చందాదారులకు విజ్ఞప్తి**

**చాలామంది పాఠకులు తమ చందా సొమ్మును బ్యాంక్ ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తున్నారు. ఇలా చందా చెల్లించిన వారు తమ పూర్తి అడ్రసు, ఫోన్ నెంబరు లేదా సెల్ నెంబరుతో సహా ఉత్తరం ద్వారా గానీ లేదా ఫోన్ ద్వారా గానీ తెలియజేయాలని మనవి.**

**వివరాలకు ఈ నెంబరుకు ఫోన్ చేయండి 9704317015**

**Geeturai Weekly**
**Account No:1042789768**
Bank: **Central Bank of India**
Noorkhan Bazar Branch,
**IFSC Code. CBIN0282407**
Hyderabad- 500 002, Telangana

Office Address: **Geeturai Weekly**
**Sandesha Bhavanam, Lakkadkot, Chatta Bazar**
**Hyderabad-02. Email:geeturaiweekly@gmail.com**

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

**తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్: మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది** **ఖుర్‌ఆన్ అవగాహనం: ఎస్.ఎమ్. మలిక్**

**53 ఆయత్‌లు** **మక్కా అవతరణ**

# 42. అష్ షూరా

23 – ఇదీ అల్లాహ్ తన దాసులకు, నమ్మి సదాచరణ చేసే వారికి ఇచ్చే శుభవార్త. ప్రవక్తా ఈ జనులకు చెప్పివెయ్యి. నేను ఈ పనికి మీ నుండి ఎటువంటి ప్రతిఫలాన్ని కోరడం లేదు, అయితే బంధుత్వ ప్రేమను తప్పక కోరుకుంటున్నాను.[41] ఎవరు మంచిని సముపార్జించుకుంటారో వారికి ఆ మంచితనంలో మేము మేలును వృద్ధిపరుస్తాము. నిస్సందేహంగా అల్లాహ్ ఎంతో మన్నించేవాడు, విలువ నిచ్చేవాడు.[42]

**(41వ పాదసూచిక గత సంచిక తరువాయి)**

రెండవది, ప్రవక్త బంధుగణంలో కేవలం బనీ అబ్దుల్ ముత్తలిబ్; మాత్రమే లేరు. ఆయన(స) తల్లి, తండ్రి, ఆయన భార్య హజ్రత్ ఖదీజాల తరఫున కురైష్‌లోని సమస్త వంశావళులతోనూ ఆయన బంధుత్వం ఉండేది. ఈ వంశాలలో ఆయన ఉత్తమ సహచరులూ ఉన్నారు, దుష్టులయిన శత్రువులూ ఉన్నారు. అలాంటప్పుడు ఈ బంధువులందరిలో కేవలం బనీ అబ్దుల్ ముత్తలిబ్‌ని మటుకే తన బంధువులుగా పరిగణించి ఈ ప్రేమానురాగాల కోరికను కేవలం వారి వరకే పరిమితం చేయడం ప్రవక్తశ్రీ (స)కి ఎలా సాధ్యమయ్యేది? మూడవ విషయం, వీటన్నింటి కన్నా ముఖ్యమయింది ఏమిటంటే, ఒక ప్రవక్త ఏ ఉన్నత స్థాయిలో నిల్చొని దైవం వైపునకు పిలుపును ప్రకటిస్తాడో ఆ స్థానం నుండి ఈ మహత్కార్యానికి ప్రతిఫలం కోరుతూ మీరు నా బంధుగణాన్ని ప్రేమించండి అని కోరు కోవడం ఎంత హీనమయిన విషయం. ఉత్తమ అభిరుచి గల ఏ వ్యక్తీ దీన్ని ఊహించనూలేడు. అల్లాహ్ ఇటువంటి మాట తన ప్రవక్తకు బోధించాడన్న విషయం, తిరిగి ప్రవక్త దాన్ని కురైష్ ప్రజల్లో నిలబడి చాటారన్న విషయం ఊహించ వీలవు తుందా? దివ్య ఖుర్‌ఆన్‌లో ప్రవక్తల ఏ గాథలయితే ప్రస్తావించ బడ్డాయో వాటిలో ఒకటి మనం గమనిస్తాము. ఒక ప్రవక్త తరువాత మరో ప్రవక్త ఆవిర్భవిస్తూ, నేను మీ నుండి ఎటువంటి ప్రతిఫలాన్నీ కోరడం లేదు, నా ప్రతిఫలమయితే సకల లోక ప్రభువు అల్లాహ్ వద్ద నుండి అని తన జాతి నుద్దేశించి ప్రకటిస్తూ ఉంటాడు. (యూనుస్ : 72 హూద్ : 29, 51 అష్ షు'అరా : 109, 127, 145, 164, 180). యాసీన్ సూరాలో ప్రవక్త సత్యతను పరీక్షించే ప్రమాణంగా పేర్కొన్న విషయం ఆయన తన సందేశంపట్ల నిస్వార్థపరుడయి ఉంటాడన్నది (ఆయత్: 21). స్వయంగా ప్రవక్త మహనీయుల నోట పవిత్ర ఖుర్‌ఆన్‌లో మాటిమాటికీ ఈ విషయం ప్రకటిం చడం జరిగింది–నేను మీ నుండి ఎటువంటి ప్రతిఫలాన్నీ కాంక్షించడం లేదు (అల్ అన్ ఆమ్:90 యూసుఫ్: 104 అల్ మూ'మినూన్: 72; అల్ ఫుర్‌కాన్: 57; సబా: 47; సాద్:86; అత్ తూర్:40; అల్ కలమ్:46) ఇదంతా ఇలా ఉండగా ఇక, నేను అల్లాహ్ వైపునకు పిలిచే పనికి మీరు నా బంధుగణాన్ని ప్రేమించండి అని పలికే సందర్భమేమిటీ? ఈ ప్రసంగ సంబోధితులు విశ్వాసులు కారు, తిరస్కారులు. అలాంటప్పుడు ఈ విషయం మరింతగా అసందర్భమని పిస్తుంది. పైనుండి ప్రసంగం అంతటా వారినే సంబోధించడం జరుగుతోంది. ముందు కూడా సంబోధితులు వారే. ఈ వచన క్రమంలో వ్యతిరేకుల నుండి ఏ విధమయిన ప్రతిఫలాన్న యినా కాంక్షించే ప్రశ్నే ఏముందనీ? ఒక వ్యక్తి తమకోసం నిర్వర్తించిన ఏదయినా ఒక కార్యానికి తమ దృష్టిలో ఏదయినా విలువ ఉంటే, అప్పుడు వారి నుండి ప్రతిఫలాన్ని కాంక్షించడం జరుగుతుంది. ప్రవక్తశ్రీ (స) చేస్తున్న ఈ పనికి తిరస్కారులు ఏమయినా విలువనిస్తున్నారా, నేను మీకు అందజేస్తున్న ఈ సేవలకుగాను మీరు నా బంధుగణంతో ప్రేమగా వ్యవహరిం చండి అని వారిని ఆయన కోరడానికి? వారయితే దాన్ని తమ పట్ల నేరంగా పరిగణిస్తున్నారాయె, ఆ కారణంగా వారు ఆయన రక్తపిపాసులయిపోయారు కూడా.

42. అంటే, తెలిసీ, అర్థం చేసుకునీ అవిధేయత వహించే అపరాధులకు భిన్నంగా సత్కార్యానికి సదా యత్నిస్తూ ఉండే దాసుల పట్ల పరమ ప్రభువు వ్యవహారం ఇలా ఉంటుంది: (1) తమ వంతుగా వారు ఏ మేరకు సదాచారులు అవ్వాలని కృషిచేస్తూ ఉంటారో అల్లాహ్ వారిని అంతకుమించిన సదాచారులుగా రూపొందిస్తాడు. (2) వారి కృషిలో మిగిలి పోయే కొరతల పట్లనూ, లేదా సదాచారులు అవ్వాలన్న ప్రయత్నం జరుగుతున్నప్పటికీ వారివల్ల ఏవయినా తప్పిదాలు జరిగినట్లయితే అల్లాహ్ వాటిపట్లనూ చూపోపు వహిస్తాడు. (3) వారు తీసుకువచ్చే కొంత సదాచార సంపత్తికే అల్లాహ్ విలువనిస్తాడు, వారికి మరింత అధిక ప్రతిఫలాన్ని ప్రసాది స్తాడు.

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడు అల్లాహ్ పేరుతో

# సహీహ్ బుఖారీ (5వ సంపుటం)

ఉర్దూ అనువాదం: అల్లామా వహీదుజ్జమాఁ (ర.అలై)
తెలుగు అనువాదం : ముహమ్మద్ అజీజుర్రహ్మాన్

كِتَابُ فَضَائِلِ أَصْحَابِ النَّبِيِّ ﷺ
3. ప్రవక్త ప్రియ సహచరుల (రజిఅల్లాహు అన్హుమ్) గొప్పదనం

## అధ్యాయం : 8

## మహనీయ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్(రజి) మహిమోన్నతులు

“ఎవరయితే బీరె రూమా (బావి)ని కొనుగోలు చేసి ప్రజలకు అంకితం చేస్తాడో అతనికి స్వర్గం లభిస్తుంది” అని దైవప్రవక్త(సఅసం) చెప్పినప్పుడు, మహనీయ ఉస్మాన్(రజి) దానిని కొనుగోలు చేసి ప్రజలందరికీ ఉపయోగపడేలా అంకితం చేశారు.

“ఎవరయితే జైషె ఉస్రాకు (తబూక్ యుద్ధంలో పాల్గొన్న సైనికులకు) సామగ్రిని సమకూరుస్తారో వారికి స్వర్గం లభిస్తుంది” అని దైవప్రవక్త(స) ప్రకటించినప్పుడు, హజ్రత్ ఉస్మాన్(రజి) ఆ ఏర్పాటు చేశారు.[1]

**339)** మహనీయ అబూ మూసా(రజి) కథనం: ప్రవక్త మహనీయులు (సఅసమ్) ఒక తోటలోనికి ప్రవేశించారు. తోట ద్వారం వద్ద కాపలాగా ఉండమని నన్ను ఆదేశించారు. తరువాత ఒక వ్యక్తి వచ్చి లోనికి ప్రవేశించేందుకు అనుమతి కోరారు. “అతనికి అనుమతిని ఇవ్వు. స్వర్గలోక శుభవార్తను కూడా అతనికి వినిపించు” అని దైవప్రవక్త(స) ఆదేశించారు. ఆయన హజ్రత్ అబూబక్ర్(రజి). తరువాత మరో వ్యక్తి వచ్చి, లోనికి వచ్చేందుకు అనుమతి కోరారు. “అతనికి కూడా అనుమతిని ఇవ్వు. స్వర్గ శుభవార్త కూడా వినిపించు” అని దైవప్రవక్త(స) సెలవిచ్చారు. ఆ రెండవ వ్యక్తి హజ్రత్ ఉమర్(రజి). తరువాత మూడవ వ్యక్తి వచ్చి అనుమతి కోరినప్పుడు దైవప్రవక్త(స) కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా ఉండి, ఆ తరువాత ఇలా సెలవిచ్చారు: “అతనికి కూడా అనుమతి ఇవ్వు. ప్రపంచంలో ఒక పరీక్షను ఎదుర్కొన్న మీదట స్వర్గం లభిస్తుందన్న శుభవార్తను అతనికి వినిపించు”.

అయితే ఆసిమ్ ఉల్లేఖనంలో అదనంగా ఈ పలుకులు కూడా ఉన్నాయి : “ప్రవక్త మహనీయులు(సఅసమ్) ఆ సమయంలో నీరు ఉన్నచోట (బావి దగ్గర) కూర్చుని ఉన్నారు. ఆయన(స) గారి రెండు మోకాళ్ళు లేదా ఒక మోకాలు ఆచ్ఛాదన లేకుండా ఉన్నాయి. అయితే ఉస్మాన్(రజి) రాగానే ఆయన(స) తన మోకాళ్ళపై వస్త్రం కప్పుకున్నారు.

8-1. హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్(రజి) దైవప్రవక్త(స) అల్లుడు కూడా. ఆయన గురించి హజ్రత్ అలీ (రజి) ఇలా అన్నారు: “ఉస్మాన్‌ను నింగినున్న వారు **‘జున్నూరైన్’** అంటారు. ఆయన వివాహ బంధంలో తప్ప మరెవరి వివాహ బంధంలో కూడా దైవసందేశహరుని ఇద్దరు కుమార్తెలు చేరలేదు.” దైవ ప్రవక్త(స) ఆయన్ని ఎంతగానో ప్రేమించేవారు. “ఒకవేళ నా దగ్గర మరో కుమార్తె ఉంటే, ఆమెను కూడా నీకిచ్చి పెండ్లి చేసేవాణ్ణి” అని చెప్పారాయన(స).

**‘జైషె ఉస్రా’** హదీసును ఇమామ్ బుఖారీ(రహ్మ) స్వయంగా యుద్ధాల ప్రకరణంలో వసల్ చేశారు. హజ్రత్ ఉస్మాన్(రజి) తబూక్ యుద్ధం కొరకు వెయ్యి బంగారు నాణేలను దైవ ప్రవక్త(స)కు విరాళంగా ఇచ్చారు. ఆయన (స) వాటిని ఎంచుతూ, “ఇక మీదట ఉస్మాన్(రజి) ఆచరణ ఎలా ఉన్నా అతనికి నష్టం వాటిల్లదు” అని చెప్పారు. ఆ యుద్ధం కొరకు హజ్రత్ ఉస్మాన్ 950 ఒంటెల్ని, 50 గుర్రాలను కూడా ఇచ్చారు. అలాంటి త్యాగధనులైన సహాబీల గురించి మాట్లాడేటప్పుడు కూడా కొందరు సంకుచిత మనస్కులు, నోటికొచ్చినట్లు వాగుతూ ఉంటారు. కడు శోచనీయం!



దైవాజ్ఞ రాగానే

# మదీనా వీధుల్లో మద్యం ఏరులై పారిన వేళ...

**- ముహమ్మద్ అజీజుర్రహ్మాన్**

**మద్యపానం నిషేధాజ్ఞలు** అంచెల వారీగా అవతరించాయి. దానినిబట్టి ఆ కాలంలో అరేబియాలో మద్య సేవనం ఎంతగా ప్రసిద్ధమై ఉండేదో ఊహించవచ్చు. మద్య నిషేధం అనే మాటను ప్రజలు జీర్ణించుకునే స్థితిలో లేరు. అందుకే మొదట్లో మద్యం వల్ల కలిగే అనర్థాలను గురించి సంకేతప్రాయంగా మాత్రమే చెప్పటం జరిగింది.

అబూ దావూద్‌లోని పానీయాల ప్రకరణంలో వచ్చిన ఉల్లేఖనం ప్రకారం మద్యపానం వారింపు గురించి ఆదేశం వచ్చినప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) ఇలా అన్నారు :

"దేవా! మద్యపానం గురించి మాకు చాలా స్పష్టంగా సూచించు."

దానిపై ఈ ఆయత్ అవతరించింది –

> **"(ప్రవక్తా!) జనులు నిన్ను సారాయి, జూదం గురించి అడుగు తున్నారు. నీవు వారికి చెప్పు : "ఈ రెండింటిలోనూ పెద్ద పాపం ఉంది. ప్రజలకు (వీటిలో) కొన్ని లాభాలు ఉన్నప్పటికీ వీటి పాపం వీటి లాభాలకన్నా పెద్దది."(అల్ బఖరహ్ : 219)**

ఈ ఆయత్ అవతరించిన తరువాత కూడా ప్రజలు సారాయి త్రాగటం, త్రాగించటం మానుకోలేదు. కడకు ఒకరోజు ఒక సహాబీ హజ్రత్ అలీ (రజి)ని, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి)ని విందుకు ఆహ్వానించారు. భోజనానికి ముందు సారాయి సర్వ్ చేయబడింది. అంతలో మగ్రిబ్ నమాజ్ వేళ అయింది. ఒక సహాబీ నమాజ్‌కు సారథ్యం వహించారు. ఆయన **"ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్"** సూరాను సారాయి మత్తులో చదవవలసిన విధంగా కాకుండా మరో విధంగా చదివారు. దాని అర్థమే తిరగబడింది. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది:

> **"మీరేమంటున్నారో మీకు అర్థమయ్యే స్థితిలో లేనప్పుడు మీరు నమాజ్ దరిదాపులకు కూడా వెళ్ళకండి."**
>
> ***(అన్ నిసా : 43)***

ఆ తర్వాత నమాజ్ వేళ అయినప్పుడు ప్రకటన చేసే వాడొకడు, 'మత్తులో ఉన్నవారు నమాజ్‌లో పాల్గొనకండి' అని ప్రకటన చేశాడు.

కాని అప్పటికీ నిషేధాజ్ఞ ఇంకా జారీ అవలేదు. అందువల్ల నమాజ్ వేళల్ని మినహాయించి వేరే సమయాలలో జనులు తాగుతూ ఉండేవారు. హజ్రత్ ఉమర్ (రజి) మళ్ళీ దుఆ చేశారు. యాదృచ్ఛికంగా ఆ రోజుల్లోనే కొంతమంది అన్సార్లు హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్(రజి)ను భోజనానికి ఆహ్వానించారు. షరా మామూలుగా భోజనానికి ముందు సారాయి ఇవ్వబడింది. ఆయన బాగా తాగి, వల్లు మరచిన స్థితిలో, "ఎంతయినా

ముహాజిర్లు ముహాజిర్లే. వారు అన్సార్లకన్నా ఉత్తములు" అని ఏదేదో చెప్పేశారు. అన్సార్లకు కోపం వచ్చింది. మాటా మాటా పెరిగింది. వ్యవహారం తన్నుకోవటం వరకూ వచ్చింది. దానిపై ఈ ఆజ్ఞ అవతరించింది *(సహీహ్ ముస్లిం-ఫజాయెలె సాద్ వఖ్ఖాస్- రజి):*

> **"విశ్వాసులారా! సారాయి, జూదం, దైవేతర మందిరాలు, పాచికల ద్వారా జోస్యం – ఇవన్నీ అసహ్యకరమైన షైతానీ పనులు. వాటిని విసర్జించండి. మీకు సాఫల్యభాగ్యం కలిగే అవకాశం ఉంది." *(అల్ మాయిదా : 90)***

ఈ ఆయత్ అవతరించిన తర్వాత మద్యపానం పూర్తిగా నిషేధించబడింది. ఆ సమయంలో అబూ ఉబైదా (రజి), సయ్యదుల్ ఖుర్రా అయిన ఉబై బిన్ కాబ్(రజి)లు అబూ తల్హా(రజి) ఇంట్లో అతిథులుగా ఉన్నారు. మద్యం సమర్పించబడింది. హజ్రత్ అనస్ (రజి) అతిథులకు సారాయి పెగ్గులు అందజేసే సేవలో ఉన్నారు. సహీహ్ బుఖారీ పానీయాల ప్రకరణంలో హజ్రత్ అనస్ (రజి) స్వయంగా ఇలా అంటున్నారు :

> **"నేను అబూ ఉబైదా(రజి), ఉబై బిన్ కాబ్(రజి)లకు సారాయి త్రాపుతుండగా, ఒక వ్యక్తి వచ్చి 'మద్యపానం నిషేధించబడింది' అని చెప్పాడు."**

హాఫిజ్ ఇబ్నె హజర్ (రహ్మ) ఈ హదీసుకు టీకాగా సహీహ్ ముస్లిం తదితర హదీసు గ్రంథాల ఆధారంగా ఏమని వ్రాశారంటే, ఆ సమావేశంలో పదకొండు మంది మహనీయులు పాల్గొన్నారు. వారిలో హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి) కూడా ఒకరు. గమనార్హమైన విషయం ఏమిటంటే తరతరాలుగా మద్యపానం వారికి అలవాటు. ఆ క్షణంలో కూడా వారు మద్యం మత్తులో తూలుతూ ఉన్నారు. అయితే దైవప్రవక్త (స) మద్య సేవనాన్ని నిషేధించారన్న ప్రకటనను వినగానే, ఎప్పటి నుంచి? ఏమిటి? అనే ప్రశ్నలేమీ వేయకుండా అప్పటికప్పుడే సారాయి పాత్రలను పగులగొట్టేశారు. ఒక్క అబూ తల్హా (రజి) ఇంటి పరిస్థితి కాదిది, మొత్తం మదీనాలోని వీధుల్లో మద్యం ఏరులై పారింది. బుఖారీలోని దౌర్జన్యాల ప్రకరణంలో ఇలా ఉంది:

"మదీనాలోని వీధుల్లో మద్యం కాలువల్లా ప్రవహిస్తూ పోయింది." ఈ నదీ ప్రవాహాన్నిబట్టి ఆనాడు అరేబియాలో మద్యం ఎంతగా సేవించబడేదో ఊహించవచ్చు.

## జూదం

మద్యపానంతో పాటు జూదం కూడా అక్కడ సర్వసామాన్యం అయి ఉండేది. మరి చూడబోతే వారి సంపదకు మూలాధారం ఒంటెల కొన్ని మందలే. కాని వారు ఆ ఒంటెలపైనే జూదమాడేవారు.

వారు ఒంటెను కోసి దాని మాంసాన్ని పది భాగాలుగా చేసేవారు. ఆ పది భాగాలపై పాచికల ద్వారా బాణాలు తీసేవారు. ప్రతి బాణానికి ఒక పేరుండేది. ఆ పేర్ల మీద ఒంటె మాంసపు భాగాలను నిర్ధారించేవారు. జూదమాడుతున్నప్పుడు ఆ బాణాలను ఒక సంచిలోవేసి, న్యాయవర్తనుడైన ఒక వ్యక్తి చేతికి ఇచ్చేవారు. అతను ఆ బాణాలను క్రిందా మీదా చేసి – కలిపి – ఒక్కో వ్యక్తి పేరున తీసేవాడు. ఎవరి పేరున బాణం వస్తుందో అతను గెలిచినట్లు, తన పేరు రానివాడు ఓడిపోయినట్లు లెక్క. గెలిచినవారు తమ వాటా క్రింద వచ్చిన మాంసపు భాగాలను బంధుమిత్రులకు, పేదలకు పంచిపెట్టేవారు. ఇది వారి దాతృత్వ స్వభావానికి చిహ్నంగా పరిగణించబడేది. అందువల్ల ఎవరయినా జూదంలో పాల్గొనని వారిని పిసినారులుగా, పనికిరాని చవటలుగా భావించేవారు. అజ్ఞానకాలపు ఒక కవి తన భార్యకు ఈ విధంగా వసీయతు చేశాడు –

> **"నేను గనక అంతమైపోతే నీవు నిస్సహాయుణ్ణి, బలహీనుణ్ణి, జూదంలో పాల్గొనని, ప్రయాణంలో తన వారి నుండి వేరై ఉండేవాణ్ణి వివాహమాడకు."**

ఈ జూదం వారి ఆర్థిక వ్యవస్థను పీల్చి పిప్పిచేసేసింది. ఆఖరికి వారు డబ్బు లేనప్పుడు తమ భార్యాబిడ్డలపై కూడా పందెం కాయడానికి వెనుకాడలేదు. సాధారణంగా తప్పతాగిన స్థితిలో ఇలాంటి పందాలు వేసుకునేవారు. కడకు గలాటాతో, కొట్లాటలతో అవి ముగిసేవి.

## వడ్డీ

అరేబియాలో వడ్డీ తినటం సర్వసామాన్యమై ఉండేది. వర్తకులంతా వడ్డీ లావాదేవీలు జరిపేవారు. ఖురైషు నాయకుడైన అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ (ఈయన దైవప్రవక్త పెత్తండ్రి కూడా) వర్తక సామ్రాజ్యం అరేబియాలో ఆనాడు బాగా విస్తరించి ఉండేది. కాని వడ్డీ వ్యాపారంలో ఆయన ఆరితేరినవారు. అందుకే అంతిమ హజ్జ్ యాత్ర సందర్భంగా మహాప్రవక్త (స) వడ్డీని నిషేధించినప్పుడు, అన్నిటికన్నా ముందు అబ్బాస్‌కు రావలసిన వడ్డీ సొమ్మునే అధర్మంగా ఖరారు చేశారు. ఆనాడు హజ్రత్ ఉస్మాన్ (రజి), హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) వడ్డీపై రుణాలిచ్చేవారు. తాయఫ్‌లో మస్ఊద్ సఖఫీ అనే ప్రఖ్యాత ధనికుడుండేవాడు. అతని సోదరులు అబ్దె యాలైల్, హబీబ్ బిన్ రబీయ కూడా ధనికులే. బనీ ముగీరా తెగవారు వీరి ద్వారానే వడ్డీ లావాదేవీలు జరిపేవారు. తాయఫ్ జయించబడిన తరువాత ఈ అన్నదమ్ములంతా – ఇస్లాం స్వీకరించిన పిదప

– వడ్డీ సొమ్మును చెల్లించమని బనీ ముగీరాను కోరారు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది –

**"ఓ విశ్వాసులారా! మీరు గనక నిజమైన విశ్వాసులైతే అల్లాహ్‌కు భయపడండి. ఇప్పటికీ మిగిలివున్న (జనులు మీకు బాకీపడి ఉన్న) వడ్డీని విడిచిపెట్టండి."** *(అల్ బఖరహ్ : 278)*

అదీగాక తాయఫ్ పట్టణం సస్యశ్యామలమైనది. అక్కడి ప్రజలు వడ్డీపై అరబ్బులకు అప్పులు ఇచ్చేవారు. అందువల్ల దైవప్రవక్త (స) వారితో ఒడంబడిక చేసుకున్నప్పుడు, ఆ ఒడంబడికలోని షరతుల్లో ముఖ్యమైనది "ఇక మీదట వారు వడ్డీ వ్యాపారం చేయకూడదు" అనేది ఒకటి (ఫుతూహుల్ బల్దాన్ బలాజరి – తాయఫ్ విజయం). అలాగే యమన్‌కు చెందిన నజరానీ వర్తకులు కూడా వడ్డీ వ్యాపారం చేసేవారు. వారికీ ఇదే షరతు విధించబడింది *(అబూ దావూద్ – కితాబుల్ అమారాత్).*

వడ్డీ లావాదేవీల సాధారణ పద్ధతి ఎలా ఉండేదంటే వారు ఒక నిర్ణీత వడ్డీ రేటుపై రుణాలిచ్చేవారు. రుణం చెల్లించడానికి ఒక గడువును నిర్ధారించేవారు. గడువు ముగియగానే రుణగ్రస్తుల వద్దకు వెళ్ళి రుణం చెల్లించమని నిలదీసేవారు. చెల్లిస్తే సరి. ఒకవేళ రుణగ్రహీత రుణం చెల్లించలేని స్థితిలో ఉంటే గడువు పెంచేవారు. కాని వడ్డీ రేటును పెంచేవారు. ఇంతకన్నా దారుణమైన మరో పద్ధతి ఏమిటంటే వడ్డీపై చక్రవడ్డీ విధించేవారు. ఆ విధంగా పుచ్చుకున్న రుణం పెరిగి నాల్గింతలు, ఐదింతలయ్యేది. కడకు రుణగ్రహీత ఆస్తి అంతా వడ్డీ చెల్లించడానికే సరిపోయేది. సాధారణంగా పేద అరబ్బులు, రైతులు ఈ వడ్డీ భారానికి ప్రభావితులయ్యేవారు. ముఖ్యంగా వీరు యూదుల కబంధహస్తాలలో నలిగిపోతూ ఉండేవారు. ఈ వడ్డీ విధానాన్ని నివారించడానికే దివ్యఖుర్ఆన్‌లోని ఈ ఆయత్ అవతరించింది–

**"విశ్వాసులారా! వడ్డీని తినకండి. (వడ్డీ మీద చక్రవడ్డీని వడ్డించి) మీరు దానిని ఎన్నో రెట్లు పెంచేస్తారు. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. తద్వారానే మీరు సాఫల్యం పొందుతారు."** *(ఆలి ఇమ్రాన్ : 130)*

వడ్డీ కాకుండా రుణానికి ఇతరత్రా పద్ధతులు కూడా దోపిడీకి దారి తీశాయి. రుణగ్రహీత రుణదాత వద్ద వస్తువును తాకట్టు పెట్టేవాడు. ఒకవేళ రుణగ్రహీత నిర్ధారిత గడువులోపల తాకట్టు పెట్టిన వస్తువును విడిపించుకోకపోతే రుణదాత ఆ వస్తువుకు యజమాని అయిపోయేవాడు. తాకట్టు పెట్టడానికి బంగారు నగలు, విలువైన వస్తువులు లేకపోతే ఆలుబిడ్డలను కూడా తాకట్టుపెట్టేవారు.

## లూటీలు, దారిదోపిడీలు

ఆనాడు అరేబియాలో లూటీలు, దారి దోపిడీలు షరా మామూలుగా ఉండేవి. కొన్ని తెగలకు చెందిన ముఠాలు ఈ దోపిడీలను తమ ప్రధాన వృత్తిగా చేసుకున్నారు. అలాంటి వారిని "లుసూస్" గా వ్యవహరించేవారు. అరేబియాలోని 'తై' తెగవారు ఈ దారి దోపిడీలలో ఆరితేరినవారు.

ఈ దోపిడీ ముఠాలు ఊరి వెలుపల అడవుల్లో, ఎడారుల్లో, పర్వత గుహలలో నివసించేవారు. దారిలో రాకపోకలు సాగించే ప్రయాణీకులను, వర్తక బిడారులను దోచుకోవటం వీళ్ళ దినచర్య. ఈ బందిపోటు వ్యవస్థను నిర్మూలించాలంటే పటిష్ఠమైన ప్రభుత్వం ఉండాలి. కాని అలనాడు అరేబియాలో అదే లేదు. తై తెగకు చెందిన క్రైస్తవ నాయకుడు అదీ బిన్ హాతిమ్ ముస్లింగా ధర్మపరివర్తన చెంది, మహాప్రవక్త (స)ను కలుసుకోవడానికి వచ్చినప్పుడు, "చూడు అదీ! త్వరలోనే ఒక రోజు రానున్నది. అప్పుడు పరదాలో ఉన్న ఒక ఒంటరి మహిళ 'హీరా' నుండి 'హజర్‌మోత్' వరకు నిర్భయంగా ప్రయాణిస్తుంది" అని మహాప్రవక్త (స) భవిష్యవాణి వినిపించినప్పుడు అదీ బిన్ హాతిమ్‌కి ఆశ్చర్యమేసింది. అదేగనక జరిగితే తై తెగకు చెందిన బంది పోటు ముఠాల గతేంకాను? అన్న ఆలోచన ఆయన మదిలో మెదిలింది.

ప్రతి తెగ మరో తెగను దోచుకునే ప్రయత్నంలో ఉండేది. డబ్బు, దస్కం, పశువులతోనే సంతృప్తి చెందక కుటుంబ సభ్యులను కూడా బందీలుగా తీసుకుపోవాలని చూసేవారు. వర్తక బిడారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు లేకుండా దూర ప్రయాణం చేసేవారు కారు. ఒక తెగవారు మరో తెగకు చెందిన మహిళలను, పిల్లలను పట్టుకెళ్ళి ఇతర ప్రదేశాలలో అమ్మేవారు. పశువులను తోలుకుని వెళ్ళి వేరే సంతల్లో అమ్ముకునేవారు. తెల్లవారు జాము ఈ దోపిడీకి అనువైన సమయంగా భావించబడేది. ఎందుకంటే రాత్రంతా సుదీర్ఘ ప్రయాణం చేసిన వర్తక బిడారులు రాత్రి చివరి జామున నిద్రించేవి.

హజ్జ్ మాసాలలో (3 నెలలు) మాత్రం వారు ఈ దోపిడీకి దూరంగా ఉండేవారు. అంతకన్నా ఎక్కువ కాలం ఓపిక పట్టడం వారివల్ల అయ్యేది కాదు. ఒక తెగ మరొక తెగ వారి సిరిసంపదలను కొల్లగొట్టడం, పశువులను తోలుకుపోవటం వారి పరాక్రమ స్వభావానికి చిహ్నంగా భావించేది. ఈ విధంగా రాజ్యంలో దొమ్మీలు, లూటీలు, హత్యలు నిత్యకృత్యంగా ఉండేవి.

*(మౌలానా సయ్యిద్ సులైమాన్ నద్వీ–రహ్మ– విరచితమైన 'సీరతున్నబీ' పుస్తకం 4వ సంపుటం ఆధారంగా)*

**(మిగతా వచ్చే సంచికలో)**


## ‘చరితార్థులు’-2



# నవాబ్ సయ్యద్ గాలిబ్ అలీ తాతారి

### (1810-1863)

**26**




ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామ నాయకుల పిలుపుకు క్రియాశీలకంగా స్పందిస్తూ ఆంగ్లేయులను తరిమిగొట్టడానికి సాగిన కృషిలో భాగం పంచుకున్న యోధులు నవాబ్ సయ్యద్ గాలిబ్ అలీ తాతారి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బరెలీ జిల్లా సెంథాల్ ప్రాంతంలో 1810 మార్చి 21న జన్మించారు. ఆయన తల్లి సయ్యద్ మజీదున్నీసా బేగం, తండ్రి సయ్యద్ మునీర్ అలీ. నవాబ్ గాలిబ్ అలీ పూర్వీకులు సయ్యద్ జలాలుద్దీన్ లాడ్ బారహ్ మొగల్ పాదుషా అక్బర్‌కు మాల్వా యుద్ధంలో సహకరించినందుకు 1559లో ఐదు పరగణాల ప్రాంతానికి జాగీర్దారుగా ప్రకటించగా అప్పటినుండి ఆ పరగణాకు గాలిబ్ అలీ పూర్వీకులు నవాబులయ్యారు. 1857లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ శంఖారావాన్ని పూరించిన రోహిల్ ఖండ్ అధినేత ఖాన్ బహదూర్ ఖాన్ పిలుపుకు తక్షణమే సానుకూలంగా స్పందిస్తూ నవాబ్ సయ్యద్ గాలిబ్ సాహెబ్ తన సైన్యాన్ని తన సైనిక యోధుడైన కేంకరణ్ యాదవ్ నాయకత్వంలో ఈస్ట్ ఇండియా కంపెనీ బలగాలను ఎదుర్కొనడానికి పంపారు. ఈ పోరులో ఖాన్ బహదూర్ ఖాన్ విజయం సాధించి సుమారు ఒక ఏడాదిపాటు స్వదేశీ పాలనను సాగించారు. ఈ సందర్భంగా 1857 జూన్ రెండున జరిగిన విజయోత్సవాల సందర్భంగా నవాబ్ సయ్యద్ గాలిబ్ అలీని రోహిల్ ఖండ్ అధినేత ఖాన్ బహదూర్ ఖాన్ ఘనంగా సత్కరించారు. ఆంగ్లేయుల మీద పోరాడుతున్న స్వాతంత్ర్య సమరయోధుల నాయకులకు తన పరగణా అయినటువంటి బరెలిలో అన్ని సౌకర్యాలతో సయ్యద్ గాలిబ్ అలీ ఆశ్రయం కల్పించారు. ఢిల్లీలో బహదూర్ షా జఫర్ నేతృత్వంలో సాగిన పోరాటంలో తుది విజయం సాధించిన ఆంగ్లేయ సైన్యాధిపతులు తమ భారీ బలగాలతో రోహిల్ ఖండ్ మీద విరుచుకపడి ఖాన్ బహదూర్ ఖాన్‌ను ఆయన అనుయాయులను నిర్బంధించారు. చివరకు బరెలిలో ఉన్న పోరాటయోధులను నిర్బంధించిన కంపెనీ ప్రభుత్వం విచారణ జరిపి సయ్యద్ గాలిబ్ అలీ సేనా నాయకుడు కేన్‌కరణ్ యాదవ్, ఆయన అనుచరుడు భోలే బేల్దార్‌లకు ఉరిశిక్ష ప్రకటించింది. ఆ శిక్షను 1860 మార్చి 24న అమలువర్చింది. స్వాతంత్ర్య సమరయోధుల పక్షాన పోరు సాగించినందుకు, సమరయోధులకు ఆశ్రయం కల్పించి ఆదుకున్నందుకు ఆగ్రహించిన కంపెనీ ప్రభుత్వం ఆ తరువాత నవాబ్ సయ్యద్ గాలిబ్ అలీని నిర్బంధించింది. ప్రస్తుత బరేలి జిల్లా సెంథాల్ లోని ఒక తోటలో నవాబ్ అలీ చర్యల మీద విచారణ జరిపింది. ఆయన జాగీరును హస్తగతం చేసుకుని, భారీ జరిమానాను విధించింది. ఆ తరువాత ఆస్తిపాస్తులను జప్తుచేసి ఆయనను పూర్తిగా గృహ నిర్బంధానికి గురిచేసింది. ఆ భయానక నిర్బంధంలో మగ్గిపోయిన నవాబ్ సయ్యద్ గాలిబ్ అలీ తాతారి చివరికంటా స్వేచ్ఛా-స్వాతంత్ర్యాల కలలు గంటూ 1863 అక్టోబర్ 18న అంతిమశ్వాస విడిచారు. ✤




**9440241727**


బ్రిటిష్ పాలనను, దోపిడీని ఎదిరించిన భారతీయుల చరిత్రలో ప్రజల సమైక్యతే ప్రత్యేక లక్షణమని నిరూపించడం ధ్యేయంగా భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ముస్లిం అమర వీరుల గురించి చరిత్రకారుడు, బహుగ్రంథకర్త **సయ్యద్ నశీర్ అహమ్మద్** రూపొందించిన ఆల్బమ్ ‘చరితార్థులు’ - 2 (తెలుగు) THE IMMORTALS- 2 (ఇంగ్లీషు) నుండి గీటురాయి పాఠకుల కోసం ప్రత్యేకం

# నమాజ్ ఔన్నత్యం - ఔచిత్యం

- సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ



“నిశ్చయంగా నమాజును నిర్ధారిత వేళల్లో చేయడం విశ్వాసులకు విధిగా చేయబడింది”. (దివ్య ఖుర్ఆన్-4: 103)

## నమాజు ఆదేశం

సలాత్- లేదా నమాజు అత్యంత ప్రాచీనమయిన ఆరాధన. ప్రవక్త ఇస్మాయిల్(అ) గారి గురించి తెలియజేస్తూ అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: “అతను తన కుటుంబీకులకు నమాజు గురించి, జకాత్ గురించి ఆదేశిస్తూ ఉండేవాడు. అతను తన ప్రభువు సన్నిధిలో ప్రియతముడు” (మర్యం: 55)

దైవప్రవక్త ముహమ్మద్(స) వారికి దైవదౌత్యం అనుగ్రహించబడినప్పుడు (మేరాజ్‌కి పూర్వం వరకు) అయన ప్రతి ఉదయం రెండు రకాతులు, ప్రతి సంధ్యా సమయం రెండు రకాతులు చేసేవారు. అల్లాహ్, ప్రవక్త(స) వారినుద్దేశించి ఇచ్చిన ఆదేశ సారాంశం ఇదేనని కొందరు వ్యాఖ్యానించారు.

> **“నువ్వు నీ పొరపాట్ల క్షమాపణకై వేడుకుంటూ ఉండు. సాయం సమయంలోనూ, ప్రభాత సమయంలోనూ నీ ప్రభువు పవిత్రతను కొనియాడుతూ, స్తోత్రం చేస్తూ ఉండు.” (గాఫిర్: 55)**

**సలాత్ :** అంటే భాషాపరంగా దుఆ (ప్రార్థన) అని అర్థం.

**సలాత్ :** షరీయతు పరిభాషలో కొన్ని ప్రత్యేకమైన క్రియలు, మాటలు. అవి తక్బీర్ (అల్లాహు అక్బర్)తో మొదలయి తస్లీమ్ (అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహ్)తో పూర్తవుతాయి. సలాత్ నామకరణానికి కారణం అందులో అత్యధిక శాతం వేడుకోలు ఉండటమే.

**ఫర్జ్ నమాజులు :** ప్రతి ముస్లింపై దైవంచే విధి గావించబడిన ఫర్జ్ నమాజులు. అవి: ఫజ్ర్, జుహ్ర్, అస్ర్, మగ్రిబ్, ఇషా.

## శాస్త్ర ప్రమాణం

ప్రవక్త(స) వారిని ఏ రాత్రయితే మస్జిదె హరామ్ నుంచి మస్జిదె అఖ్సా వరకు ఇస్రా చేయించి, అక్కడి నుండి ఆకాశాలపైకి మేరాజ్ కోసం తీసుకెళ్ళడం జరిగిందో అదే రాత్రి అయిదు పూటల ఫర్జ్ నమాజులు విధించబడ్డాయి. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: “కనుక మీరు పొద్దుగూకినప్పుడు, తెల్లవారినప్పుడు అల్లాహ్ పవిత్రతను కొనియాడండి. భూమ్యాకాశాలలో సమస్త స్తోత్రాలకు అర్హుడు ఆయన మాత్రమే. సాయం సమయాన, మధ్యాహ్న సమయాన కూడా అల్లాహ్ పవిత్రతను కొనియాడండి” (రూమ్: 17,18)

‘తనపై ఏ కార్యాలు విధి?’ అని అడిగిన పల్లెవాసిని ఉద్దేశించి దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు: “రేయింబవళ్ళలో అయిదు

పూటల నమాజు''. అది విన్న పల్లెవాసి ఇవి తప్ప ఇంకేమయినా ఉన్నాయా? అని తిరిగి ప్రశ్నించాడు. అప్పుడు దైవప్రవక్త(స): 'లేవు. అయితే నఫిల్ ఆరాధనలు నువ్వు చేసుకుంటే తప్ప' అని బదులిచ్చారు. (బుఖారి 46, ముస్లిం 11)

## నమాజ్ ఆదేశ పరమార్థం

1) మనిషికి అతని జీవితంలోని అసలు లక్ష్యాన్ని ఎరుకపర్చడం.

2) సకల విషయాల కారకుడు అల్లాహ్ మాత్రమేనని, సహాయం చేయడం, అనుగ్రహించడం, మేలు చేకూర్చడం, బ్రతికించడం, చంపడం, ఆయన ఒక్కడికి మాత్రమే సాధ్యమన్న విషయాన్ని నమాజీకి గుర్తు చేయడం.

3) నమాజు ద్వారా అతని వల్ల జరిగిన పాపాలను ప్రక్షాళనం గావించుకునే సదవకాశం లభిస్తుంది.

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్(ర) గారి కథనం : దైవప్రవక్త(స) ఇలా సెలవిచ్చారు: "అయిదు పూటల నమాజు ఉపమానం ఎలాంటిదంటే, మీలోని ఓ వ్యక్తి వాకిలి ముందు స్వచ్ఛమయిన మంచి నీటి కాలువ ప్రవహిస్తూ ఉంది. అతను ఆ కాలువలో రోజుకి అయిదుసార్లు స్నానం చేస్తున్నాడు. అప్పుడు అతని శరీరం మీద ఎలాంటి మైల అయినా ఉండగలదా?'' (ముస్లిం 668) అబూ హురైరా(ర) గారి వేరొక ఉల్లేఖనంలో "అటువంటిదే నమాజు ఉపమానం. అల్లాహ్ అయిదు పూటల నమాజు ద్వారా పాపాలన్నింటినీ తుడిచివేస్తాడు.'' అని ఉంది. (ముస్లిం 667)

4) ఆత్మకు కావాల్సిన అల్లాహ్ పట్ల విశ్వాసంతో కూడిన ఉపాధి నిరంతరాయంగా దానికి అందుతూ ఉండాలి. ఏ ముస్లిం అయితే నమాజులను క్రమం తప్పకుండా పాటిస్తాడో అతన్ని ఐహిక బాధలు, సమస్యలు బలహీన పర్చజాలవు. అతని ఆత్మ విశ్వాసంలో ఎటువంటి మార్పు రాదు.

## నమాజు ఎవరి మీద విధి?

ప్రాజ్ఞతకు చేరిన బుద్ధిమంతులయిన ప్రతి ముస్లిం స్త్రీ పురుషుని మీద నమాజు విధిగావించబడింది. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ఇంతకీ ఏ విషయం మిమ్మల్ని నరకాగ్నికి తీసుకువచ్చింది అని అపరాధులను ప్రశ్నించడం జరుగుతుంది. వారిలా సమాధానం ఇస్తారు: మేము నమాజు చేసేవారము కాము''. (ముద్దస్సిర్: 42,43)

ప్రాజ్ఞతకు చేరని బాలునిపై నమాజు విధికాదు. అయితే పిల్లోడు ఏడేండ్ల వయసుకు చేరాక అతనికి నమాజును గురించి ఆదేశిస్తూ ఉండాలి. అతను పదేండ్ల వయసుకి చేరాక నమాజును వదిలితే దండించాలి. ఉద్దేశం నమాజు అలవాటు చేయడమే.

దైవప్రవక్త(స) ఇలా ప్రవచించారు: ముగ్గురిపై ఎటువంటి విధి లేదు. 1) పడుకున్న వ్యక్తి నిద్ర మేల్కోనంత వరకు. 2) పిల్లోడు ప్రాజ్ఞతకు చేరనంత వరకు. 3) మతిస్థిమితం లేని వ్యక్తికి మతి స్థిమితం కలగనంత వరకు.'' (అబూదావూద్ 4403)

**ఖజా :** అంటే నమాజు వేళ అయిపోయాక ఆ నమాజుని చేయడం లేదా ఒక రకాతు కూడా చేసేంత సమయం లేకపోవడం.

అన్ని మస్లక్‌ల పండితులు ఈ విషయమయి ఏకీభవించారు. నమాజును వదిలేసిన వ్యక్తి దాని ఖజా చేసుకోవాలి. దాన్ని అతను మరచి వదలినా, తెలిసి వదిలినా, క్రింది వివరణతోపాటు, తగు కారణం వల్ల, మరచిపోవడం వల్ల, నిద్ర వల్ల, నమాజు తప్పిపోతే పాపం కాదు, అతను తక్షణమే ఖజా చేయాల్సిన అవసరమూ లేదు. అయితే ఎలాంటి కారణం లేకుండా కావాలనే నమాజును వదలడం పాపం. ఎంత తొందరగా అయితే అంత తొందరగా ఆ నమాజును పూర్తి చేసుకోవాలి.

అనస్ బిన్ మాలిక్ (ర) కథనం: దైవప్రవక్త(స) ఇలా సెలవిచ్చారు: మీలో ఎవరయినా (నమాజు నుండి) నిద్రపాయినా, లేదా మరుపుకి గురయినా గుర్తు వచ్చినప్పుడు చేసుకోవాలి. ఎందుకంటే అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు: "నీవు నా స్మరణ కోసం నమాజును స్థాపించు'' (ముస్లిం 684)

## నమాజు వల్ల కలిగే లాభాలు

**సాఫల్య పూచీ నమాజు :** దైవప్రవక్త(స) ఇలా అన్నారు: దైవదూత జిబ్రీల్(అ) నా వద్దకు వచ్చి, అల్లాహ్ ఇలా అంటున్నాడని తెలియజేశారు: "నేను నీ సముదాయం మీద అయిదు పూటల నమాజును విధిగావించాను. ఎవరయితే వాటి వేళలు, వుజూ, రుకూ, సజ్దాలతో సహా పూర్తి చేస్తారో వారిని స్వర్గంలో ప్రవేశింపజేస్తానన్న జమానతు నా వద్ద ఉంటుంది. మరెవరయినా వీటిలో ఏదేని విషయంలో జాప్యం చేస్తే, అతని కోసం నా వద్ద ఎటువంటి పూచీలేదు. నేను తలిస్తే అతన్ని శిక్షిస్తాను, నేను తలిస్తే అతన్ని కరుణిస్తాను''. (తబ్రానీ-అల్బానీ-రహ్మా-ధ్రువీకరించారు)

"నిశ్చయంగా ఒక వ్యక్తి నమాజులో ప్రవేశిస్తే అల్లాహ్ అతని వైపు మళ్ళుతాడు. అతను నమాజు నుండి వెనుదిరగనంత వరకూ, ఏదేని చెడు విషయం మాట్లాడనంత వరకూ ఉంటాడు'' అన్నారు ప్రవక్త (స). (ఇబ్నుమాజహ్)

"నిశ్చయంగా దాసుడు నమాజు కోసం నిలబడినప్పుడు అతని పాపాలను తీసుకొచ్చి అతని భుజం, తలపై ఉంచడం జరుగుతుంది. అతను రుకూ, సజ్దా చేసినప్పుడల్లా అవి అతన్నుండి జారి పడతాయి" అన్నారు ప్రవక్త (స) (తబ్రానీ)

"ఈ నమాజులను ఎవరయితే క్రమం తప్పకుండా ఆదేశ, ఆదాబులతోపాటు పాటిస్తారో వారు నిర్లక్ష్యపరుల జాబితాలో చేర్చబడరు. మరెవరయితే ఒక రాత్రిలో 100 ఆయతులు పారాయణం చేస్తారో వారు పూర్తిగా అల్లాహ్‌ను నమ్ముకున్న వారి జాబితాలో చేర్చ బడతారు" అన్నారు ప్రవక్త (స). (హాకిమ్)

"మధ్యలో ఎటువంటి అనవసర క్రియకు పాల్పడకుండా ఒక నమాజును వెంబడించి మరో నమాజును చేయడం అనేది, చేసే వ్యక్తి కర్మల పుస్తకం ఇల్లియ్యీన్‌లో ఉండేలా చేస్తుంది" అన్నారు ప్రవక్త (స). (అబూ దావూద్)

## ప్రథమ ప్రశ్న నమాజు

"ప్రళయ దినాన మొదట దాసుణ్ణి నమాజును గురించే అడగటం జరుగుతుంది. అది గనక సరిగ్గా ఉంటే అతని ఇతర కర్మలు సయితం సరిగ్గా ఉంటాయి. అది గనక పాడయి ఉంటే అతని ఇతర కర్మలు సయితం పాడయి ఉంటాయి" అన్నారు ప్రవక్త (స). (తబ్రానీ)

## పరలోక మోక్షం నమాజు

"ఎవరయితే నమాజును కాపాడుకుంటాడో ప్రళయ దినాన అది అతని కోసం జ్యోతిగా, ప్రమాణ నికషంగా, మోక్షంగా మారుతుంది. మరెవరయితే దాన్ని వృథా గావిస్తాడో అతని కోసం ఎలాంటి జ్యోతి, ప్రమాణం, మోక్షం ఉండదు. అలాంటి వ్యక్తి ప్రళయ దినాన ఖారూన్, ఫిరౌన్, హామాన్, ఉబై బిన్ ఖలఫ్ వంటి దుష్టుల సరసన ఉంటాడు" అన్నారు ప్రవక్త (స). (ముస్నద్ అహ్మద్)

## పూర్తి రాత్రి ప్రార్థన పుణ్యం

"ఎవరయితే ఇషా నమాజును జమాఅత్‌తో చేస్తారో వారు సగం రాత్రి ప్రార్థన చేసినట్లు. మరెవరయితే ఇషా నమాజను జమాఅత్‌తో చేయడంతో పాటు ఫజ్ర్ నమాజును జమాఅత్‌తో చేస్తారో వారు పూర్తి రాత్రి ప్రార్థనలో గడిపినట్లు" అన్నారు ప్రవక్త(స). (ముస్లిం)

"ఒక వ్యక్తి క్రమం తప్పకుండా మస్జిద్‌కెళ్లి నమాజు చదువుతున్నాడు. మధ్యలో ఏదో అనివార్య కారణం చేత అతను హాజరు కాలేక పోయాడు. కారణం తొలిగాక అతను మస్జిద్‌కొచ్చాడు. 'తప్పిపోయిన, సుదూర ప్రయాణం మీద ఉన్న వ్యక్తి ఇంటివారు ఆ వ్యక్తి రాకతో ఎంత సంతోషిస్తారో ఈ నమాజీ రాకతో అల్లాహ్ అంతకన్నా ఎక్కువ సంతోషిస్తాడు" అన్నారు ప్రవక్త (స). (ఇబ్ను ఖుజైమహ్)

## చివరి ప్రార్థనలా ఉండాలి ప్రతి నమాజు

"నువ్వు నమాజులో మృత్యువును గుర్తు చేసుకో! నిశ్చయంగా మనిషి గనక తన నమాజులో మరణాన్ని స్మరించుకుంటే తన నమాజును అత్యంత శ్రద్ధాభక్తులతో పూర్తి చేసే ప్రయత్నం చేస్తాడు. ఈ నమాజు తర్వాత మరో నమాజు చెయ్యలేను అన్న స్పృహతో చేస్తాడు. అలాగే తర్వాత తలవంపును తెచ్చి పెట్టే (క్షమాపణ చెప్పుకునేలా చేసే) ఏ పనీ చెయ్యకు" అన్నారు ప్రవక్త (స). (దైలమీ-ముస్నద్ ఫిర్‌దౌస్)

## నమాజు చేయని వ్యక్తి గురించి ఆదేశం

నమాజును వదిలే వ్యక్తి సోమరితనం లేదా నిర్లక్ష్యం వల్లనో నమాజు వదులుతాడు. లేదా దాన్ని వ్యతిరేకిస్తూ అయినా వదులుతాడు. నమాజు విధి అన్న విషయాన్ని అంగీకరిస్తూనే సోమరితనం వల్ల దాన్ని విడనాడే వ్యక్తిని అధికారికంగా తౌబా చేసుకుని మరొక్కసారి అటువంటి పాప కార్యానికి పాల్పడ కూడదని మాట తీసుకోవాలి. అయినా అతను మారకపోతే అతన్ని వధించడం తప్పనిసరి అవుతుంది. అతని వధ ధర్మ పరిధులను అతిక్రమించినందుకు శిక్షగా భావించబడుతుంది. అయితే అతను ముస్లింగానే పరిగణించబడతాడు. అతని మరణానంతరం శవ సంస్కారం లోనూ, వారసత్వ ఆస్తి పంపిణిలోనూ ఇస్లామీయ షరీఅతునే అనుసరించాలి. ఎందుకంటే, తాను పాపం చేసినప్పటికీ ముస్లిమే గనక. (ఈ ఆదేశం ఇస్లామీయ వ్యవస్థ ఉన్న దేశంలో మాత్రమే)

ఇక ఎవరయితే నమాజు విధి అన్న విషయాన్ని వ్యతిరేకిస్తూ వాగ్వివాదానికి దిగుతాడో లేదా అవహేళనగా ఏదయినా అంటాడో అతను అవిధేయతకు పాల్పడినవాడయి ఇస్లాం పరిధి నుండి వైదొలుగుతాడు. అధికారికంగా అతన్ని తౌబా చేయవలసిందిగా ఉత్తర్వులు జారి చేయాలి. తౌబా చేసుకుని, నమాజు స్థాపించాడా సరి. మారకపోతే అతన్ని వధించడం తప్పనిసరి అవుతుంది. అతను ఇస్లాం పరిధి నుండి వైదొలుగుతాడు. ఒకవేళ అదే స్థితిలో మరణిస్తే ఇస్లామీయ సంప్రదాయాన్ననుసరించి అతనికి స్నానం చేయించ డంగానీ, జనాజా నమాజు చేపించడం గాని చేయకూడదు. అలాగే అతని శవాన్ని ముస్లింల శ్మశానంలో ఖననం చేయకూడదు. ఎందుకంటే అతను ముస్లింలోని వాడు కాదు. (ఈ ఆజ్ఞ ఇస్లామీయ వ్యవస్థ స్థాపించబడిన రాజ్యంలో మాత్రమే వర్తిస్తుంది)

జాబిర్ (ర) కథనం: నేను దైవప్రవక్త(స) వారు ఇలా చెబుతుండగా విన్నాను: "మనిషికి మరియు షిర్క్, కుఫ్ర్‌కి మధ్య గల అడ్డు నమాజును వదలడమే". (ముస్లిం:82)

# మంచి పనిని చేసేవారే సాఫల్యం పొందుతారు

- ముహమ్మద్ వహీదుద్దీన్

**మనిషి** తన వంతు ప్రయత్నం చేయకుండానే తనకున్న సమస్య పరిష్కారమై పోతుందని, తన బతుకు బాగుపడిపోతుందని ఆశిస్తే అంతకన్నా ఆత్మవంచన మరొకటి వుండదు. పరివర్తన అనేది మనిషి దగ్గర్నుంచే ప్రారంభం కావాలి. దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చారు :

“ఏ జాతి అయినా స్వయంగా తన ఆచరణ తీరు మార్చుకోనంత వరకు దైవం కూడా వారి స్థితిని మార్చడు.” (దివ్య ఖుర్‌ఆన్ 8: 53)

నేడు సమాజంలో అధిక శాతం ప్రజల పరిస్థితి ఎలా వుందంటే, ఏదైనా ఆపద, సమస్య వారిపై వచ్చినప్పుడు ఎవరో ఒకరు వచ్చి తమ సమస్యను పరిష్కరిస్తే బాగుంటుందని ఆశిస్తారు. ఆ సమస్యను పరిష్కరించే దిశలో కనీసం ఒక అడుగు ముందుకు వేద్దామని ఆలోచించేవారు బాగా అరుదు. చివరికి వారు విధిగా చేయవలసిన పనిని సైతం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తారు.

“మీలో మంచి వైపునకు పిలిచేవారూ, మేలు చెయ్యండి అని ఆజ్ఞాపించేవారూ, చెడు నుండి వారించే వారూ కొందరు తప్పకుండా ఉండాలి. ఈ పనిని చేసేవారే సాఫల్యం పొందుతారు.” (ఆలి ఇమ్రాన్ : 104)

వాస్తవానికి సమాజంలో మంచిని బోధిస్తూ, చెడును నిర్మూలించాల్సిన బాధ్యత ముస్లిం సమాజంపై ఉంది. కానీ ముస్లింలు తమ అసలు బాధ్యతను గాలికొదిలేసి కేవలం ప్రదర్శనాబుద్ధి (రియాకార్)కి అంకితమవుతున్నారు. నలుగురి ముందు తాము గొప్ప సంఘ సేవకులం అని కొందరు బడాయిలు చెప్పుకుంటారు. సమాజం కోసం ఎంతో కృషి, ఎన్నో త్యాగాలు చేస్తున్నామని కూడా చెప్పుకుంటారు. కానీ వాస్తవంగా వారివన్నీ బడాయిలే. ఇలాంటి కపటుల గురించి దివ్య ఖుర్‌ఆన్ హెచ్చరిస్తుంది.

“మీరు మీ నిజాయితీ గురించి గొప్పలు చెప్పుకోకండి. మీలో నిజంగా దైవభీతి పరుడెవరో దైవానికి బాగా తెలుసు.” (అన్ నజ్మ్ 53: 32)

కొందరు అనవసరమైన వృధా ఖర్చులతో ఇబ్బందులు కొని తెచ్చుకుంటారు. దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా ఆదేశించారు:

“వృధా ఖర్చులు చేయకండి. దుబారా చేసేవారు షైతాన్ సోదరులు” (బనీ ఇస్రాయీల్ 17: 26)

సమాజంలో అన్ని రకాలుగా వెనుకబడిన వర్గం అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని తమ స్వార్థం కోసం అక్రమాలకు పాల్పడేవారు చాలా మందే ఉన్నారు. అలాంటి వారిని దైవం దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా హెచ్చరిస్తున్నాడు

“మీరు ఒకరి సొమ్మును మరొకరు అన్యాయంగా తినేయకండి. పరస్పర ఆమోదంతో వ్యాపార లావాదేవీలు జరుపుకోండి.” (అన్‌నిసా : 29)

అయితే నేడు సమాజంలో కొంతమంది ఎన్నో నీతులు బోధిస్తారు. కానీ వాటిని స్వయంగా వారే ఆచరించరు. అలాంటి వారిని దైవం దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా హెచ్చరిస్తున్నాడు.

“ఏమిటీ, మీరు మంచి పనులు చేయమని ఇతరులకు బోధిస్తారు. కానీ మీరు ఆచరించడం మాత్రం మర్చిపోతున్నారే?” (అల్ బఖర: 44)

దైవం స్పష్టంగా మంచిని చేయండని ఆదేశించాడు. దైవాదేశాలు పాటించడమే మనిషి సాఫల్యానికి ఏకైక మార్గం.





# ఒక విశ్వాసి ప్రాముఖ్యతలు

- నసీరా బేగం

**దైవ విశ్వాసి** మొట్టమొదటి ప్రాముఖ్యత ఏమిటంటే, అతను ఇతరుల లోపాలను ఎంచటానికి బదులు తన లోపాలపై తాను లోతైన దృష్టిని సారిస్తాడు. స్వయంగా తనను తాను పరీక్షించుకుంటూ ఉంటాడు. దాని కారణంగా అతని హృదయపు అద్దంలో అతని మనసుకు పట్టిన తుప్పు మరకలన్నీ అతనికి స్పష్టంగా కనబడుతూ ఉంటాయి. అతను ఆ తుప్పు మరకల్ని తొలగించుకోవటం మొట్టమొదటి పనిగా భావించి అందులో నిమగ్నమై పోతాడు. అతను జీవితాంతం ఆ పనిలోనే లీనమై ఉంటాడు.

అతని రెండవ ప్రాముఖ్యత ఏమిటంటే, స్వంత వ్యక్తిత్వం ప్రాచుర్యం పొందటానికి, తన పేరు ప్రఖ్యాతలు మారు మ్రోగటానికి అతను ఎంతమాత్రం పని చేయడు. అతని ఆచరణల ఫలితంగా కీర్తి ప్రతిష్టలు అతనికి ఇహలోకంలోనే లభిస్తాయేమో అని భయపడుతూ ఉంటాడు. వాటిని అతను ఒక ఆపదలా భావిస్తాడు. అతనిని ఎవ్వరూ గుర్తుపట్టకపోతే బాగుంటుంది అని భావిస్తాడు. తనను తాను గుప్తంగా ఉంచటాన్ని మాత్రమే ఇష్టపడతాడు.

అతని మూడవ ప్రాముఖ్యత ఏమిటంటే, ఈ విశ్వాసపు స్థితి అతని మరణం వరకు అలాగే పదిలంగా ఉంటుందో లేదో అని భయపడుతూ ఉంటాడు. ఇంకా అతను చేసే సత్కార్యాల పరంపర కూడా చివరి శ్వాస వరకు కూడా ఇలాగే ఉంటుందో లేదో అనే ఆందోళనకు గురవుతూ ఉంటాడు. ఈ భయం వల్ల స్వీయ సంస్కరణ విషయంలో అశ్రద్ధకు గురి కాడు. ఈ భయం అతనిలో వినమ్రతను కలిగిస్తుంది. దానితోపాటు అతనిని కోరికల వెంట పరిగెత్తకుండా ఆపుతుంది.

విశ్వాసి నాలుగో ప్రాముఖ్యత ఏమిటంటే, అతను చేసే సందేశ ప్రచార కార్యక్రమాల ద్వారా పొగడ్తలను ఎన్నటికీ కోరడు. కేవలం అతను చేసే ఈ సందేశ ప్రచార కార్యక్రమాలను అల్లాహ్ అంగీకరిస్తే చాలు అని భావిస్తూ ఉంటాడు.

అతని ఐదో ప్రాముఖ్యత ఏమిటంటే, అతను అందరి మేలును కోరుతాడు. వారి పట్ల మంచి అభిప్రాయాన్ని కలిగి ఉంటాడు. ఎవరి గురించి అతను తన హృదయంలో ఎలాంటి దురభిప్రాయాన్ని కలిగి ఉండడు.

అతని ఆరో ప్రాముఖ్యత ఏమిటంటే, అల్లాహ్ నామస్మరణతో అతనికి సహజ సంబంధం ఏర్పడుతుంది. అల్లాహ్ నామ స్మరణ లేకుండా ఎక్కువసేపు అతను ఉండలేడు. దాని కోసమే అతను విలువైన సమయాన్ని కేటాయిస్తాడు. ప్రాపంచిక పటాటోపాలతో తేలియాడటానికి అతని వద్ద ఎక్కువ సమయం ఉండదు. కనుక అతను ప్రాపంచిక కలాపాలను కుదించుకుంటాడు.

అతని ఏడో ప్రాముఖ్యత ఏమిటంటే, అతను తన మనసును అదుపులో ఉంచటానికి యుద్ధ మైదానంలో ఒక సైనికుడి మాదిరిగా పూర్తి ప్రయత్నం చేస్తూ ఉంటాడు. ఆ తరువాత కూడా అతని మనసులో దుష్ట ఆలోచనలు రేకెత్తుతూ ఉన్నాయేమో అని అతని హృదయంపై ఒక కన్నేసి ఉంచుతాడు. చిన్న చిన్న

దురాలోచనల పట్ల కూడా ఆందోళన చెందుతాడు. వాటిని కూడా అంతం చెయ్యటానికి కృషి చేస్తాడు. వాటి విషయంలో అల్లాహ్ సహాయాన్ని కూడా అభ్యర్థిస్తాడు.

అతని ఎనిమిదో ప్రాముఖ్యత ఏమిటంటే, అతను తన ఉపాధి విషయంలో అల్లాహ్‌నే నమ్ముకుంటాడు. ఆయనపైనే భారం వేస్తాడు. ఎవరిపైననూ ఆధారపడడు. అల్లాహ్‌యే అతని అవసరాలకు సరిపోతాడని భావిస్తాడు. ఇంకా అతనికి ఏదైతే ప్రసాదిస్తాడో దాని పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తాడు. ఏదైతే ప్రసాదింపబడలేదో దానిపై సహనం వహిస్తాడు. ఎంతైతే అతనికి ప్రసాదించబడుతుందో అంతటితోనే అతను సర్దుకుంటాడు. అల్లాహ్ వ్రాసిన విధి రాతలను పూర్తిగా విశ్వసిస్తాడు.

అతని తొమ్మిదో ప్రాముఖ్యత ఏమిటంటే, అతనికి వివేకానికి సంబంధించిన జ్ఞానం ఎక్కడినుండి లభించినా స్వీకరిస్తాడు. అతనికంటే తక్కువ వయస్సు గల వాడి నుండి లభించినా లేదా పెద్ద జ్ఞాని వద్ద నుంచి లభించినా సరే. అతను దైవప్రవక్త(స) గారి ఈ సూక్తి ప్రకారం నడుచుకుంటాడు. వివేకం విశ్వాసి వారసత్వపు సంపద. అతనికి అది ఎక్కడి నుంచి లభించినా దానిని స్వీకరిస్తాడు.

అతని పదో ప్రాముఖ్యత ఏమిటంటే, అతని సంకల్పం అతని ఆచరణ కంటే కూడా ఉత్తమంగా ఉంటుంది. అంటే అతని ఆచరణల వెనుక అతని చిత్తశుద్ధి ఇంకా అతని, పరిశుద్ధమైన భావాలు ఉంటాయి. అల్లాహ్ ప్రేమ, ఆయన సంతోషం కోసం చిత్తశుద్ధితో చేసే ఆచరణలు అల్లాహ్ దృష్టిలో మరింత విలువైనవిగా ఉంటాయి. అతని స్థానాలను మరింత ఉన్నతంగా పెంచుతాయి.

అతని పదకొండో ప్రాముఖ్యత ఏమిటంటే, అతను ప్రాపంచిక సదుపాయాలతో, సౌకర్యాలతో లాభాన్ని తప్పకుండా పొందు తాడు, వాటన్నింటినీ అవసరానికి వాడుకుంటాడు. కాని ప్రాపంచిక భోగభాగ్యాలను ఆస్వాదించటంలోనే లీనమైపోడు. ఎందుకంటే సుఖసంతోషాల జీవితం అతనిని ఇహలోకంలోనే లీనం చేస్తుందని భయపడతాడు. ఎందుకంటే దివ్య ఖుర్‌ఆన్‌లో ప్రాపంచిక జీవితాన్ని గురించి అల్లాహ్ సెలవిచ్చిన ఈ వాక్యాన్ని దృష్టిలో పెట్టుకుంటాడు. స్త్రీలు, సంతానం, వెండి, బంగారు రాసులు, మేలు జాతి గుర్రాలు, పశువులు, సేద్యపు భూములు వంటి వ్యామోహాలపై ప్రేమ ఆకర్షణగా చెయ్యబడింది. కాని ఇవన్నీ అసత్యమైన ఐహిక జీవిత సంపదలు మాత్రమే. అసలైన ఉత్తమ నివాసం అల్లాహ్ వద్ద ఉన్నదే. (3: 14) కనుక అతను వినోదాలు, క్రీడలు లాంటి వ్యామోహాలకు బహు దూరంగా ఉంటాడు. వాటిలో అతను తన జీవితపు విలువైన సమయాన్ని వృధా చేసుకోడు.

అతని పన్నెండో ప్రాముఖ్యత ఏమిటంటే, అతను ఆరోగ్య స్థితిలో ఉన్నా లేదా అనారోగ్యస్థితిలో ఉన్నా అతను కలిమిలో ఉన్నా లేదా లేమిలో ఉన్నా అతను తాను లాభంలోనే ఉన్నాననే విషయాన్ని విశ్వసిస్తాడు. అతను ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడు దైవారాధనలో అత్యధికంగా లీనమై ఉంటాడు. అల్లాహ్ పవిత్ర నామాన్ని ఎల్లప్పుడూ జపిస్తూ ఉంటాడు. ఇంకా అల్లాహ్ ఆజ్ఞలను, ఆయన ప్రవక్త ఉపదేశాలను ఆచరించే విషయంలో చురుగ్గా ఉంటాడు.

అనారోగ్య స్థితిలో అతను సహన స్థైర్యాలను కూడగట్టుకుంటాడు. అల్లాహ్ ముందు తన నిస్సహాయతను వ్యక్తపరుస్తాడు. ఆరాధనలు, దైవనామస్మరణ జపం, ఇతర సందేశ కార్యక్రమాలు అధికంగా చెయ్యలేకపోవటం పట్ల దుఃఖపడతాడు. తన దుఃఖాన్ని తన కారుణ్య ప్రభువు ముందు బహిరంగ పరుస్తాడు. తనకు సహాయ సహకారాలు అందించమని ప్రార్థిస్తాడు. ఈ విధంగా అతను ఆరోగ్యంలో ఉన్నా, అనారోగ్యంలో ఉన్నా అల్లాహ్‌కు సన్నిహితంగానే ఉంటాడు.

అదేవిధంగా అతను కలిమిలో ఉన్నప్పుడు అల్లాహ్ మార్గంలో సందేశ ప్రచార కార్యక్రమాలలో అధికంగా ఖర్చు చేస్తాడు. ఒకవేళ లేమికి గురైనట్లయితే అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టలేక పోతున్నానని బాధపడతాడు. అల్లాహ్‌నే ప్రసాదించమని వేడుకుంటాడు. ఈ విధంగా ఒక విశ్వాసి అల్లాహ్ చుట్టూనే, ఆయన ఆజ్ఞల చుట్టూనే పరిభ్రమిస్తూ ఉంటాడు.


దళితుల, మహిళల ఆశల నిధి
అంబుల పొది

సహజీవన భావనల పావురాయి
గీటురాయి
వారపత్రిక



# పర్యావరణ ప్రేమికుడు

- అయూబ్ బాషా

**తెల్లవారుజామున** కోడి కూతకంటే ముందే వీధిలోని వారు లేచారు ఇల్లు శుభ్రం చేసుకునే వారు శుభ్రం చేసుకుంటు న్నారు. ఇంటిముందు కల్లాపి చల్లేవారు చల్లుతున్నారు. ఈ వీధిలో రాజు అనే యువకుడు వ్యవసాయ అనుబంధ డిగ్రీ చేసి ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. వ్యవసాయంలో తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ వ్యవసాయ పనులు కూడా చేస్తూ ఉంటాడు. తల్లిదండ్రుల ఆశ ఇతన్ని వ్యవసాయ అధికారి చేయాలని. తల్లిదండ్రుల ఆశలను నిజం చేయాలని అహర్నిశలు శ్రమిస్తూ ఉన్నాడు. తెల్లవారుజామున లేచి వాకింగ్‌కు బయలు దేరాడు. దారి మధ్యలో కనపడిన రాళ్ల రప్పలను పక్కకు వేసి పోతున్నాడు. వీధిలోని మహిళలు చెత్త కుండీలో కాక కాలువలో చెత్తను వేస్తుంటే వారిని వారించి చెత్త కుండీలో వేసేలా చేశాడు ఓ ముసలామె వెయ్యలేకపోతే తనే చెత్తకుండీలో వేసి వచ్చాడు. పర్యావరణ ప్రేమికుడు పర్యావరణానికి హాని కలిగితే సహించలేడు.

ఒక మంచి రోజు చూసుకొని సమీప గ్రామాల ప్రజలను రైతులను ఏకం చేసి వారి ఊరులో ఓ పెద్ద సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. సభకు ప్రత్యేక అతిథులుగా వారి ఊరి సర్పంచ్‌ను, విశిష్ట అతిథులుగా వ్యవసాయ అధికారులను ఆహ్వానించాడు. సభకు చాలామంది రైతులు యువకులు, మహిళలు హాజరయ్యారు.

సభలో సర్పంచ్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే పల్లె పచ్చగా ఉంటుంది అన్నారు. వ్యవసాయ అధికారులు వ్యవసాయంలో కష్టనష్టాలను చీడపీడలను, పంటకు పురుగు పడితే కలుపును ఎలా ఎదుర్కోవాలో మెలకువలు జాగ్రత్తలు చెప్పారు.

రాజు తన ఉపన్యాసాన్ని మొదలుపెట్టాడు. వేదిక మీద పెద్దలందరికీ సభకు హాజరైనందుకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పాడు.

వాతావరణంలో మార్పులు ప్రకృతిలో ఆ సమతౌల్యతకు కారణం మనుషులే. మన బతుకులు అన్ని తెల్లారిపోవడానికి కారణం మన అత్యాశయే. అంతరిక్షంలో ఉపగ్రహాలను పంపగలిగే మేధస్సును సంపాదించగలిగిన మనిషి భూమి మీద సాటి మానవులతో ప్రకృతితో ఎలా మసలుకోవాలో తెలుసుకోలేక పోతున్నాడు

కాలుష్యం వల్ల పర్యావరణానికి జరిగే హాని వ్యవసాయంలో రసాయనాల అతి వాడకం వల్ల ఉత్పన్నమయ్యే ఇబ్బందులను వివరిస్తున్నాడు. రసాయన ఎరువుల వాడకంలో కూడా రైతులు సమతుల్యత పాటించకపోవడం వలన దిగుబడులు తగ్గుతు న్నాయి. నత్రజని ఎరువు అధికంగా వాడుట వలన శాఖీయ పెరుగుదల ఎక్కువై, పంట బలహీనమై సులభంగా క్రిమి కీటకాలు ఆశించుటకు దోహదం చేస్తుంది.

భాస్వరం పైరు పెరుగుదలను పెంచుతూ భూమిలో నుండి పోషక పదార్థాలను సక్రమంగా తీసుకొనుటకు వీలు కలుగ జేస్తుంది. పంట కూడా సరియైన సమయానికి పరిపక్వానికి వస్తుంది.

పొటాష్ పైరును దృఢంగా పెరుగుటకు దోహదం చేస్తూ గింజ గట్టిదనం, బరువు పెంచుతుంది. అంతేకాక బెట్ట, క్రిమి కీటకాదులను తట్టుకొనుటకు తోడ్పడుతుంది. సంవత్సరాల

తరబడి రసాయనిక ఎరువులు మాత్రమే వాడితే భూములు పంట యోగ్యతకు పనికిరాకుండా పోతాయి. కాబట్టి భూసార పరీక్ష ఫలితాలననుసరించి వేసి పోషక పదార్థాల ఉపయోగం సమర్థవంతంగా జరిగేందుకు, భూపరిస్థితి మెరుగుపడుటకు, అధిక దిగుబడి సాధించుటకు సమతుల్య, సమగ్ర పోషక- యాజమాన్యం అవసరం అని వివరిస్తున్నాడు.

నాడు పంట పొలాలలో ప్రవహించే నీరును, మంచినీరుగా త్రాగేవారు. కానీ పంటలన్నీ రసాయనాలమయం అవ్వడం వల్ల మనుషులు తాగడం మాట అటు వుంచి, పక్షులు తాగడం వల్ల అవి మరణిస్తూ ఉన్నాయి. రసాయనాల అతి వాడకం వల్ల ఆహార పదార్థాల విషతుల్యమై అనేక రోగాల బారిన పడుతున్నారు మనుషులు.

పూర్వం ప్రతి పల్లెలో నదుల్లో, కాలువలలో పశువులు కడుగుతు ఉంటారు ఓ పక్క. మనషులు స్నానాలు చేస్తుంటారు ఓ పక్క. అయినా అప్పుడు అనారోగ్యం బారిన పడలేదు. కానీ పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు వదిలే విష వాయువులు నదుల్లోకి కాలువల్లోకి వదలడం వల్ల ఆ నీరు త్రాగిన పశువులు అనారోగ్యం బారిన పడటం సాధారణమైపోయింది. ఇందులో ఈత కొట్టే చిన్న పిల్లలు చర్మవ్యాధులకు గురి అవుతున్నారు. మనిషి అత్యాశ ప్రకృతితో పాటు మానవాళినీ నాశనం చేసే దిశగా పరిగెడుతుంది. ఇటువంటి పెద్ద పెద్ద ఫ్యాక్టరీలను మనుషులు నివాసయోగ్యం కానీ భూములలో దూరంగా నిర్మించాలి. ఇంకా పెద్ద పెద్ద మోటార్ వాహనాలు వదిలే కర్బన పొగ వల్ల పర్యావరణానికి హాని జరుగు తుంది. చెత్తాచెదారాన్ని ప్లాస్టిక్‌ను ఎక్కడపడితే అక్కడ పడేయడం వల్ల అవి తిన్న పశువులు ప్లాస్టిక్ జీర్ణం కాక కడుపు ఉబ్బి అనారోగ్యంతో చనిపోవడం జరుగుతుంది. పర్యావరణాన్ని పరిరక్షించాలి అనుకుంటే ముందుగా ప్లాస్టిక్ నిషేధించి ప్రజలకు మేలు చెయ్యాలి. నదులలో పాత దుస్తులను, దండలను, పూలను, వ్యర్థాలను వదిలేయడం సహించరానిది. భారతదేశంలో నదిని పవిత్రంగా దేవతగా భావిస్తూ కూడా ఇలా చేయడం చాలా అన్యాయం. ఇలా చెప్తూ ఓజోన్ పొర గురించి క్షుణ్ణంగా అందరికీ వివరించాడు. ఓజోన్ పొర భూమికి రక్షణ కవచంలా ఉంది. మనం మితిమీరిన స్థాయిలో ఇంధనాల్ని వాడడం వల్ల నత్రజని ఆక్సైడ్‌లు వాతావరణంలో పేరుకుపోతాయి. మితిమీరిన మోతాదులో ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు వాడితే అందులో ఉపయోగించే ఫ్రియాన్ వంటి ఫ్లోరిన్ సంబంధిత వాయువుల పరిమాణం గాలిలో ఎక్కువ అవుతుంది. టైర్లు, రబ్బర్లు, ఇతర ఆధునిక ప్లాస్టిక్‌లు వాడడం వల్లనూ, వాటిని కాల్చినపుడు క్లోరిన్ సంబంధిత సేంద్రియ పదార్థాలు వాతావరణంలో పెరుగుతాయి. ఇలా నత్రజని, సల్ఫర్ ఆక్సైడ్‌లు, క్లోరోఫ్లోరో కార్బన్ పదార్థాలు ఎక్కువయితే వాతావరణంలో మునుపెన్నడూ జరగని విధంగా రసాయనిక చర్యలు జరుగుతాయి. భూమి మీద కాలుష్యం పెరిగికొద్ది ఓజోన్ పొర పలచన అవుతుంది. ప్రకృతి విపత్తులు విరుచుకుపడతాయి. మనుషులు ఇలా చేస్తూ పోతే బతుకులు తెల్లారక కుండా ఉంటాయా అంటూ ముగించాడు. పర్యావరణ పరిరక్షణకు ఇలా పనిచేసేవారి అవసరం నేడు ఉంది. ❖


యువతరానికి
విప్లవనాదం
చేతనవాదం

సహజీవన భావనల పావురాయి
గీటురాయి
వారపత్రిక

ఒక వారం చదవండి
ప్రతి వారం చదువుతారు !

చందా వివరాలు

| | |
|---|---|
| విడిప్రతి | ₹ 15 |
| ఆరు మాసాల చందా | ₹ 375 |
| సాలుసరి చందా | ₹ 750 |

ఆన్‌లైన్ ద్వారా పైకం చెల్లించి గీటురాయి వారపత్రికను తెప్పించుకోవచ్చు.

బ్యాంక్ అకౌంట్ వివరాలు
GEETURAI WEEKLY
Central Bank of India,
Noor Khan Bazar Branch, Hyderabad
A/c. No. 1042789768
IFSC Code. CBIN0282407

లేదా

పైకాన్ని యం.ఓ. లేక డి.డి. ద్వారా కూడా పంపవచ్చు. డి.డి ద్వారా పంపదలిస్తే డి.డి.ని 'Geeturai Weekly' పేర మాత్రమే తీయాలి.

GEETURAI WEEKLY
SANDESHA BHAVANAM, LAKKADKOT,
CHATTA BAZAR, HYDERABAD - 500 002.
Phone: 24564583, 24576237
E-mail: geeturaiweekly@gmail.com

## తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ (రిజిస్టర్డ్) ఇస్లామీ సాహిత్యం - వివరాలు

| | పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|---|
| **ఖుర్‌ఆన్ (Quran)** | | | |
| 01. | దివ్యఖుర్‌ఆన్ | 14 | 375 |
| 02. | ఖుర్‌ఆన్ అవగాహనకు మూలసూత్రాలు | 32 | 25 |
| 03. | అల్ ఫాతిహా | 52 | 12 |
| 04. | దివ్య ఖుర్‌ఆన్ 30వ భాగం | 57 | 40 |
| 05. | ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-10 | 87 | 300 |
| 06. | ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-1 | 131 | 200 |
| 07. | ఖుర్‌ఆన్ దైవ గ్రంథం | 137 | 20 |
| 08. | **The Holy Quran is Infallabil (English)** | 173 | 150 |
| 09. | దివ్య ఖుర్‌ఆన్ భావానువాదం | 216 | 200 |
| 10. | ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-2 | 218 | 250 |
| 11. | ఖుర్‌ఆన్ గమ్యపథం | 222 | 15 |
| 12. | దివ్య ఖుర్‌ఆన్‌లోని పారిభాషికాలు | 242 | 50 |
| 13. | ఖుర్‌ఆన్ వెలుగు | 253 | 25 |
| 14. | ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-4 | 260 | 250 |
| 15. | ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-5 | 272 | 250 |
| 16. | ఖుర్‌ఆన్ సౌరభాలు | 278 | 160 |
| 17. | ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-6 | 286 | 350 |
| 18. | దివ్యఖుర్‌ఆన్ పరిచయం | 288 | 100 |
| 19. | ఖుర్‌ఆన్ అవగాహనం-సూరె నూర్ | 294 | 100 |
| 20. | ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-7 | 296 | 350 |
| 21. | దివ్యఖుర్‌ఆన్ కుటుంబ వ్యవస్థ | 298 | 30 |
| 22. | ఖుర్‌ఆన్ వెలుగులో యువకులు | 301 | 75 |
| 23. | ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి- 8 | 308 | 400 |
| 24. | ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-3 | 1249 | 300 |
| 25. | **E- Quran (M.P.3` Software CD)** | 8002 | 30 |
| **హదీసు పుస్తకాలు (Hadees Books)** | | | |
| 26. | హదీసు వెలుగు | 77 | 175 |
| 27. | ప్రవక్త ప్రవచనం | 80 | 100 |
| 28. | మాటల ముత్యాలు | 98 | 40 |
| 29. | సూక్తి శతకం (పద్యరూపం) | 176 | 15 |
| 30. | హదీసు ప్రబోధిని-1 | 195 | 150 |
| 31. | సహీహ్ బుఖారీ-1 | 279 | 300 |
| 32. | సహీహ్ బుఖారీ-2 | 287 | 250 |
| **32ఎ.** | **సహీహ్ బుఖారీ-3** | **334** | **400** |
| 33. | ఉన్నత వ్యక్తిత్వానికి ఉత్తమ గుణాలు | 295 | 25 |
| **ప్రవక్త ముహమ్మద్ (స) జీవితం (Seerath Books)** | | | |
| 34. | మహాప్రవక్త ముహమ్మద్ (స) | 13 | 150 |
| 35. | హేతువు కాంతిలో దైవప్రవక్త (స) | 18 | 20 |
| 36. | ఆదర్శమూర్తి | 21 | 25 |
| 37. | దివ్య ఖుర్‌ఆన్ ముహమ్మద్ (స) రచనకాదు | 23 | 12 |
| 38. | ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ | 73 | 30 |
| 39. | దివ్య గ్రంథంలో దైవప్రవక్త | 81 | 10 |
| 40. | ప్రియ ప్రవక్త | 91 | 25 |
| 41. | ఎడారి పువ్వు | 125 | 150 |
| 42. | మానవ మహోపకారి ముహమ్మద్ (స) (చిన్నది) | 138 | 15 |
| 43. | మిలాద్ ఉన్ నబీ (స) | 162 | 8 |
| 44. | ప్రవక్త పలుకులు - జరిగిన సంఘటనలు | 169 | 15 |
| 45. | భారతీయ ధార్మిక గ్రంథాల్లో మహనీయ ముహమ్మద్ (స) | 237 | 40 |
| 46. | మానవ మహోపకారి ముహమ్మద్ (స) (పెద్దది) | 269 | 150 |
| 47. | ముహమ్మద్ (స) అందరి కోసం | 280 | 40 |
| 48. | Muhammad The Prophet of Islam(PBHU)-English | 293 | 20 |
| 49. | ప్రవక్త జీవితం - ఆదర్శ దృశ్యమాలిక | 246 | 35 |
| 50. | ప్రియ ప్రవక్త(స) విశిష్ట వ్యక్తిత్వం | 300 | 30 |
| 51. | అందరి ప్రవక్త ముహమ్మద్ (స) | 310 | 30 |
| **జీవిత చరిత్రలు (Life Histories)** | | | |
| 52. | దైవప్రవక్తలు - 1 | 7 | 15 |
| 53. | దైవప్రవక్తలు - 2 | 39 | 15 |
| 54. | దైవప్రవక్తలు - 3 | 40 | 15 |

| | పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|---|
| 55. | దైవప్రవక్తలు - 4 | 42 | 30 |
| 56. | ప్రవక్త సందేశం | 56 | 25 |
| 57. | హజ్రత్ ఉమర్ ఫారూఖ్-యె-ఆజం (రజి) | 109 | 35 |
| 58. | హజ్రత్ ఉస్మాన్ గని (రజి) | 115 | 20 |
| 59. | ప్రవక్త వారి ప్రాణ మిత్రులు | 118 | 35 |
| 60. | హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) | 119 | 25 |
| 61. | హజ్రత్ అలీ (రజి) | 120 | 25 |
| 62. | దైవ దౌత్యం ముగింపు | 123 | 30 |
| 63. | హజ్రత్ ఆయెషా సిద్దీఖా (ర.అన్హా) | 126 | 40 |
| 64. | హజ్రత్ ఇమామ్ హుసైన్ (రజి) | 145 | 12 |
| 65. | ఒయాసిస్సు | 208 | 36 |
| 66. | ప్రవక్త (స) కుమార్తెలు | 284 | 25 |
| **జమాఅతె ఇస్లామీ హింద్ ఉద్యమ సాహిత్యం (History of J.I.H)** | | | |
| 67. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 1 | 83 | 40 |
| 68. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 2 | 94 | 35 |
| 69. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 3 | 114 | 80 |
| 70. | జమాఅతె ఇస్లామీ హింద్ ప్రాధాన్యతలు | 122 | 15 |
| 71. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 5 | 192 | 80 |
| 72. | జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 4 | 197 | 50 |
| 73. | జమాఅతె ఇస్లామీ హింద్ సందేశం భారత దేశం భవిష్యత్తు | 214 | 14 |
| 74. | సత్యధర్మంలో సంఘ జీవనం | 255 | 35 |
| 75. | ఇస్లామీయ ఉద్యమం | 258 | 80 |
| 76. | ఇస్లామీయ ఉద్యమం, కార్యకర్తలసంబంధాలు | 263 | 30 |
| 77. | ఇస్లామీయ ఉద్యమం, విజయానికి సోపానాలు | 265 | 35 |
| **సందేశ సాహిత్యం (Dawa Literature)** | | | |
| 78. | ధర్మ సంస్థాపనం | 1 | 25 |
| 79. | ఇస్లాం పరిచయం | 2 | 25 |
| 80. | ఇస్లాం వాస్తవికత (ఖుత్బాత్-2) | 4 | 25 |
| 81. | మరణానంతర జీవితం | 12 | 15 |
| 82. | శ్రేయస్కర మార్గం | 15 | 25 |
| 83. | కారుణ్య వ్యవస్థ | 24 | 25 |
| 84. | ఇదియే ఇస్లాం | 27 | 90 |
| 85. | యదార్థమేది? | 28 | 15 |
| 86. | లోకశాంతి | 30 | 15 |
| 87. | దైవ నియమావళి | 31 | 12 |
| 88. | ఇస్లామీ మతధర్మం | 37 | 20 |
| 89. | సత్యధర్మం | 38 | 25 |
| 90. | నేను ఆరాధించే ఇస్లాం | 41 | 60 |
| 91. | సాక్ష్యం మానవాళి సమక్షంలో | 43 | 25 |
| 92. | ధర్మపథంలో జీవన రథం | 51 | 18 |
| 93. | నిర్మాణం - విచ్ఛిన్నం | 53 | 25 |
| 94. | ప్రభువు పిలుస్తున్నాడు | 71 | 60 |
| 95. | మానవులంతా ఒక్కటే | 89 | 20 |
| 96. | మానవ సేవ | 92 | 15 |
| 97. | సామాజిక న్యాయం | 96 | 10 |
| 98. | భారతీయ సమాజంలో పరమత సహనం | 100 | 30 |
| 99. | భారత దేశంలో ఇస్లాం సందేశం | 104 | 35 |
| 100. | సత్యాన్వేషణ | 106 | 25 |
| 101. | మానవుల్లో సోదర భావం | 110 | 15 |
| 102. | శాంతి ఎలా స్థాపించబడుతుంది? | 111 | 30 |
| 103. | ఇస్లాం అధ్యయనం ఎందుకు చేయాలి? | 112 | 15 |
| 104. | సత్య సందేశం - ముస్లిమేతరులు | 168 | 20 |
| 105. | ఇస్లాం ధ్యేయం ఏమిటి? | 182 | 30 |
| 106. | ఇస్లామీయ వ్యవస్థలో ముస్లిమేతరులహక్కులు | 189 | 25 |
| 107. | ఏకేశ్వరవాదమంటే? | 202 | 20 |
| 108. | ఏకేశ్వరవాద మౌలిక భావన | 281 | 40 |
| **దళితులు - ఇస్లాం (Dalit-Islam)** | | | |
| 109. | అంటరానితనం | 25 | 2 |
| 110. | దళితులసముద్ధరణ - ఇస్లాం | 200 | 50 |

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| **బాలల సాహిత్యం (Children's Literature)** | | |
| 111 ఖుర్ఆనీ గాథలు | 9 | 10 |
| 112. నీతి కథలు - 1 | 33 | 15 |
| 113. నీతి కథలు - 2 | 34 | 15 |
| 114. నీతి కథలు - 3 | 44 | 20 |
| 115. నీతి కథలు - 4 | 45 | 20 |
| 116. విరిసిన మొగ్గలు | 50 | 10 |
| 117. ప్రియమైన అమ్మకు | 60 | 10 |
| 118. తీర్పులు | 62 | 20 |
| 119. ఈ తల్లి ఒడిలో | 63 | 15 |
| 120. మహనీయులబాట-1 | 66 | 35 |
| 121. మహనీయులబాట-2 | 67 | 35 |
| 122. మణిహారం -1 | 68 | 12 |
| 123. మణిహారం - 2 | 69 | 15 |
| 124. ఇస్లాం ప్రబోధిని - 1 | 86 | 55 |
| 125. ఇస్లాం ప్రబోధిని - 2 | 99 | 60 |
| 126. ఇస్లాం ప్రబోధిని - 3 | 108 | 80 |
| 127. బాలశ్రామికులు | 121 | 10 |
| 128. ఇస్లాం ప్రబోధిని - 4 | 127 | 80 |
| 129. బాలలసంవత్సరం - ఇస్లామీ సందేశం | 171 | 10 |
| 130. బాలబాలికలకు ఖుర్ఆన్ పరిచయం | 185 | 30 |
| 131. బాలబాలికలు - ఇస్లాం పరిచయం | 212 | 30 |
| 132. భోలా భయ్యా | 217 | 15 |
| 133. బాలబాలికలకు మంచి కథలు | 221 | 25 |
| 134. బాలవనం | 268 | 80 |
| 135. బుష్రా ఉత్తరాలు | 8003 | 5 |
| 136. దానా హకీం | 135 | 25 |
| **చరిత్ర (History)** | | |
| 137. షహీద్-యె-ఆజం అష్ఫాఖుల్లా ఖాన్ | 140 | 40 |
| 138. మైసూర్ పులి - టిప్పు సుల్తాన్ | 141 | 40 |
| 139. భారత స్వాతంత్రోద్యమం - ముస్లిములు | 142 | 40 |
| 140. భారత స్వాతంత్ర్యోద్యమం - ముస్లిం మహిళలు | 150 | 160 |
| 141. భారత స్వాతంత్ర్యోద్యమం - ముస్లిం యోధులు-1 | 174 | 200 |
| 142. భారత స్వాతంత్ర్యోద్యమం-ముస్లిం ప్రజా పోరాటాలు | 175 | 100 |
| 143. మత సామరస్యం - ఔరంగజేబ్ | 203 | 40 |
| 144. 1857 - ముస్లిములు 1857 | 219 | 150 |
| 145. భారత దేశ సంస్కృతిపై ఇస్లాం, ముస్లింల ప్రభావం | 262 | 35 |
| **మహిళలసాహిత్యం (Women Literature)** | | |
| 146. పరదా ప్రగతికి ప్రతిబంధకమా? | 20 | 15 |
| 147. మహిళలఉపాధి - పరిధులు, అవసరాలు | 165 | 15 |
| 148. మగువలమాటలు | 188 | 30 |
| 149. మర్యం జమీలాతో ఇంటర్వ్యూ | 198 | 15 |
| 150. మహిళలు - మస్జిద్ | 223 | 15 |
| 151. భారత నారి | 226 | 16 |
| 152. ఇస్లామీయ ఉద్యమంలో మహిళలు | 256 | 15 |
| 153. పరదా | 261 | 100 |
| 154. ఇస్లాంలో మహిళలు | 276 | 35 |
| 155. ఇస్లాంలో మగువ | 311 | 70 |
| **కుటుంబ జీవితం (Family Life)** | | |
| 156. నికాహ్ ప్రసంగం | 26 | 10 |
| 157. దాంపత్య నియమాలు | 139 | 20 |
| 158. భ్రూణ హత్యలు | 151 | 12 |
| 159. బహుభార్యాత్వం-ఎప్పుడు? ఎందుకు? | 152 | 25 |
| 160. వివాహ సంబంధాలఎంపిక ఎలా చేయాలి? | 153 | 12 |
| 161. ఉమ్మడి కుటుంబం - ఇస్లాం | 154 | 15 |
| 162. వివాహ సంబంధాలు - అసమానతా భావాలు | 155 | 12 |
| 163. తలాఖ్ | 156 | 20 |
| 164. లింగ వివక్ష | 157 | 12 |
| 165. సంతానానికి శిక్షణ | 158 | 15 |
| 166. వివాహాలు - దుబారా ఖర్చులు | 159 | 15 |
| 167. కట్న కానుకలు - వారసులఆస్తిహక్కులు | 164 | 15 |
| 168. లైంగిక సంబంధాలు - ప్రకృతి నియమాలు | 172 | 35 |

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| 169. తల్లిదండ్రులు, సంతానం - హక్కులు, బాధ్యతలు | 177 | 25 |
| 170. బాల్య వివాహాలు ఇస్లామ్ | 230 | 12 |
| 171. ఇస్లాంలో భరణం | 243 | 25 |
| 172. ఇస్లాంలో నికాహ్ భావన | 267 | 25 |
| **రమజాన్ (Ramadan Books)** | | |
| 173. రమజాన్ శుభాలకు అర్హులు | 148 | 12 |
| 174. రమజాన్ సత్కార్యాలసమాహారం | 149 | 30 |
| 175. రమజాన్‌కు స్వాగతం | 181 | 25 |
| 176. రమజాన్ ఉపవాసాలు | 186 | 30 |
| 177. ఆధ్యాత్మిక ప్రక్షాళన - రోజా | 306 | 120 |
| **హజ్జ్(Hajj)** | | |
| 178. హజ్జ్ పరమార్థం | 133 | 10 |
| 179. త్యాగనిరతి | 199 | 10 |
| 180. హజ్జ్ యాత్ర | 238 | 40 |
| **ఆర్థిక అంశాలు (Economical Matters)** | | |
| 181. పెట్టుబడిదారీ, సామ్యవాదం, ఇస్లాం | 61 | 15 |
| 182. మానవుని ఆర్థిక సమస్యలు-ఇస్లామీయ పరిష్కారం | 206 | 30 |
| 183. బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్ రంగాలు - ఇస్లాం | 229 | 20 |
| 184. ఆధునిక యుగంలో వడ్డీపై నిషేధం సాధ్యమా? | 257 | 35 |
| 185. వడ్డీ కీడు | 259 | 35 |
| 186. ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలు | 8004 | 12 |
| **వివిధ అంశాలపై ఇస్లామీయ సాహిత్యం (Other Literature)** | | |
| 187. నమాజ్ | 5 | 20 |
| 188. ధర్మపథం | 8 | 15 |
| 189. ముఖ్య హితవులు | 10 | 25 |
| 190. కలిమ-యె-తయ్యిబా అర్థం | 16 | 15 |
| 191. ఈమాన్ వాస్తవికత (ఖుత్బాత్-1) | 17 | 35 |
| 192. ఇస్లాం మరియు అజ్ఞానం | 19 | 20 |
| 193. మతము-రాజకీయం | 29 | 10 |
| 194. ఇస్లాం శిక్షణ | 35 | 40 |
| 195. ఆరాధనలు | 36 | 30 |
| 196. ఇస్లాం రాజకీయ సిద్ధాంతం | 46 | 25 |
| 197. భవబంధాలు మోక్షానికి ప్రతిబంధకాలా? | 47 | 10 |
| 198. సందేహాలు - సమాధానాలు | 49 | 100 |
| 199. జుమా ప్రసంగాలు | 54 | 150 |
| 200. ముస్లిం పర్సనల్ లా | 58 | 35 |
| 201. ఇస్లాం దృష్టిలో మద్య నిషేధం | 64 | 25 |
| 202. ఇస్లాం అపార్థాలమబ్బుల్లో | 65 | 200 |
| 203. నమాజ్ పుస్తకం | 70 | 25 |
| 204. సంకెళ్ళు | 72 | 60 |
| 205. వెన్నెలతెరలు | 74 | 75 |
| 206. ఆరాధనలవాస్తవికత (ఖుత్బాత్-3) | 75 | 35 |
| 207. ఇస్లామీయ జీవన సరళి | 76 | 175 |
| 208. జకాత్ వాస్తవికత (ఖుత్బాత్-4) | 78 | 25 |
| 209. హజ్ వాస్తవికత (ఖుత్బాత్-5) | 79 | 35 |
| 210. మానవ హక్కులు | 82 | 15 |
| 211. దైవదాస్యమే మానవ ఔన్నత్యం | 84 | 15 |
| 212. జాతీయ సమైక్యత | 85 | 10 |
| 213. బైబిల్‌లో ముహమ్మద్ (స) | 88 | 25 |
| 214. మానవులు - సమస్యలు | 90 | 40 |
| 215. దైవ మార్గంలో సతత సమరం - జిహాద్ | 93 | 15 |
| 216. టెర్రరిజం - ఇస్లామీయ బోధనలు | 95 | 18 |
| 217. హజ్రత్ సాలమ్ (రజి) | 97 | 8 |
| 218. ఇస్లాం పరిభాషలో జిహాద్ | 101 | 70 |
| 219. నవయుగం - నవతరం | 102 | 15 |
| 220. రండి! ఈ ప్రపంచాన్ని మార్చేద్దాం | 103 | 25 |
| 221. ఇస్లాం ఉగ్రవాదానికి వ్యతిరేకం | 105 | 30 |
| 222. పరలోక భావన భారతీయ సంప్రదాయాలు | 107 | 25 |
| 223. అమెరికాలో నవముస్లింలవాస్తవ గాథలు | 113 | 15 |
| 224. నిన్ను నీవు తెలుసుకో | 116 | 15 |

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| 225. స్వీయ సంస్కరణ | 117 | 15 |
| 226. ధర్మపథంలో అవరోధాలు | 124 | 12 |
| 227. మధురమైన మాటలు | 128 | 10 |
| 228. ఖుర్‌ఆన్ 24 ఆయత్‌లు అభ్యంతరాలు | 129 | 15 |
| 229. తూర్పుతావి | 130 | 30 |
| 230. ఒక మనిషి, రెండు వైఖరులు | 132 | 15 |
| 231. క్యాంపస్ గైడ్ | 134 | 50 |
| 232. తెలుగు అధికార భాష కావాలంటే? | 136 | 40 |
| 233. ప్రపంచ మతాలు - ఇస్లాం | 143 | 50 |
| 234. మేరాజ్ యాత్ర - సందేశం | 144 | 20 |
| 235. ఒడి నుండి సమాధి వరకు | 146 | 25 |
| 236. అంతరిక్ష అధ్యయనం - దివ్య ఖుర్‌ఆన్ | 147 | 150 |
| 237. దిక్సూచి - విజయపథానికి | 160 | 100 |
| 238. జాతి నిర్మాణంలో నైతిక విలువలు | 161 | 15 |
| 239. యదార్థాలఅద్దంలో కామన్ సివిల్ | 163 | 25 |
| 240. దైవ సాన్నిధ్యం కోసం ఏం చేయాలి? | 166 | 10 |
| 241. మహాప్రవక్త సహచరులు - సందేశ సరళి | 167 | 20 |
| 242. ఇస్లామీ ఉద్యమం - కార్యకర్తలు | 170 | 15 |
| 243. ఇస్లాం సుశిక్షణా వ్యవస్థ | 178 | 25 |
| 244. విపులా చ పృథ్వి | 179 | 70 |
| 245. ఉర్దూ సాహిత్యం | 180 | 100 |
| 246. శిక్షణకు తొలి మెట్లు | 183 | 20 |
| 247. విజయానికి ఏకైక మార్గం ఇస్లాం | 184 | 15 |
| 248. సాహిత్యం, వాద వివాదాలు | 187 | 18 |
| 249. మానవ సేవ - దైవదాస్యం | 190 | 15 |
| 250. బర్జఖ్ (పితృలోకం) | 191 | 35 |
| 251. మద్రాసు ప్రసంగం | 193 | 18 |
| 252. ముస్లిం వేడుకోలు | 194 | 50 |
| 253. పరిస్థితులు - మన బాధ్యతలు | 196 | 12 |
| 254. సందేశ ప్రచార ఉపాయం | 201 | 100 |
| 255. ఇస్లాం వెలుగులో సామాజిక న్యాయం | 204 | 12 |
| 256. దైవప్రవక్త (స) సందేశసరళి - మన బాధ్యతలు | 205 | 25 |
| 257. ఇస్లాంలో బహుదైవారాధన లేదు | 207 | 20 |
| 258. ఇస్లాంపై విమర్శలు, జవాబులు | 209 | 60 |
| 259. నెలవంక | 210 | 86 |
| 260. మరణం నుండి మట్టిపాలయ్యేదాక | 213 | 20 |
| 261. కందక సంకేతాలు | 215 | 40 |
| 262. ధర్మప్రవేశంలో నిర్బంధం లేదు | 220 | 25 |
| 263. ఇస్లాం మార్గం | 224 | 100 |
| 264. మహావృక్షాలు (మౌలానా మౌదూది గృహస్థ జీవితం) | 225 | 30 |
| 265. ఇస్లాం సందేశం - నియమ నిబంధనలు | 227 | 15 |
| 266. ఇస్లాం పిలుపు | 228 | 120 |
| 267. సందేశ కార్యకలాపాలకు మార్గదర్శక సూత్రాలు | 231 | 30 |
| 268. 99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు | 232 | 85 |
| 269. ఇస్లాం ఆవశ్యకత | 240 | 40 |
| 270. ప్రియమైన మీకు | 241 | 20 |
| 271. సత్యధర్మంలో సమతాభావం | 244 | 60 |
| 272. సక్సెస్ సూక్తులు | 245 | 30 |
| 273. పూలరెమ్మ | 247 | 30 |
| 274. ఉద్యమంలో స్తబ్ధత | 249 | 50 |
| 275. ఇస్లాం ప్రాముఖ్యత - హిందూ ధర్మం దృష్ట్యా | 250 | 20 |
| 276. ఒక చిన్న మాట | 251 | 12 |
| 277. యువత సమస్యలు - పరిష్కారాలు | 252 | 100 |
| 278. విశ్వాస మాధుర్యం | 254 | 35 |
| 279. ధర్మసంస్థాపనం మన బాధ్యత | 264 | 70 |
| 280. బహుదూరపు బాటసారి | 266 | 30 |
| 281. మానవ హక్కుల రక్షణ- ఇస్లాం | 270 | 90 |
| 282. అనుబంధాలు | 271 | 90 |
| 283. ఇస్లాం ఉగ్రవాదమా? ఆదర్శవాదమా? | 273 | 70 |
| 284. ఇస్లాం సంస్కృతీ సౌరభాలు | 274 | 100 |
| 285. సత్యాన్ని తెలుసుకో | 275 | 20 |
| 286. యేసుక్రీస్తు ఈసా (అలై) అందించిన శుభవార్త | 277 | 30 |
| 287. స్త్రీ పురుష సమానత్వం | 282 | 30 |
| 288. ఇస్లామీయ సంస్కృతి | 283 | 15 |

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| 289. ఇస్లామీయ వ్యక్తిత్వం | 289 | 200 |
| 290. **Sang-e-Meel (Urdu)** | 290 | 200 |
| 291. ఇస్లామేతర రాజ్యం- ముస్లిములు | 291 | 50 |
| 292. శ్రేష్ఠసమాజం గమనం-గమ్యం | 299 | 50 |
| 293. షిర్క్ వాస్తవికత | 304 | 120 |
| 294. మనిషీ! నీ సృష్టికర్తను తెలుసుకో! | 305 | 100 |
| 295. మారూఫ్ వ మున్కర్ | 307 | 200 |
| 296. ఇస్లామీ ధర్మావగాహన | 1210 | 130 |
| 297. ముస్లిం పర్సనల్ లా నైతిక & న్యాయ సమస్యలు ముస్లిం మహిళల సమస్యలు - పరిష్కారాలు | ---- | 30 |
| 298. ఆలోచించడం నేరం కాదు | 309 | 70 |
| 300. అందరి ప్రవక్త ముహమ్మద్ | 310 | 30 |
| 301. ఇస్లాంలో మగువ | 311 | 70 |
| 302. ఇస్లాం ప్రబోధిని (నర్సరీ) | 312 | 35 |
| 303. ఇస్లాం ప్రబోధిని (జూనియర్ కె.జి) | 313 | 35 |
| 304 ఇస్లాం ప్రబోధిని (సీనియర్ కె.జి) | 314 | 35 |
| 305 ఇస్లాం ప్రబోధిని (1వ తరగతి) | 315 | 35 |
| 306 ఇస్లాం ప్రబోధిని (2వ తరగతి) | 316 | 35 |
| 307 ఖుర్‌ఆన్ వైశిష్ట్యాలు | 317 | 60 |
| 318 రండి! నిజ ఆరాధ్య దైవాన్ని కలుసుకోండి! | 318 | 120 |
| 319 ఆలోచనలు | 319 | 200 |
| 320 విశ్వాసుల మాతృమూర్తి సయ్యిదా ఖదీజా (ర.అ) | 320 | 480 |
| 321 ఖుర్‌ఆన్ అవగాహనం (9వ సంపుటి) | 321 | 400 |
| 322 Islamiyat (**Nursery)** | 322 | 30 |
| 323 Islamiyat (Junior K.G.) | 323 | 35 |
| 324 Islamiyat (Senior K.G.) | 324 | 35 |
| 325 Islamiyat (Class - 1) | 325 | 50 |
| 326 Islamiyat (Class - 2) | 326 | 50 |
| 327 ఇస్లాం ప్రాథమిక శిక్షణ | 327 | 40 |
| 328 ఇస్లాం కీ బునియాదీ తాలీమ్ (ఉర్దూ) | 328 | 40 |
| 329 ఉజ్వల తారలు | 329 | 300 |
| 330 తెలుగు వర్ణమాల | 330 | 150 |
| 331 భాషణ | 331 | 100 |
| 332 ఎంత అద్భుతం ఈ ఖుర్‌ఆన్ | 332 | 50 |
| **333 విశ్వాసుల మాత సయ్యిదా ఆయిషా (ర.అ.)** | **333** | **300** |
| **334 సహీహ్ బుఖారి (3వ భాగం)** | **334** | **400** |
| **335 వృద్ధాప్యం నివారణోపాయం** | **335** | **80** |
| **336 ముస్లిం మహిళల హక్కులు** | **336** | **180** |
| **337 ప్రవక్త ముహమ్మద్ (స) ఉపాధ్యాయునిగా...** | **337** | **40** |
| **338 ఇస్లామీయ విద్యా సిద్ధాంతం** | **338** | **40** |
| **339 సహీహ్ బుఖారి (4వ భాగం)** | **339** | **400** |
| **340 జమాఅతె ఇస్లామీ హింద్ నిబంధనావళి** | **340** | **40** |
| **341 మానవాళికి మార్గదర్శి ప్రవక్త ముహమ్మద్ (స)** | **341** | **30** |
| **342 ఇస్లామీయ పరిభాషలో జిహాద్ (2వ బాగం)** | **342** | **200** |
| **343 మరో జీవితం** | **343** | **40** |
| **344 మారుతున్న ప్రపంచం ఇస్లామీయ ఆలోచనా విధానం** | **344** | **200** |
| **345 సహీహ్ బుఖారి (5వ భాగం)** | **345** | **450** |
| **346 హదీసు పరిమళం (1-8 భాగాల సెట్)** | | **2,820** |
| **347 ఖుర్‌ఆన్ పదాల అర్థాలు (అరబీ & ఉర్దూ)** | | **600** |
| **348 మానవ మహోపకారి ముహమ్మద్ (స) (మౌలానా ఖాలిద్ సైఫుల్లా రహ్మానీ)** | | **100** |
| **349 ఓ మిత్రమా నీ జీవిత పయనమెటు?** | **346** | **25** |
| **350 ఖుర్‌ఆన్ జీవన కళ** | **347** | **60** |
| **351 ఆదర్శమూర్తి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్** | **348** | **400** |
| **352 ఇస్లామీయ ఉద్యమం మహిళలు** | **349** | **180** |
| **353 సత్యధర్మ సమభావన వాస్తవికత** | **350** | **60** |
| **354 హిజాబ్ (బురఖా)** | **351** | **30** |
| **355 మహిళల శ్రమదోపిడి** | **352** | **30** |
| **356 మనిషి నీ పుట్టుక ఎంత అద్భుతం** | **353** | **30** |

**Bank Details: TELUGU ISLAMIC PUBLICATIONS TRUST**
**Central Bank of India, Noor Khan Bazar Branch, Hyderabad**
**A/c. No. 1042789779 IFSC Code. CBIN0282407**
**మరిన్ని వివరాలకు సంప్రదించండి: ✆ 9700255736, 9490627650**

Edited, Printed & Published by S.M. Mallick on behalf of Telugu Islamic Publications, Typeset at "Geeturai Graphics", Printed at Cosmic Printers, Lakkadkot, Hyderabad-2, RNI R.No.37796/81, Postal Regn. No.HSE/422/2023-2025 Phone: 24564583. **e-mail : geeturaiweekly@gmail.com**